**టిసిపార్డ్**
**TSIPARD**

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 7 సంచిక: 6

జూలై, 2015



*ఎడిటర్*

**అనిత రామచంద్రన్,** ఐ.ఏ.ఎస్.
కమీషనర్, అపార్డ్

*ఎడిటోరియల్ బోర్డు*

**కె. యాదయ్య**

**డా॥ కె. ఆసయ్య**

**ఎ. నాగేశ్వరరావు**

*కాన్సెప్ట్, ప్లానింగ్, ఎడిటింగ్, డిజైనింగ్*

**సెంటర్ ఫర్ మీడియా పబ్లికేషన్స్, టిసిపార్డ్**

**కాక్స్‌టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్**

హైదరాబాద్



*ప్రచురణ*

**టిసిపార్డ్**



రాజేంద్రనగర్
హైదరాబాద్-500 030
తెలంగాణ, ఇండియా
ఫోన్ : 040-24018656
ఫ్యాక్స్ : 040-24017005

E-mail : editorsthanikapalana@gmail.com
Website: www.tsipard.gov.in



ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి గాని, టిసిపార్డ్‌కి గాని చెందినవిగా భావించనక్కరలేదు.


# విషయ సూచిక


సంపాదకీయం ..... 4

సంక్షేమ పథం.. ప్రగతి రథం..... 5

గ్రామ గ్రామానికీ డిజిటల్ సేవలు ..... 6

డిసెంబర్ నాటికి సిటీ అంతా వైఫై ..... 7

పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి అభివృద్ధి పథంలో ముందుండాలి ..... 7

ఆహార భదత్ర... అభివృద్ధికి భరోసా ..... 8

హైదరాబాద్ నగరంలో హరితహారం – పర్యావరణానికి మణిహారం ..... 10

ఉపాధి కూలీలకు ఉత్తమ జీవనోపాధి ..... 11

మహిళల భదత్రకు భరోసా ..... 12

సర్పంచులు ప్రణాళికలను అమలు చేయాలి ..... 13

పంచాయితీ నాయకురాలి వినూత్న దిశానిర్దేశం ..... 14

మధుమేహాన్ని నియంత్రించే పొడపత్రి ..... 15

సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారంతో గ్రామాలు శుభ్రం ..... 16

పని (కవిత) ..... 19

విస్తృతమవుతున్న పంచాయితీరాజ్ సంస్థల పరిధి ..... 20

పెరుగుతున్న గ్రామీణ జనాభా ..... 25

జాతీయ వృత్తినైపుణ్యవృద్ధి కేంద్రం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం ..... 26

మూడేండ్లలో పత్రి ఇంటికీ ఇంటర్నెట్ ..... 27

ప్రాణ చికిత్స – ప్రాచీన శాస్త్రీయ వైద్య విధానం ..... 28

వృద్ధుల సంక్షేమం – సమాజ శ్రేయస్సు ..... 29

ఒంటికి యోగా మంచిదేగా! ..... 32

ఇది మన సాంప్రదాయమా! ..... 34

ఆహార వ్యవహారం – అవగాహనతోనే ఆరోగ్యం ..... 35

జనాభా పెరుగుదలే అసలు సమస్య! ..... 38

పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రజల అవసరాలను తీర్చటానికి సమర్థవంతగా ఉపయోగించాల్సిన అవసరం ..... 40

పసిబిడ్డలు – పోషకాహారం ..... 41

గ్రామపంచాయతీ కార్యదర్శులు చట్టం పరిధిలో పనిచేస్తూ ప్రజలకు సేవలనందించాలి ! ..... 42

ప్రజా భాగస్వామ్య ప్రణాళిక ..... 43

పంచాయితీ కార్యదర్శి అధికారాలు–కర్తవ్యాలు ..... 46

యోగా ప్రపంచం ..... 48

జిల్లా సమీకృత ప్రణాళిక సమాచార నిర్వహణ ..... 49

పారిశ్రామిక విధానాలలో కార్మిక భద్రత ..... 53

నిజామాబాద్ జిల్లా ..... 55

విముక్తిపథంలో అవిశ్రాంత యోధుడు ..... 57

ప్రసంగం మరచిపోలేనిది ..... 58

నాడు అన్నల (మావోయిస్ట్‌ల) గ్రామం–నేడు ఆదర్శ గ్రామంగా వీర్నపల్లి ప్రగతి పథంలో ..... 59

పుష్కరాలు ..... 61

సమగ్ర వాటర్‌షెడ్ యాజమాన్య కార్యక్రమం ..... 62

మాధవతత్వం ..... 66

# తెలంగాణ హరితహారం

ప్రస్తుత సరళిలోనే మన భూగోళం వేడెక్కుతూ వాతావరణ మార్పులు పెరుగుతూపోతే భవిష్యత్ దశాబ్దాలలో బ్రతుకు దుర్భరమై, మానవుడితోపాటు వివిధ రకాల జీవరాశుల మనుగడకే ముప్పు వస్తుందని ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఇలా జరగడానికి ముఖ్యకారణం, గ్రీన్ హౌజ్ వాయువులు పర్యావరణంలోకి అధికంగా చేరుకోవడమేనని వారు నిర్ధారించారు. ఈ పరిస్థితికి దారితీసినట్లుగా శాస్త్రజ్ఞులు పేర్కొంటున్న అంశాలలో అడవుల తరుగదలతోపాటు చెట్లు నరికివేయడం ఒకటి. ఎందుకంటే పర్యావరణంలోనికి విడుదల వుతున్న కార్బన్‌డైయాక్సైడ్‌ను (ముఖ్యమైన గ్రీన్‌హౌజ్ వాయువు) సంగ్రహించి ప్రాణాధారమైన ఆక్సిజన్ వాయువును వెదజల్లే చెట్ల సంఖ్య తగ్గిపోతున్నాయి.

జాతీయస్థాయిలో చూస్తే భారతదేశ విస్తీర్ణంలో 23.81% మేరకు అడవులు, చెట్లు ఉన్నాయి. ఈ శాతాన్ని పెంచేందుకు అనువైన మార్గాలను జాతీయ అరణ్య విధానంలోను తత్సంబంధిత పత్రాలలో పొందుపరచి సమీక్షిస్తున్నారు.

మన తెలంగాణా ప్రభుత్వం మొదటినుంచి ఆ అంశానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చింది. మన రాష్ట్రంలో అడవులు, వృక్ష సముదాయాల విస్తీర్ణ శాతాన్ని ఇప్పటికే 25% నుండి 33% కి పెంచే కృత నిశ్చయంతో తెలంగాణ హరితహారమనే మహత్తర పథకాన్ని ప్రవేశపెట్టింది.

ఈ పథకం క్రింద వచ్చే మూడేళ్ళలో 230 కోట్ల మొక్కలను నాటేందుకు కార్యాచరణ జూలై మొదటివారంలో మన ముఖ్యమంత్రిగారి చేతుల మీదుగా ప్రారంభమయింది. ఈ 230 కోట్ల మొక్కలలో 100 కోట్లు అటవీప్రాంతాలలో నాటబడతాయి. మిగిలిన 130 కోట్ల మొక్కలలో 120 కోట్లు అరణ్యేతర ప్రాంతాలలోను, 10 కోట్లు హెచ్ఎండిఏ పరిధిలోను నాటబడతాయి.

ఎటువంటి చెట్లు, ఎక్కడ-ఎలా నాటవచ్చు ఇత్యాది అంశాల గురించి మార్గదర్శకాలను 'మన ఊరు-మన వనం' అనే పేరుతో ప్రభుత్వం విడుదల చేసిన పుస్తకంలో చూడవచ్చు

*ముఖ్యంగా ఈ పథకం లక్ష్యాలు మూడు-*

1. **క్షీణించిన అడవుల పునరుజ్జీవనం**
2. **ఉన్న అడవులను కాపాడుకోవడం**
3. **భారీస్థాయిలలో చెట్లు నాటడం తద్వారా భూమిలో తడిని కూడా నిలబెట్టడం**

ఈ పథకం క్రింద కార్యకలాపాలు అభివృద్ధి గ్రామపంచాయితీస్థాయిలో ముఖ్యంగా గ్రామ ప్రణాళిక క్రింద పంచాయితీ కార్యదర్శి స్థానిక సంఘాల సహకారంతో చేయవలసి ఉంటుంది. హరితహారంకు నిధులు పూర్తిగా ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.యస్. పథకం నుండి ఖర్చు చేయడం జరిగింది.

జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో అన్ని వివరాలతో కూడిన జిల్లా కార్యాచరణ ప్రణాళికతో తయారవుతుంది. ఎప్పటికప్పుడు వివిధ స్థాయిలలో అటవీశాఖ అధికారులు సాంకేతిక సలహాలను సహకారాన్ని అందిస్తారు.

ఇంతటి మహత్తర ప్రాముఖ్యం కలిగిన ఈ పథకంలో అధికారులు, ఉద్యోగులు, అనధికారులు పౌరులు తమ వంతు పాత్రను నిర్వహించి రాష్ట్రశ్రేయస్సుకు తోడ్పడతారని ఆశిద్దాం.

( అనిత రామచంద్రన్ )

# సంక్షేమ పథం.. ప్రగతి రథం

**తొలి ఏడాది సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిన తెలంగాణ సర్కార్, రెండో ఏడాది మరింత స్పీడు పెంచింది. ఒకవైపు సంక్షేమ పథకాలు చేపడుతూనే ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు బంగారు తెలంగాణకు దీర్ఘకాలిక వ్యూహాలు రచించారు. రెండో ఏడాదిలోకి అడుగుపెడుతూనే ఆ వ్యూహాల అమలుకు శ్రీకారం చుట్టారు.**



పాలనాపగ్గాలు చేపట్టింది మొదలు ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు అనేక విజయాలు సాధించారు. ప్రధానంగా ఆసరా పింఛన్లు, రేషన్ బియ్యం కోటా పెంపు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితులకు మూడెకరాల భూపంపిణీ.. వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. ఈ పథకాలు పారదర్శకంగా అమలయ్యేలా కట్టుదిట్టమైన వ్యవస్థలను ఏర్పాటు చేశారు. వీటితోపాటు రహదారుల అభివృద్ధి, మిషన్ కాకతీయ కార్యక్రమాలను చేపట్టారు. తెలంగాణ అభివృద్ధిపథాన దూసుకుపోవడంపై తెలంగాణవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## శరవేగంగా భారీ ప్రాజెక్టులు...

మొదటి ఏడాది భారీ ప్రాజెక్టులను ప్రస్తావించిన సీఎం కేసీఆర్, ఎంతో మేధోమథనం తరువాత వాటికి తుదిరూపు తెచ్చారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో ఆయా ప్రాజెక్టులకు నాంది పలికారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలలో జూలైలోపే వివిధ శాఖల్లోని 25 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తానంటూ ముఖ్యమంత్రి ప్రకటించారు. చెప్పినట్టుగా ఈ ప్రక్రియను ప్రారంభించారు.

కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకూ పచ్చజెండా ఊపారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఈ ఏడాది రూ. 2500 కోట్లతో 50 వేల మందికి ఇండ్లు కట్టించి ఇస్తానని స్పష్టం చేశారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాలో విజయం సాధించిన తెలంగాణ సర్కారు మిగులు విద్యుత్ సాధించే దిశగా దూసుకుపోతున్నది.

సుమారు 91 వేల కోట్ల రూపాయల ఖర్చుతో 24 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించడంలో భాగంగా బృహత్తర థర్మల్ పవర్ ప్లాంటు పనులకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జూలై 8న నల్లగొండ జిల్లా దామరచర్లలో దేశంలోనే అతిపెద్ద అల్ట్రా పవర్ ప్లాంటు ఏర్పాటుకు సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. సుమారు రూ. 24 వేల కోట్ల వ్యయంతో 4 వేల మెగావాట్ల సామర్థ్యం ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంటుకు పునాదిరాయి పడింది.

ప్రతి ఇంటికీ నల్లా నీరందించేందుకు రూ. 36 వేల కోట్లతో చేపడుతున్న తెలంగాణ వాటర్‌గ్రిడ్‌కు నల్లగొండ జిల్లాలో సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. సాగునీటి ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి కార్యరూపం కలిగిస్తున్నారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలోని పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పాలమూరు ఎత్తిపోతల పథకానికి 11న శంకుస్థాపన చేశారు.

నల్లగొండ జిల్లాలో 3.50 లక్షల ఎకరాలకు సాగునీరందించే డిండి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక చిత్రాన్ని మార్చే టీ-ఐపాస్‌ను కూడా కేసీఆర్ ఆవిష్కరించారు. పరిశ్రమలకు పదిహేను రోజుల్లోనే అన్నిరకాల అనుమతులు ఇచ్చే సింగిల్ విండో విధానాన్ని అమలులోకి తెచ్చారు. పాలసీని ప్రవేశపెట్టిన పదో రోజున ఏకంగా 17 కంపెనీలకు సాక్షాత్తూ సీఎం కేసీఆర్ అనుమతి పత్రాలను ఇవ్వడం విశేషం.

రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, నల్లగొండ, నిజామాబాద్, మెదక్ జిల్లాలో రూ. 1501.42 కోట్ల పెట్టుబడులతో 17 కంపెనీలు తమ కార్యకలాపాలు మొదలుపెట్టేందుకు సిద్ధమయ్యాయి. ఈనెల 12 న రాష్ట్రానికి దీర్ఘకాలిక ప్రయోజనాన్ని చేకూర్చే సోలార్ పవర్‌కు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని ప్రకటించింది. దీంతో పదివేల మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి సాధించవచ్చని భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రగతిపథంలో పరుగులు పెడుతుంది.



SthanikaCol_July15.indd 3 01/08/15 6:07 PM




# గ్రామ గ్రామానికీ డిజిటల్ సేవలు

**ప్రస్తుతం మన దేశ, రాష్ట్ర అవసరాలకు మాత్రమే కాకుండా ప్రజలకు మరింత మెరుగైన, సత్వర సేవలకు డిజిటల్ పరిజ్ఞానాన్ని వినియోగించడం అవసరమని ఐటీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు.**

ప్రతి గ్రామ పంచాయతీకి నాణ్యమైన డిజిటల్ సేవలను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ధిష్టమైన ప్రణాళిక రచించిందని, ప్రతి ఇంటిలోనూ ఒకరిని డిజిటల్ పరిజ్ఞానంలో అక్షరాస్యుల్ని చేయాలని భావిస్తున్నదని తెలిపారు. మరో వైపు విద్యార్థులకు ఆరో తరగతి నుంచే కంప్యూటర్ వినియోగానికి సంబంధించిన ప్రాథమిక పాఠాలను బోధించడం ద్వారా డిజిటల్ పరిజ్ఞానాన్ని కల్పించనున్నట్లు చెప్పారు.




రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ డిజిటల్ సేవలను అందుబాటులోకి తేవాలని భావిస్తున్నామని, ఇందుకు ప్రతి ఇంటికి తాగునీటిని అందించడానికి ఉపయోగించే నల్లాలతోపాటు డిజిటల్ సేవలను అందించే ఆప్టికల్ ఫైబర్ కేబుల్‌ను కూడా వేయడానికి ప్రణాళిక సిద్ధమైందన్నారు.

ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా ఢిల్లీలో జరిగిన డిజిటల్ ఇండియా వారోత్సవాల ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ప్రజలకు వారి అవసరాలకు తగిన విధంగా సేవలను డిజిటల్ రూపంలో అందించడం ద్వారా సమయం,

### ప్రధాని నరేంద్రమోడీ దేశ అభివృద్ధికి ఇచ్చిన లక్ష్యాల సాధన

- ☆ 2022 కల్లా ప్రతి దేశ పౌరునికి ఉండడానికి ఇల్లు
- ☆ 24 గంటలు విద్యుత్ సరఫరా
- ☆ పరిశుభ్రమైన త్రాగునీరు
- ☆ రోడ్లు, ఆధునిక పారిశుద్ధ్యం
- ☆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం
- ☆ ఆరోగ్యం, సామర్థ్యం పెంపు

ఖర్చు కలిసి వస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ కంప్యూటర్ ద్వారా గానీ, మొబైల్ ద్వారా గానీ డిజిటల్ పరిజ్ఞానం ఆధారంగా ప్రభుత్వ సేవల ను అందిస్తామని తెలిపారు.

రాష్ట్రం మొత్తానికి 4జీ సేవలు కల్పిస్తామని, ఇప్పటికే హైదరాబాద్ నగరంలో ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డు, చార్మినార్, పబ్లిక్ గార్డెన్స్, రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాల్లో వైఫై సేవలు అందుబాటులోకి వచ్చాయని, ఇదే తరహాలో గ్రామ పంచాయతీల్లోనూ ఆధునాతన డిజిటల్ పరిజ్ఞానంతో సేవలు అందజేస్తామన్నారు.

'డిజిటల్ లిటరసీ' ప్రాజెక్టుతో ప్రతి ఇంటిలో ఒకరికి డిజిటల్ పరిజ్ఞానంపై, అవగాహన పెంచడంపై ప్రణాళికను రూపొందించామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ డిజిటల్ పరిజ్ఞానాన్ని వినియోగించేలా, ఈ సేవలను అందుకునేలా రాష్ట్రం చర్యలు తీసుకుంటుందన్నారు. డిజిటల్ ఇండియా ప్రాజెక్టులో భాగంగా డిజిటల్ తెలంగాణ అమలు జరుగుతుందని, ఈ పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా సమయం కలిసిరావడంతోపాటు ప్రజలకు సేవలు మెరుగ్గా అందుతాయని, అనవసవరమైన జాప్యాన్ని నివారించవచ్చని కెటిఆర్ తెలిపారు. ◆



SthanikaCol_July15.indd 4 01/08/15 6:07 PM

# డిసెంబర్ నాటికి సిటీ అంతా వైఫై




*ఉపయోగించుకునే విధానం ఇలా...*

**ఈ ఏడాది చివరినాటికి నగరమంతటా పూర్తిస్థాయిలో వైఫై సేవలను అందిస్తామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో కేంద్రమంత్రి దత్తాత్రేయతో కలిసి ఉచిత వైఫై సేవలను ప్రారంభించారు.**

ఈ సౌకర్యం ప్రయాణికులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సేవలను 30 నిమిషాల పాటు ఉచితంగా వినియోగించుకునే విధంగా 10 ఎంబీపీఎస్ స్పీడ్‌తో అందిస్తున్నారు.

**స్టెప్-1:** వైఫై ఆన్ చేసి ఇండియన్ రైల్వేస్ ఎమ్‌టీఎస్ వైఫైని ఎన్నుకోవాలి.

**స్టెప్-2:** స్క్రీన్‌పై ఎంటర్ యువర్ మొబైల్ నెంబర్ అని వస్తుంది. అందులో ఫోన్ నెంబర్ ఎంటర్ చేయాలి. తర్వాత గేట్ పాస్ వర్డ్ అనే బాక్స్‌లో క్లిక్ చేయాలి.

**స్టెప్-3:** మొబైల్‌కు వన్ టైమ్ పాస్‌వర్డ్ మెసేజ్ వస్తుంది.

**స్టెప్-4:** పాస్‌వర్డ్‌ను గేట్ పాస్‌వర్డ్ బాక్స్‌లో ఎంటర్ చేయాలి.

**స్టెప్-5:** లాగిన్ బాక్స్‌లో క్లిక్ చేస్తే నెట్‌వర్క్ అందుబాటులోకి వస్తుంది.

# పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి అభివృద్ధి పథంలో ముందుండాలి

**తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు పూర్తి భాగస్వామ్యం పంచుకొంటూ బలోపేతంగా ముందుకు నడిపించాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందని పంచాయతీరాజ్ ఐటీ శాఖల ముఖ్య కార్యదర్శి రేమండ్ పీటర్, ఐఎఎస్ అన్నారు. ఆయన జూలై 14న 5వ బ్యాచ్ పంచాయతీ కార్యదర్శుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.**



క్రింది స్థాయిలలో నూతనంగా నియమించబడిన అధికారులు మంచి ప్రవర్తన కలిగి, ముందుకుపోతూ కష్టపడి, గ్రామ ప్రజల అవసరాలను తీర్చటానికి మీ వంతు పనిని త్రికరణశుద్ధితో చేసి పి. ఆర్. వ్యవస్థకు మంచి పేరు తేవాలని సూచించారు.

హరితహార కార్యక్రమంలో పనిచేయటానికి మీ వంతు పాత్రను పోషించి చెట్లు నాటిన వాటిని వెబ్‌పేజ్‌లో ఉంచడం జరిగిందని అన్నారు ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకొన్న విషయాలను క్షేత్రస్థాయిలో అమలు చేయుటానికి ప్రయత్నించాలని సూచించారు శ్రీ రేమండ్ పీటర్.

ఈ కార్యక్రమంలో టిసిపార్డు కమీషనర్ శ్రీమతి అనిత రామచంద్రన్ అధ్యక్షత వహించారు. జాయింట్ డైరెక్టర్ కె. యాదయ్య, సిడిపిఎ హెడ్. లింబగిరి స్వామి తదితర ఫ్యాకల్టీల సభ్యులు పాల్గొన్నారు.




SthanikaCol_July15.indd 5 01/08/15 6:07 PM



# ఆహార భద్రత... అభివృద్ధికి భరోసా

**గాంధీ మహాత్ముడు చెప్పినట్లు పేదవాడికి అన్నమే పరబ్రహ్మ స్వరూపం. ఆకలి లేని సమాజాన్ని సృష్టించలేనప్పుడు ఎన్ని సిద్ధాంతాలు చెప్పినా, ఎన్ని ప్రభుత్వాలు మారినా ఏం ఉపయోగం? ముున్ముందు అమెరికా, చైనాల తరువాత భారతదేశమే మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా నిలవబోతోందని నిపుణులు చెబుతున్నారు. అయినా, రెండు పూటలా నోట్లోకి అయిదు వేళ్లూ వెళ్లని పేదలు పెద్దసంఖ్యలో ఉన్నఈ దేశంలో సదరు అంచనాలు అనుమానాస్పదంగా అనిపిస్తాయి.**

పేదలకు 'అచ్ఛే దిన్' (మంచి రోజులు) వస్తాయని నమ్మకం కలిగించే సత్తా 2013 నాటి జాతీయ ఆహార భద్రత చట్టానికి ఉంది. అందుకే 100 కోట్ల భారతీయులకు లబ్ధిచేకూర్చే ఈ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని నరేంద్ర మోదీ ప్రభుత్వం సంకల్పించింది. ముందుగా ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ఆహారధాన్యాల పంపిణీలో జరుగుతున్న అవినీతిని అరికట్టడానికి రాష్ట్రాలు గట్టి చర్యలు తీసుకోవాలని సూచించింది.

కానీ, పలు రాష్ట్రాలు లబ్ధిదారు కుటుంబాలను గుర్తించే పనిని పూర్తిచేయకపోవడంతో కేంద్రం ఆహార భద్రత చట్టం అమలు గడువును 2015 సెప్టెంబర్ 30 వరకు పొడిగించారు. ఇంతవరకు 11 రాష్ట్రాలు మాత్రమే ఈ చట్టాన్ని అమలుచేయగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలతో సహా



మొత్తం 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు దీన్ని ఇంకా ఆచరణలో పెట్టలేదు. ఈ రాష్ట్రాల్లో రేషన్ కార్డుల డిజిటలీకరణ, రేషన్ డీలర్లకు చెల్లించాల్సిన కమీషన్లు, పథక వ్యయాన్ని పంచుకోవడం వంటి అంశాలపై ఇంకా అంగీకారం కుదరలేదు. దీంతో ఇప్పటికే రెండుసార్లు వాయిదాపడిన ఆహారభద్రత పథకం మూడోసారీ అదే బాట పడింది.

మరో వైపు నిరుపేద బీహార్ రాష్ట్రం, పీడీఎస్‌లో ఆహార ధాన్యాల కైంకర్యాన్ని 75 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎఫ్ఎస్ఏ) అమలులో ఆదర్శంగా నిలిచింది. ఈ ఏడాది చివర్లో బీహార్ విధానసభ ఎన్నికలు జరగబోతున్న దృష్ట్యా ఆహార భద్రత చట్టం రాజకీయ పార్టీలకు ముఖ్యాంశమైంది.

## కార్యాచరణే కీలకం

రేషన్ దుకాణాల డీలర్లకు క్వింటాకు రూ. 87 చొప్పున చెల్లించే కమీషన్‌ను కేంద్ర, రాష్ట్రాలు సమంగా భరిస్తాయని ఆయన వివరించారు. ఈ పథకం కింద పంపిణీకి భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) గోదాముల్లో తగినన్ని ఆహార ధాన్యాలను నిల్వచేశామని, 18 నెలల సరఫరాకు మించిన ధాన్యాలను ఈ గోదాముల్లో నిల్వచేయబోమని మంత్రి స్పష్టీకరించారు.

మధ్యాహ్న భోజన పథకం, సమగ్ర శిశు అభివృద్ధి పథకం, ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) కింద పేదలకు ఇప్పటికే వర్తింపజేస్తున్న ఆహార భద్రత, ఇకపై చట్టబద్ధమైన హక్కుగా మారుతుంది. దీనివల్ల పేద కుటుంబంలో ప్రతి వ్యక్తికీ అయిదు కిలోల ఆహార ధాన్యాలు లభిస్తాయి. బియ్యాన్ని కిలో మూడు రూపాయలకు, గోధుమలను రెండు రూపాయలకు, జొన్నలు, సజ్జల వంటి చిరుధాన్యాలను కిలో ఒక్క రూపాయికి సరఫరా చేస్తారు. గర్భవతులు, బాలింతలు, బలహీన వర్గాల పిల్లలకు రోజూ ఉచిత భోజనం లభిస్తుంది.



SthanikaCol_July15.indd 6 01/08/15 6:07 PM



అంత్యోదయ అన్నయోజన పథకం కింద కుటుంబానికి 35 కిలోల చొప్పున ఇస్తున్న ఆహార ధాన్యాల కోటా హక్కుగా కొనసాగుతుంది. రాష్ట్రాలకు లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ (టీపీడీఎస్) కింద కేంద్రం ఆహార ధాన్యాలను సబ్సిడీపై కేటాయిస్తుంది. వీటిని నిర్దేశిత గోదాముల నుంచి తీసుకుని రేషన్ దుకాణాలకు, లబ్ధిదారులకు చేర్చడం, అర్హులైన లబ్ధిదారులను పారదర్శక పద్ధతిలో గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, టీపీడీఎస్ కార్యకలాపాలను పూర్తిగా 'కంప్యూటరీకరించడం, ప్రజాఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల బాధ్యత. ఈ పథకం వల్ల గ్రామాల్లో 75 శాతం, పట్టణాల్లో 50 శాతం. జనాభా లబ్ధి పొందుతారని అంచనా. 2015-16 కేంద్ర బడ్జెట్‌లో టీడీపీఎస్ సంపూర్ణ కంప్యూటరీకరణ కోసం రూ. 80 కోట్లు కేటాయించారు.

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న (బీపీఎల్) కుటుంబాలకు, అంత్యోదయ కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడం అన్ని విధాలుగా హర్షణీయమైన చర్య. కానీ, లబ్ధిదారుల గుర్తింపులో ఇంతవరకు రాష్ట్రాలకన్నా అధికారాలను జాతీయ ఆహార భద్రత చట్టం (ఎన్ఎఫ్ఎస్ఏ) కుదిస్తుంది. సామాజిక, ఆర్థికపరమైన కులగణన. (ఎస్ఈసీసీ) వివరాలను లబ్ధిదారులను గుర్తించడానికి ప్రాతిపదికగా తీసుకోవచ్చునని కేంద్రం సూచించింది. గతంలో రాష్ట్రాలు పేదలకు ఎంత ఆహార ధాన్యాలను ఏ ధరకు ఇవ్వాలో తామే నిర్ణయించుకునేవి.

దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న వారికే (బీపీఎల్) కాకుండా ఎగువన ఉన్నవారికీ (ఏపీఎల్) కొన్ని నిత్యావసర సరుకులను టీపీడీఎస్ ద్వారా అందించేవి. భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) నిర్వహణను సంస్కరించడానికి శాంతకుమార్ అధ్యక్షతన నియుక్తమైన ఉన్నతస్థాయి సంఘం (హెచ్ఎల్‌సీ), పేద లబ్ధిదారులకు నేరుగా ఆహార ధాన్యాలను సరఫరా చేసే బదులు నగదు ఇవ్వాలని సిఫార్సు చేసి ఉంది. దేశ జనాభాలో 67 శాతానికి సబ్సిడీ ధాన్యాలను సరఫరా చేయాలని ఆహార భద్రత చట్టం చెబుతుండగా, దీన్ని 40 శాతానికి పరిమితం చేయాలని సూచించింది. ఈ సిఫార్సును ఆమోదించేది లేదని కేంద్ర ఆహార శాఖ మంత్రి పాసవాన్ మార్చి 5న స్పష్టం చేశారు.

హెచ్ఎల్‌సీ చేసిన మిగతా సిఫార్సులపై తమ శాఖ అభిప్రాయాలను ప్రధానమంత్రి కార్యాలయానికి అందజేశామని చెప్పారు. అయితే సబ్సిడీ బియ్యం స్థానంలో నగదు బదిలీని ప్రవేశపెట్టడానికి సన్నాహాలు జరుగుతున్నట్లుంది.

'మొదట్లో కేంద్రపాలిత రాష్ట్రాల్లోని కొన్ని జిల్లాల్లో ఆహార ధాన్యాలకు బదులు ప్రత్యక్ష ప్రయోజనాల బదిలీ (డీబీటీ) పథకాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తున్నాం' అంటూ కేంద్ర ఆహారశాఖ ఫిబ్రవరి 10న లేఖలు రాసింది. ఇక్కడ డీబీటి అంటే నగదును బదిలీ చేయడన్నమాట.

సబ్సిడీ ధాన్యాలను నగదుగా మార్చడానికి కేంద్రం మూడు మార్గాలను సూచించింది. ఒకటి-లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నెలనెలా నేరుగా నగదును బదిలీచేయడం. ఆ డబ్బుతో వారు మార్కెట్ నుంచి ఆహార ధాన్యాలను కొనుగోలు చేయవలసి ఉంటుంది.

రెండో మార్గం-రేషన్ దుకాణాలకు ప్రభుత్వం దాదాపు మార్కెట్ ధరలకు కాని, కనీస మద్దతు ధరకు కాని ధాన్యం సరఫరా చేస్తుంది. లబ్ధిదారులు ఈ ధాన్యాలను మార్కెట్ ధరకు కొనుగోలు చేయాలి. ఈ ధరకు, రాష్ట్రాలకు కేంద్రం ఆహార ధాన్యాలను జారీచేసే ధరకూ మధ్య ఉన్న తేడాను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తారు. మూడో మార్గం కింద సబ్సిడీ ద్వారా కాని,



ఎలక్ట్రానిక్ డేటా బేస్ ద్వారా కాని జరుగుతుంది. బీపీఎల్ కుటుంబాలు లేక... ప్రాధాన్య కుటుంబాల (లబ్ధిదారుల) వివరాలను డిజిటైజ్ చేసి, ఆధార్‌తో అనుసంధానించాలని కేంద్రం నిబంధన విధించింది.

## పేదల క్షుద్బాధ తీర్చాలి

నగదు బదిలీ మార్గాన్ని ముందుగా కేంద్రపాలిత ప్రాంతాల్లో, రాష్ట్రాల్లోని పట్టణ ప్రాంతాల్లో చేపట్టాలని కేంద్రం అభిలాషిస్తోంది. గ్రామాల్లో మాత్రం ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారానే ధాన్య సరఫరా కొనసాగించాల్సి ఉంటుందని భావిస్తోంది. యూపీఏ ప్రభుత్వం కూడా నగదు బదిలీకి మారాలని తలపెట్టింది. దీనిపై అప్పట్లో చెలరేగిన తీవ్ర విమర్శలు ఎన్డీఏ హయాంలోనూ కొనసాగుతున్నాయి. కాబట్టి ఈ అంశంపై లోతుగా చర్చించి తగు మార్గాన్ని రూపొందించుకోవాలి.

ప్రపంచంలో ఆకలితో, పౌష్టికాహార లోపంతో అలమటించేవారి సంఖ్యను 2015 కల్లా 84 కోట్ల నుంచి 42 కోట్లకు తగ్గించాలని 1996లో జరిగిన ప్రపంచ ఆహార సభలో ప్రభుత్వాలు తీర్మానించాయి. వీరి సంఖ్య తగ్గకపోగా 2009 నాటికే 100 కోట్లకు పెరిగింది. వారిలో మూడోవంతు భారతదేశంలోనే ఉన్నారని ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ) తెలిపింది.

ఏటా 25 లక్షల మంది భారతీయులు ఆకలితో మరణిస్తున్నారు. 84 కోట్ల మంది రోజుకు రూ. 20 ఆదాయంతోనే జీవనం సాగించాల్సి వస్తోంది. లబ్ధిదారుల వివరాలను కంప్యూటరీకరించేటప్పుడు ఈ అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి. ఆహార భద్రత అనేది కేవలం పేదరికానికి సంబంధించిన అంశం కాదు. సుస్థిర అభివృద్ధి సాధనకు ఆకలి లేని సమాజం మొదటి మెట్టు!

– ఆర్య



SthanikaCol_July15.indd 7 01/08/15 6:07 PM




# హైదరాబాద్ నగరంలో హరితహారం - పర్యావరణానికి మణిహారం

**నగరంలో పీల్చుకోవడానికి స్వచ్ఛమైన గాలి కరువవుతోంది. కాలుష్యం ఆరోగ్యానికి చిల్లులు పెడుతోంది. వాతావరణ సమతుల్యత లేకపోవడతో మానవ మనుగడకు ప్రమాదం ఏర్పడుతోంది. క్లోరోఫ్లోరో కార్బన్లు విస్తరిస్తున్నాయి. కాలుష్య నివారణకు.. పర్యావరణ పరిరక్షణకు మార్గం.**

హరిత హారాన్ని జూలై 3 నుండి 7 వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టింది. నియోజకవర్గానికి 40 లక్షల చొప్పున నాటాలని లక్ష్యంగా పెట్టారు. ఈ కార్యక్రమంతో గ్రేటర్ నగర గ్రీన్ హైదరాబాద్‌గా మారనున్నది. అందుకే 'ప్రతి ఒక్కరూ హరితహారంలో పాల్గొందాం... మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..' అనే నినాదంతో ముందుకు వెళ్తున్నారు.

## హరితహారమే పరిష్కారం...

రానున్న రోజుల్లో మానవుడు గాలి పీల్చుకోవడానికి ఆక్సిజన్ సిలిండర్లే దిక్కని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. కాలుష్య ప్రభావాన్ని చూస్తే ఇది నిజం కాబోతుందేమో అనిపిస్తుంది. నగరలో చెట్లను యథేచ్ఛగా నరికివేయడమే దీనికి కారణమని నిపుణులు అంటున్నారు. ఈ తరుణంలో





సిటీని కాలుష్యరహిత నగరంగా మార్చడానికి హరితహారంతో అంకురార్పణ జరిగింది.

స్కూళ్లు, కాలేజీలు, హాస్పటల్లు, పారిశ్రామిక వాడలు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటే మహత్తర కార్యక్రమం ప్రారంభం అయింది.

## మేలెంతో మీరే చూడండి..

అటవీ ప్రాంతంతో పోల్చితే మైదాన ప్రాంతాల్లో వేడి ఎక్కువగా ఉంటుంది. కాంక్రీట్‌జంగిల్‌గా ఉన్న ప్రాంతాల్లో 3 నుచి 5 డిగ్రీల మేర అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కార్బన్‌డయాక్సైడ్ శాతం పెరుగుతుంది. నెక్లెస్ రోడ్లు, ఎన్టీఆర్ పార్క్, హెచ్‌ఎంటీ, బహద్దూర్‌పుర నెహ్రూ జూలాజికల్ పార్క్, ఉస్మానియా విశ్వవిద్యాలయ, కేబీఆర్ పార్క్ ప్రాంతాల్లో చెట్లను పెంచుతుండటంతో ఇక్కడ స్వచ్ఛమైన గాలి లభించడంతో పాటు ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నాయి.

రావి, వేప, కానుగ, మద్ది లాంటి భారీ వృక్షాలను పెంచితే వాటి ద్వారా అధిక ఆక్సిజన్ విడుదలకు ఆస్కారం ఉంటుంది. అవి అధికంగా కార్బన్ పదార్థాలను తీసుకుంటాయని నిపుణులు సూచిస్తున్నారు.



SthanikaCol_July15.indd 8 01/08/15 6:07 PM



# ఉపాధి కూలీలకు ఉత్తమ జీవనోపాధి

**ఉపాధి హామీ కూలీల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వారికి మెరుగైన జీవనోపాధి కల్పించే అంశంపై దృష్టి పెట్టింది. ఉపాధి హామీ చట్టం ద్వారా ఏడాదిలో 100 రోజుల పనిదినాలను పూర్తి చేసిన కుటుంబాలకు మిగతా రోజుల్లో కూడా ఉపాధి కల్పించేలా చర్యలు చేపడుతున్నది.**

కూలీల నైపుణ్యం, విద్యార్హతలు, అభిరుచులకు అనుగుణంగా ఉత్తమ ఉపాధి పొందేలా శిక్షణ ఇవ్వాలని భావిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన లైఫ్ (లైవ్లీహుడ్స్ ఇన్ ఫుల్ ఎంప్లాయిమెంట్) పథకం ఆధారంగా పేదలకు ఉపాధి కల్పించనున్నారు.

రాష్ట్రంలో గత నాలుగేండ్లుగా ఉపాధి హామీ పథకంలో ఏడాదిలో 100 రోజుల పనిదినాలను పూర్తి చేసిన (జాబ్‌కార్డులు ఉన్న) కుటుంబాల స్థితిగతులపై రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఇటీవల సర్వే నిర్వహించింది. 100 రోజుల పనిదినాలు పూర్తిచేసిన కుటుంబాలు 2,53,487 ఎన్నట్లు సర్వేలో గుర్తించారు. వీరిలో వరుసగా నాలుగేండ్లు 100 రోజుల పనిదినాలు పూర్తిచేసిన కుటుంబాలు 29,494 ఎండగా, మూడేండ్లు పనిచేసిన కుటుంబాలు 63,051, రెండేండ్లు పనిదినాలు పూర్తిచేసిన కుటుంబాలు 1,60,942 ఉన్నాయి.

**జిల్లాలో 100 రోజులు ఉపాధి పనిదినాలు పూర్తిచేసిన కుటుంబాలు**

| జిల్లా | నాలుగేండ్లు | మూడేండ్లు | రెండేండ్లు |
|---|---|---|---|
| ఆదిలాబాద్ | 640 | 12869 | 28892 |
| కరీంనగర్ | 1379 | 2374 | 8889 |
| ఖమ్మం | 3367 | 9763 | 16511 |
| మహబూబ్‌నగర్ | 2557 | 7308 | 25882 |
| మెదక్ | 2985 | 5312 | 17380 |
| నల్లగొండ | 3975 | 8556 | 22284 |
| నిజామాబాద్ | 2401 | 4736 | 13140 |
| రంగారెడ్డి | 4882 | 8119 | 15046 |
| వరంగల్ | 1542 | 4014 | 12918 |
| **మొత్తం** | **29,494** | **63,051** | **160942** |

జాబ్‌కార్డులున్న కుటుంబాల సభ్యుల విద్యా, ఆర్థిక, అభిరుచి, శక్తి సామర్థ్యాలు, అంకితభావం ఆధారంగా వారికి అధిక జీవనోపాధి లభించే రంగాలలో రాణించేలా శిక్షణ ఇప్పించాలని గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. 100 రోజుల పనిదినాలు పూర్తిచేసిన వారికి జాతీయ గ్రామీణ జీవనోపాధి కల్పన మిషన్ (ఎన్ఆర్ఎల్ఎం), ఎంప్లాయిమెంట్ జనరేషన్ మార్కెటింగ్ మిషన్ (ఈజీఎంఎం) సంస్థల ద్వారా అవసరమైన సహకారం అందించనున్నారు.

18 నుంచి 35 ఏండ్ల మధ్య వయస్సులోని విద్యావంతులకు జీవనోపాధి కల్పించేందుకు ఈజీఎంఎం ద్వారా శిక్షణ ఇస్తారు. 100 రోజుల పనిదినాలు పూర్తిచేసిన కుటుంబాల్లో ఎస్సీలకు మూడెకరాల భూ పంపిణీ పథకాన్ని అమలు చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. అదేవిధంగా కుటుంబంలో 35 ఏండ్లు పైబడిన నిరక్షరాస్యులకు ఎన్ఆర్ఎల్ఎం పథకం ద్వారా వ్యాపార, వాణిజ్య, మార్కెటింగ్, పాడి, కుట్టు మిషన్ తదితర రంగాల్లో శిక్షణ ఇప్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఇందులో భాగంగా గ్రామీణాభివృద్ధి శాఖ మెదక్ జిల్లాలోని కవుడిపల్లిని పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసింది. ఈ గ్రామంలో 100 రోజుల ఉపాధి పనిదినాలను పూర్తి చేసిన 1267 కుటుంబాలకు వారు ప్రస్తుతం కొనసాగుతున్న రంగంలో మెరుగైన జీవనోపాధి కల్పించేందుకు చర్యల చేపట్టారు. ఇక్కడ వచ్చే ఫలితాలను అధ్యయనం చేసిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ◆



SthanikaBW_July15.indd 1 01/08/15 5:59 PM

# మహిళల భద్రతకు భరోసా



**ఒకవైపు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ప్రతిష్ఠను పెంచేందుకు మహిళలకు పూర్తి భద్రత, రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం బల మైన చట్టాలను రూపొందిస్తున్నా, మరోపక్క మహిళలపై హింస కొనసాగుతూనే ఉంది. చిన్నారుల నుండి వయోధికుల వరకు ఏదో ఒక రూపంలో హింసకు గురవుతూనే ఉన్నారు. హైదరాబాద్, సైబరాబాద్ కమీషనరేట్ల పరిధిలో మహిళలపై వేధింపులు, అత్యాచారాలు, హింసలు పెరిగిపోతున్నాయి. యువకుల్లో హింసా ప్రవృత్తి పెరుగుతోంది.**

నగర శివారు ప్రాంతాల్లో మహిళలు బయట తిరగాడానికి జంకుతున్నారు. తాజాగా సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని జీడిమెట్ల ప్రాంతంలో 18 సంవత్సరాల యువతి స్థానికంగా ఉండే ఒక బట్టల దుకాణంలో ఉద్యోగిగా పనిచేస్తున్న తరుణంలో ఆ షాపులో పనిచేసే సహ ఉద్యోగి ప్రేమిస్తున్నానని వెంటపడి వేధింపులకు గురి చేసేవాడు. తనను ప్రేమించకపోతే అంతు చూస్తానని బెదిరించసాగాడు. ఈ విషయాన్ని షాపు యజమానికి తెలుపగా యజమాని సైతం ఆమెను లైంగికంగా వేధింపులకు గురిచేసేవాడు. ఇది తట్టుకోలేక ఆమె ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆస్పత్రిలో ఐదు రోజుల పాటు మృత్యువుతో పోరాడి తనువు చాలించింది.

నగరంలో నిత్యం ఎక్కడోచోట మహిళలపై వేధింపులు, హింసలు, అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. రాజధాని నగరంలోని జూబ్లీహిల్స్‌లో మైనర్ బాలికను ఓ యువకుడు మాయ మాటలు చెప్పి అత్యాచారం చేయగా దీనిని సాకుగా చూపి మరో ముగ్గురు ఆమెపై అత్యాచారానికి పాల్పడిన సంఘటన హైదరాబాద్ నడిబొడ్డున జరిగింది. మైనర్ బాలికను అపహరించి, మాయమాటలు చెప్పి శారీరక సంబంధం పెట్టుకొని ఆ దృశ్యాలను సెల్‌లో బంధించి దీనిని సాకుగా చూపి అతని మిత్రులైన ముగ్గురు బ్లాక్‌మెయిల్ చేస్తూ సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.

నిర్భయ చట్టం అమలులోకి వచ్చినా అమానుష సంఘటనలు నిత్యం ఏదో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి. సాంకేతిక యుగంలోను మహిళలు పురుషులతో పోటీపడి అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. ఆకాశంలో సగంతో పాటు అన్ని రంగాల్లో విజయకేతనం ఎగురువేస్తున్నారు. కాని పశుబలం ముందు ఓడిపోతున్నారు. ఎన్ని కఠిన శిక్షలు చేస్తున్న మృగాళ్ళ దాడులు ఆగడం లేదు. అనేకచోట్ల మహిళలు, బాలికలపై ఏదో ఒక రూపంలో హింస కొనసాగుతూనే ఉంది.



నగర శివారుల్లో మహిళలు, మైనర్ బాలికలపై అఘాయిత్యాలకు అంతులేకుండా పోయాయి. నిర్భయ చట్టం వచ్చి 2 సంవత్సరాలు గడుస్తున్నా దుర్మార్గుల గుండెల్లో భయం పుట్టించే చట్టాలు అమలు కాకపోవడంతో అఘాయిత్యాలు, అత్యాచారాలు, అమానుష చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి.

మహిళలు గడప దాటితే గండం అన్నట్లు.. ఆటోలో వెళితే అపాయం అన్నట్లు.. కాలేజికి వెళితే కర్కశంగా వ్యవహరిస్తున్నట్లు.. క్యాబ్‌లో వెళితే కాటేస్తున్నారని.. ఆఫీసులకు వెళితే అత్యాచారాలు జరుగుతున్నాయని భయాందోళనలో నగర మహిళలు బెంబేలెత్తుతున్నారు.

లోకం పోకడ తెలియని అమాయక పాపలను సైతం కామంతో కళ్లు మూసుకుపోయిన కాలనాగులు కాటేస్తున్నాయి. వారికి రక్షణ కల్పించాల్సిన వాడే కాటేస్తున్నాడు. ఉక్కుచట్టాలు కొనసాగుతున్న హింస, వేధింపులు, అత్యాచారాలు, హత్యలు నగరంలో నిత్యకృత్యం. పోలీసుల ను ఆశ్రయించేందుకు వెనుకంజ వేస్తున్న నగర మహిళలు, నగరంలో రోజురోజుకు అఘాయిత్యాలు, అత్యాచారాలు, కిడ్నాప్, చిన్నారులపై మానభంగాల పర్వం కొనసాగుతూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు మహిళల భద్రత, రక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రభుత్వం పోలీసులు ప్రయతిస్తున్నా జరిగే నేరాలను మాత్రం ఆపలేకపోతున్నారు.

హైదరాబాద్ మహానగరం అన్ని రంగాలకు అంతర్జాతీయ వేదిక అవుతున్నప్పటికి.. మహిళలన్నింటిలో అద్భుతాలు సృష్టిస్తున్నప్పటికి ... పురుషాధిత్య భావాజాలం విలువల్లో ఆశించినంత మార్పులు రాకపోవడంతో ఇప్పటికి మగాడి చేతుల్లో మహిళలు హింసకు గురవుతూనే ఉన్నారు.

బలమైన చట్టాలు ఉన్నప్పటికి అడుగడుగునా లింగ నిర్ధారణ పరీక్షలు, భ్రూణ హత్యలు జరుగుతూనే ఉన్నాయి. మరోవైపు సమాజంలో అమ్మాయిలకు భద్రత ఉండదనే ఒకపక్క కారణంతో చాలామంది తల్లిదండ్రులు తమ కూతుళ్లను ఉన్నత చదువులు చదివేందుకు వెనుకాడుతున్నారు. దీనిని బట్టి ఇంటా బయటా మహిళలపై హింస ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇంకో పక్క వరకట్న వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయి. గృహహింస వ్యతిరేక చట్టం ఉన్నా.. అత్తింట్లో ఆరళ్లను ఎదురించే సాహసం చేయలేకపోతున్నారు. మహిళల భద్రతాకమిటి అనేక చర్యలు చేపట్టినప్పటికి.. షీ టీమ్ బృందాలు రంగంలో దిగినప్పటికి.. సీసీకెమెరాల ఏర్పాట్లు ఉన్నప్పటికి.. హెల్ప్‌లైన్ నెంబర్లు పనిచేస్తున్నప్పటికి.. బస్సులో



SthanikaBW_July15.indd 2 01/08/15 5:59 PM

# సర్పంచులు ప్రణాళికలను అమలు చేయాలి

**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మాణం జరిగేందుకు జిల్లాల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి, అమలు చేస్తామని రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి శ్రీ కల్వకుంట్ల తారకరామారావు పేర్కొన్నారు. అందుకోసం త్వరలోనే సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.**

బహిర్భూమి నిర్మూలన రాష్ట్రంగా తెలంగాణను మలుస్తామని, ఈ కృషిలో సర్పంచులే కథా నాయకులు అని వ్యాఖ్యానించారు 'స్వచ్ఛ తెలంగాణ-అవగాహన సదస్సు'లో మంత్రి పాల్గొన్నారు. నిర్మల్ గ్రామీణ్ పురస్కార్ (ఎన్‌జీపీ)కి ఎంపికైన 36 మంది పంచాయతీల సర్పంచ్‌లకు ఈ సందర్భంగా అవార్డులు అందజేశారు.

రాష్ట్రంలో ఇంకా 36.6 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం జరగాల్సి ఉన్నదని, దశలవారీగా నాలుగేళ్లలో వీటిని పూర్తి చేస్తామని వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా లింగుపల్లిలో సర్పంచ్ సైదులింగం చొరవ తీసుకుని కేవలం 48 గంటల్లో ఆ ఊరికి అవసరమైన మరుగుదొడ్లన్నీ నిర్మించారన్నారు. మూకుమ్మడిగా నిర్మాణాలు చేపట్టడం ద్వారా ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే నాణ్యమైన మరుగుదొడ్లు సిద్ధమవుతాయని, లబ్ధిదారుల పై అదనపు భారం పడదని చెప్పారు. దీనికి లింగుపల్లే నిదర్శనమని, ప్రతి ఊరు లింగుపల్లి కావాలని, ప్రతి సర్పంచ్ సైదులింగంలా చొరవ తీసుకోవాలని కొనియాడారు.

ఇంటింటికీ మరుగుదొడ్డితో పాటు, ఇంటింటికీ నల్లా ద్వారా ప్రతి వ్యక్తికి సగటున 100 లీటర్ల నీటిని అందించే వాటర్ గ్రిడ్ పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. వాటర్ గ్రిడ్ పనులను వేగవంతం చేయాలని మంత్రి కేటీఆర్ ఆదేశించారు. ఇన్‌టేక్‌వెల్‌ల నిర్మాణ పనుల పురోగతిపై గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య విభాగం(ఆర్‌డబ్ల్యుఎస్‌ఎస్) కార్యాలయంలో ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు.

ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలైన నల్లగొండ, కరువు జిల్లా మహబూబ్‌నగర్‌లకు ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. గ్రిడ్ పైప్‌లైన్‌లోనే ఇంటర్‌నెట్ కనెక్షన్ల కోసం ఫైబర్ ఆప్టిక్ కేబుల్‌ను వేసే అంశాన్ని ఐటీ శాఖాధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తామని కేటీఆర్ తెలిపారు.

కాగా, నిర్మల్ గ్రామీణ్ పురస్కార్ (ఎన్‌జీపీ)కి 36 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు ఎంపికయ్యారు. వీరికి మంత్రి కేటీఆర్ పురస్కారాలు అందించారు. ◆

భద్రత కోసం స్లైడ్‌డోర్లను ప్రవేశపెట్టినప్పటికి.. ఐటి కారిడార్‌లో మహిళా ఉద్యోగులు నిర్భయంగా పనిచేయలేకపోతున్నారు. ఒంటరి ప్రయాణమంటే ఎడారిలో పయనిస్తున్నట్లేనని భయపడుతున్నారు.

హైటెక్‌సిటీ, చందానగర్, మాదాపూర్, రాయదుర్గం తదితర ప్రాంతాల్లో మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఉద్యోగులకు పూర్తి రక్షణ చర్యలు తీసుకుంటున్నామని 24 గంటలు ప్రయాణ సౌకర్యంతో పాటు అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని అభయఘటనల్లో నిందితులకు కొన్ని నెలల వ్యవధిలోని శిక్షపడేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని, పాఠశాలల్లో బాలికలపై వేధింపులను అరికట్టేందుకు చైల్డ్ అబ్యూసింగ్ మేనేజింగ్ కమిటీ (సీఎఎంసీ)లను ఏర్పాటు చేశామని..

గృహహింస, వరకట్న కేసుల్లో ఫిర్యాదు రాగానే భార్యభర్తలను పిలిపించే ప్రత్యేక అధికారులతో కౌన్సిలింగ్ ఇస్తున్నామని ఆ తరువాతే కేసు నమోదు చేయడం జరుగుతుందని.. ఎక్కువ కేసులు కౌన్సిలింగ్ ద్వారానే పరిష్కారం అవుతున్నాయని.. వరకట్నం, అత్యాచారం కేసుల్లో తప్పించుకు తిరుగుతున్న నిందితులకు రెడ్‌కార్నర్ నోటీసు జారీ చేసి అరెస్టు చేస్తున్నామని.. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని వారికి తగిన న్యాయం జరిగేలా మేము బాధ్యత తీసుకుంటామని పోలీసులు చెప్తున్నప్పటికి సరైన చట్టాలు లేకపోవడం వల్ల శిక్షల సమయంలో రాజకీయ నాయకుల ఒత్తిళ్ళకు కేసులను నీరుగార్చడం వల్ల నిందితులకు సరైన శిక్షలు పడకపోవడం వల్లనే ఈ అఘాయిత్యాలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని నిపుణులు చెప్తున్నారు. చట్టాలకు పదునుపెట్టి రాజకీయ ఒత్తిళ్ళకు తలొగ్గకుండా కఠినమైన చట్టాలను రూపొందించి ప్రభుత్వాలు పోలీసులు ఉన్నతాధికారులు దీనిపై దృష్టిసారించి నిందితులకు శిక్షలు పడేలా చేయడం ఒక్కటే మార్గం.



## స్వాతిలక్రా షీ బృందాల పర్యవేక్షణాధికారి

జంట పోలీస్ కమీషనరేట్లలో షీ బృందాల పనితీరు సంతృప్తికరంగా ఉందని ప్రజల నుండి అనేక రకాలైన కేసులు వస్తున్నాయని దానిపై షీ టీమ్స్ స్పందించి ఆకతాయిల ఆటలు సాగనివ్వడంలేదని స్వాతిలక్రా అన్నారు. నగరంలో మహిళల భద్రతపై రక్షణకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని కళాశాలలు, బస్టాప్‌లు, రైల్వేస్టేషన్లు, షాపింగ్‌మాల్స్, మహిళా హాస్టల్స్, రద్దీగా ఉన్న ప్రాంతాలైన మోహదీపట్నం, కోఠి, హైటెక్‌సిటీ తదితర ప్రాంతాల్లో ఈవ్‌టీజింగ్ అరికట్టేందుకు షీటీమ్స్ రంగంలోకి దించామని దీని ద్వారా సత్ఫలితాలు సాధిస్తున్నప్పటికి ఇంకా మెరుగైన రక్షణకోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని పోలీసులు చెప్తున్నప్పటికి మహిళలు తమ సమస్యలను ధైర్యంగా చెప్పుకోవాలనే ఉద్దేశ్యంతోనే జంట పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ప్రతి స్టేషన్లో మహిళా రిసెప్షనిస్టును ఏర్పాటు చేశామని ఆమె పేర్కొన్నారు. ◆



SthanikaBW_July15.indd 3 01/08/15 5:59 PM

# పంచాయితీ నాయకురాలి వినూత్న దిశానిర్దేశం

**కర్ణాటకలోని సామెధనహళ్ళి పంచాయితీలో తమ ఇళ్ళలో ఇంకా మరుగుదొడ్లను ఏర్పాటు చేసుకోకముందే గ్రామస్తులు కోట్లు వచ్చినట్లు కలలు గనడం ప్రారంభించారు. బెంగళూరు గ్రామీణ జిల్లా వాసకోటె తాలూకాకు చెందిన ఈ గ్రామపంచాయతీ సమీపంలోని వైట్‌ఫీల్డ్, సర్జాపూర్‌లలో ప్రత్యేక ఆర్థిక మండళ్ళు (సెజ్‌లు) ఏర్పాటు చేయడం వల్ల అక్కడ ఎన్నో ఐటి పరిశ్రమలు నెలకొల్పి వేలాదిమందికి ఉపాధి కల్పించారు.**

అంతేగాక 2002వ సంవత్సరం నుండి రియల్ ఎస్టేట్ (స్థలాల ధరలు పెరగడం) రంగానికి విపరీతమైన గిరాకీ ఏర్పడటం, కర్ణాటక ప్రభుత్వం 2006లో ప్రత్యేక ఆర్థిక మండలాన్ని తమ పంచాయితీ పరిసరాలలోకి ఏర్పాటు చేయదలచడం వంటి కారణాల వల్ల సామెధన హళ్లి ప్రజలు కోట్ల డబ్బుల గురించి కలలు కనడానికి ఆస్కారం ఏర్పడింది. ఈ కారణంగా గ్రామపంచాయతీ ప్రాధాన్యతలు మారిపోయాయి. అయితే 2008 ఆగస్టులో దళిత మహిళ శ్రీమతి ఎం. హేమావతి గ్రామపంచాయతీ అధ్యక్షురాలు కావడంతో దారి తప్పిన ప్రాధాన్యతలను మళ్ళీ సక్రమంగా అమలు చేయడానికి వీలైంది.

హేమావతికి 36 ఏళ్ళు. ఇద్దరు పిల్లల తల్లి. గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచినందుకు గాను హేమావతికి జాతీయ నిర్మల్ గ్రామపురస్కారం లభించింది. హేమావతి సామెధనహళ్ళి పంచాయతీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించాక పంచాయతీ పరిధిలోని 5 గ్రామాలలో కొత్తగా 660 మరుగుదొడ్లను నిర్మించారు. ఆ పంచాయతీ పరిధిలో నివసించే 1,880 కుటుంబాలలో 300 కుటుంబాల వారు దారిద్ర్యరేఖకు దిగువన దుర్భర జీవితం గడుపుతున్నవారే. ప్రస్తుతం వారందరికీ ఇళ్ళలో సొంత మరుగుదొడ్లు నిర్మించి ఇచ్చారు. దారిద్ర్యరేఖకు ఎగువనవున్న 260 కుటుంబాలకు కూడా వారి ఇళ్ళలో సొంత మరుగుదొడ్లు, నిర్మించారు.

ప్రస్తుతం సామెధన హళ్ళి పంచాయతీ పరిధిలోని ఇళ్ళ వారందరికీ సొంత మరుగు దొడ్లున్నాయి. ఈ మరుగు దొడ్ల సంఖ్య తక్కువని మీరనుకోవచ్చు. అయితే బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జనకు వెళ్ళడం వల్ల ఆరోగ్యానికి కలిగే చెడు గురించి ప్రజలకు వివరించడానికి తాము ఎంతో ప్రయాస పడవలసి వచ్చిందని, ఈ విషయం గురించి వీధి నాటకాల ద్వారా ప్రజలను చైతన్య పరిచామని గ్రామపంచాయతీ అధ్యక్షురాలు హేమావతి తెలియజేశారు.



ముఖ్యంగా మహిళలు బయట ప్రదేశాలలో మలవిసర్జనకు వెళ్ళినపుడు కొందరు వారిపై దాడి చేసి వేధించడం గురించి తాను ఎంతో ఆందోళన చెందానని హేమావతి చెప్పారు. ప్రస్తుతం తమ పంచాయతీ పరిధిలోని అన్ని ఇళ్ళలోనే గాక అంగన్ వాడీ కేంద్రాలు పాఠశాలలు అన్నింటిలోనూ మరుగుదొడ్లున్నాయని హేమా తెలిపారు.

గ్రామపంచాయతీ జనాభా పెరుగుదల కారణంగా కొత్తగా రెండు పాఠశాలలు, 3 అంగన్ వాడీ కేంద్రాలను ప్రారంభించారు. అయితే బడికి వెళ్ళే వయస్సు బాలలలో ఇప్పటికీ 80 శాతం మంది పిల్లలు మాత్రమే పాఠశాలలకు వెళుతున్నారని హేమా ఆవేదన వ్యక్తం చేశారు. తమ



పంచాయతీ పరిధిలో పిల్లలు నూటికి నూరుశాతం పాఠశాలలకు వెళ్ళేలా చూడటమే తన లక్ష్యమని ఆమె చెప్పారు.

తనకో కుమారుడు, ఓ కుమార్తె వున్నారని, 8వ తరగతి చదివే తన కుమారైకు కొంత వైకల్యముందని, ఆమెకు మంచి చదువు చెప్పించాలని తాను భావిస్తున్నానని, చదువుకు తానెంతో విలువ ఇస్తానని, తన కూతురు వొసకోటెలో ఆంగ్లమాధ్యమ పాఠశాలకు వెళుతున్నదని పంచాయతీ అధ్యక్షురాలు హేమావతి వివరించారు. పెళ్ళికావడంతో డిగ్రీ చదువుతున్న హేమావతి మధ్యలో చదువు ఆపేశారు. అయితే ఆమెకు విషయాలు వివరించే పంచాయతీ కార్యదర్శి ఉన్నత విద్యాధికుడు. ఆయన పిహెచ్‌డి పూర్తి చేశారు.

ప్రభుత్వ పథకాల గురించి మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు గురించి హేమావతి ఎంతో గర్వంగా చెప్పారు. ఎన్ఆర్ఇజిఏ పథకం గత మూడేళ్ళుగా తమ పంచాయతీ పరిధిలో అమల వుతుందని, మొదటి రెండేళ్ళూ ఎవరూ పని కోసం నమోదు చేసుకోలేదని, అయితే గత ఏడాది ఆ పథకం ప్రక్రియను క్రమబద్ధం చేసి, ఆ పథకం గురించి ప్రజలలో అవగాహన పెంపొందించామని, ప్రస్తుతం ఈ పథకం కింద 900 కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయని ఆమె తెలియజేశారు.

సామెధన హళ్ళి పంచాయతీలో పన్నుల వసూలు నూటికి నూరుశాతం జరుగుతుందని, వివిధ గృహ నిర్మాణ పథకాల కింద తాము 2008 నుండి 150 ఇళ్ళు నిర్మించి, 6 బోరు బావులు ఏర్పాటు చేసినట్లు హేమావతి చెప్పారు. మహిళా స్వయంసహాయక బృందాలు రుణాలు పొందేలా చొరవ తీసుకోవడం తన కార్యక్రమాలలో ముఖ్యమైనదని, అలాంటి రుణ ప్రతిపాదనలను తాను వెంటనే సిఫార్సు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. ఇలా చేయడం వల్ల తమ పంచాయతీ ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ◆



SthanikaBW_July15.indd 4 01/08/15 5:59 PM

# మధుమేహాన్ని నియంత్రించే పొడపత్రి



**ఆంధ్రప్రదేశ్‌లో ఏటా మధుమేహం (డయాబెటిస్)తో బాధపడే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతూ జనాభాలో 40 శాతానికి చేరుకుందని వైద్య సాంకేతిక నిపుణుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.**

**ఆహారపు అలవాట్లు, వాతావరణ కాలుష్యం, జీవనశైలి, మానసిక ఒత్తిళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ అలవాట్ల కారణంగా మధుమేహం బారిన పడే వారి సంఖ్య నానాటికీ ఎక్కువవుతోంది.**

వ్యాధి నివారణకు ఎన్నో అల్లోపతిక్ మందులు ఉపయోగిస్తున్నా, వాటివల్ల రోగులకు వచ్చే సైడ్స్ ఎఫెక్ట్స్ ఉంటాయని వైద్య శాస్త్రవేత్తలు అంటున్నారు.

ఆయుర్వేద వైద్య విధానంలో మన గ్రామీణ అటవీ ప్రాంతంలో ముళ్ల పొదలపై పెరిగే పొడపత్రి, గూడ్‌మార్, మధునాశిని అనే పేర్లతో ప్రచారంలో ఉంది. ఆయుర్వేద వైద్యులకు గతంలో పొడపత్రి గురించి తెలిసిందే! ప్రస్తుతం జపాన్ దేశంలో టోక్యో నగరంలోని థాయ్‌నిప్పాన్ అనే కంపెనీకి పొడపత్రిని డయాబెటిస్ నియంత్రించే మొక్కగా ఉపయోగించాలని పేటెంట్ హక్కును యురోపియన్ పేటెంట్ సంస్థ ఇచ్చింది. వాస్తవంగా ఇది జపాన్ దేశంలో దొరికే మొక్క కాకపోవడంతో పొడపత్రిని ఆంధ్రప్రదేశ్ నుండి జపాన్‌తో పాటు మరో మూడు దేశాలు విరివిగా దిగుమతి చేసుకుంటున్నాయి.


పొడపత్రి చూర్ణం శరీరంలోని ప్యాంక్రియాసిస్ అనే అవయవాన్ని చైతన్యపరిచి ఇన్సులిన్‌ను నేరుగా రక్తంలో ఉత్పత్తి చేసి చక్కెర శాతాన్ని సమర్థవంతంగా తగ్గిస్తుంది. వ్యాధి తీవ్రతను బట్టి మూడు గ్రాముల నుండి అయిదు గ్రాముల పొడపత్రి చూర్ణం తీసుకుంటే చక్కెర వ్యాధి నియంత్రణలో ఉంటుందని పలువురి అనుభవాల ద్వారా తెలుస్తోంది.

పొడపత్రి చూర్ణంతో పాటు అల్లనేరేడు గింజల చూర్ణం, ఉసిరి, తులసి, ఆకుల చూర్ణం మంచినీటితో సేవిస్తే మధుమేహం అదుపులో ఉంటుందనడంలో సందేహం లేదు. పొడపత్రి మొక్క తీగ ఆకారంలో ఉండి ముళ్ల చెట్ల పైన మాత్రమే పెరిగే మొక్క ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో పసుపు రంగు పుష్పాలు గుత్తులు గుత్తులుగా వికసిస్తాయి.

మధుమేహ వ్యాధికి మాత్రల రూపంలో డయానిన్ మాత్రలో కేవలం 54 శాతం మాత్రమే రక్తంలో చక్కెరను నియంత్రించే శక్తి ఉంది. అందుకే రోగులకు ఇన్సులిన్ ఇంజక్షన్ ద్వారా నియంత్రణ కొనసాగిస్తున్న విషయం మనకు తెలిసిందే. అతిమూత్రాన్ని కంటి జబ్బులను సమర్థవంతంగా నయం చేస్తుందని గిరిజనులు, గొర్ల కాపరులతో పాటు, ఆయుర్వేద వైద్య విధానంలోనూ పొడపత్రి మందు మొక్క సుగుణాలు వివరించారు.

## డయాబెటిస్ టీ

పొడపత్రి ఆకులను నీడలో ఎండించి పొడిచేసి టీ పొడితో సమపాళ్ళలో టీ చేసుకొని తాగితే మధుమేహం అదుపులో ఉంటుందని పలువురు మధుమేహగ్రస్తుల నుండి సేకరించిన అనుభవాలు చెప్తున్నాయి.



ముఖ్య విషయం ఏమిటంటే జంతువులపై జరిపిన ప్రయోగశాలలో రసాయన ఔషధాల కన్నా మూలికలు సురక్షితమైనవిగా ఆయుర్వేద వైద్య విధానాలు సూచిస్తున్నాయి. అందుకోసం పొడపత్రిని మధుమేహ రోగులు వాడి తోటి రోగులకు సూచనలు ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## మధుసంజీవని మాత్రల రూపంలో...

భోజనం తర్వాత ఈ ప్యాకెట్‌లోని మాత్ర ఉదయం ఒక మాత్రం, సాయంత్రం మంచినీటితో సేవించాలి. పత్యం ఉదయం వరి అన్నం, సాయంత్రం జొన్నరొట్టె తీసుకోవాలి. ఉదయం ఇడ్లీ లేక ఓట్స్ అవసరం మేరకు టిఫిన్‌గా తినాలి. టీ, కాఫీ, స్వీట్లు, వంకాయ, ఆలుగడ్డ, పొగ, మద్యపానం నిషేధం, ఉదయంపూట వేగంగా కిలోమీటర్ నడక తప్పనిసరిగా పాటించాలి. గ్రామాల్లో ప్రకృతిసిద్ధంగా లభించే ఆకుకూరలు తీగబచ్చలి, పొన్నగంటి, నీరుగొరిమిడి, తోటకూర, మునగాకు కూర, మెంతి, కరివేపాకు కూరతో పాటు నేలమొలక, కాకర, బోడకాకర మొదలైన కూరగాయలను వీలైనంత వరకు తీసుకునే ఆహారంలో చేర్చాలి.

## పండ్లు

మధుమేహగ్రస్తులు ఆకుకూరలతో పాటు బొప్పాయి, దానిమ్మ, జామ, అల్లనేరేడు, ఆపిల్, బత్తాయి, పండ్లు మితంగా తినవచ్చు. ◆



SthanikaBW_July15.indd 5 01/08/15 5:59 PM

# సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారంతో గ్రామాలు శుభ్రం

**సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారం (టి ఎస్ సి) కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ 'ప్రధాన పథకం'లో తరచూ అడిగే ప్రశ్నలు, వాటికి జవాబులు**

**కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న గ్రామీణ పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏవి?**

గ్రామీణ ప్రాంతాలలో సత్వరమే పారిశుద్ధ్య కల్పన లక్ష్యంతో భారత ప్రభుత్వం 1986లో కేంద్ర గ్రామీణ పారిశుద్ధ్య కార్యక్రమాన్ని (RSP) ప్రారంభించింది. ఆ తర్వాత 1999లో గ్రామీణ పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పునర్వ్యవస్థీకరించి, ఎన్నో మార్పులు చేసి, సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారం (టిఎస్‌సి) పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రస్తుతం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ అమలు చేస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమం టిఎస్‌సి ఒక్కటే.

**సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారం అంటే ఏమిటి?**

సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారాన్ని 1999లో ఆయా కుటుంబాల ప్రమేయంతో, అవసరాల ఆధారంగా చేపట్టే విధంగా మార్పులు చేసి ప్రవేశ పెట్టారు. ఆయా కుటుంబాల ఆదాయం, వారు భరించే ఖర్చు ఆధారంగా వారికి ఇష్టమైన మరుగుదొడ్లు నిర్మించుకునే వీలు కల్పించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలకు సంబంధించి ప్రజలకు తగిన సమాచారం అందించడానికి, ఆ అంశాలపై అవగాహన కల్పించేందుకు, విషయాలు తెలియజేసేందుకు టిఎస్‌సి కార్యక్రమంలో అధిక ప్రాధాన్యత ఇచ్చారు. గ్రామీణ పారిశుద్ధ్య దుకాణాల ద్వారా పారిశుద్ధ్యానికి అవసరమైన పరికరాల సరఫరాకు, ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు (పిసి)కు, పాఠశాలల పారిశుద్ధ్యానికి, సామాజిక మార్కెటింగ్ ద్వారా గిరాకీ పెంచడానికి టిఎస్‌సి కార్యక్రమంలో ప్రాధాన్యత ఇచ్చారు. జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని అన్ని కుటుంబాలకు నూరుశాతం పారిశుద్ధ్యం కల్పించే లక్ష్యంతో ఈ సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమాన్ని (టిఎస్‌సి) ప్రచారోద్యమంగా నిర్వహిస్తారు. ఇళ్ళు, అంగన్ వాడీలు, పాఠశాలలన్నింటికీ మరుగుదొడ్ల సౌకర్యం కల్పించడం ద్వారా ప్రజలకు గరిష్టంగా ఆరోగ్య సౌకర్యాలు లభ్యమయ్యేలా టిఎస్‌సి కార్యక్రమాన్ని అమలు చేస్తారు.

**సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారం (టిఎస్‌సి) లక్ష్యాలేమిటి?**

*సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమం ప్రధాన లక్ష్యాలివి:*

- పల్లె ప్రాంతాలలో ప్రజల జీవనంలో నాణ్యతను మెరుగుపరచడం.
- గ్రామీణ ప్రాంతాలకు పారిశుద్ధ్య కార్యక్రమాలను సత్వరమే వర్తింపజేయడం.
- ప్రజలకు ఆరోగ్య విద్యను అందించడం, పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించడం ద్వారా పారిశుద్ధ్య సౌకర్యాలకు గిరాకీ కల్పించడం.
- పల్లె ప్రాంతాలలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీలలో పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించడం, విద్యార్థులు, ఉపాధ్యాయులలో పారిశుద్ధ్య ప్రవర్తనను ప్రోత్సహించడం.
- పారిశుద్ధ్యం మెరుగుకు సరసమైన, ప్రభావశీలమైన సాంకేతిక నైపుణ్య అభివృద్ధిని, అమలును ప్రోత్సహించడం.
- నీరు, పారిశుద్ధ్యానికి సంబంధించిన వ్యాధులను తగ్గించడానికి కృతనిశ్చయం.
- ఇళ్ళనుండి మలాన్ని మనుషులు తీసుకెళ్ళి పారేసే పద్ధతిని పూర్తిగా నిర్మూలించడం. అలాంటి సౌకర్యాలన్నిటినీ పూర్తి పారిశుద్ధ్యం గల నీటితో శుభ్రం చేసే మరుగుదొడ్లుగా మార్చడం.

**సంపూర్ణ పారిశుద్ధ్య ప్రకారం (టిఎస్‌సి) సూత్రాలేమిటి?**

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రజలకు సమాచారమిచ్చి, అవగాహన కల్పించి వారి ప్రమేయంతో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని అమలు చేయడమే టిఎస్‌సి కార్యక్రమ ప్రధానోద్దేశ్యం. ఇళ్ళల్లో, పాఠశాలల్లో, అంగన్ వాడీ కేంద్రాల్లో పారిశుద్ధ్య కల్పన ద్వారా ఆరోగ్యం మెరుగుకు సంబంధించిన అంశాలపై ప్రజలలో అవగాహన కల్పించి, పారిశుద్ధ్య పరికరాలకు గిరాకీ పెంచి, వాటిని ఏర్పాటు చేయడం, ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రత్యామ్నాయ పంపిణీ యంత్రాంగాన్ని నెలకొల్పడం. సంపూర్ణ పారిశుద్ధ్య ప్రభావం (టిఎస్‌సి) ఈ క్రింది సూత్రాలపై ఆధారపడి అమలవుతుంది.

- *లేదనడానికి బదులు తక్కువ సబ్సిడీ :* పారిశుద్ధ్య మనేది ప్రజల జీవనవిధానం. ప్రజలు ఆ విధానాన్ని సొంతం చేసుకుని అమలు చేయాలి. పారిశుద్ధ్య సౌకర్యాలు కలిగి వుండటానికి సబ్సిడీ అనేది ప్రేరేపకంగా లేదని ఇటీవలి అధ్యయనాలలో తేలింది. పారిశుద్ధ్యంపై ప్రజలలో తగిన అవగాహన కల్పిస్తే ఇళ్ళలో అలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవడానికి వారు సంసిద్ధంగా వున్నారు.
- *ప్రజలలో అవగాహన కల్పనకు ప్రాధాన్యం (IEC)* : పారిశుద్ధ్య సౌకర్యాలను ఆమోదించడానికై ప్రజలకు వాటిపై సమాచారం అందజేసి అవగాహన కల్పించడానికి, ఆరోగ్య పరిరక్షణకు ఆ సౌకర్యాల ఆవశ్యకతను వివరించడం. ఐఇసిని మరింత సమర్థవంతంగా సృజనాత్మకంగా, విస్తారంగా వినియోగిండం ద్వారా ప్రజా సమీకరణ, అవగాహన కల్గించడం. టిఎస్‌సి కార్యక్రమం కింద పారిశుద్ధ్య సౌకర్యాలకు గిరాకీ కల్పించడం.
- *ప్రజలకు ప్రాముఖ్యత నివ్వడం :* పారిశుద్ధ్యంపై ప్రజల ఆమోదం,



SthanikaBW_July15.indd 6 01/08/15 5:59 PM

ఆ కార్యక్రమాలలో వారు పాల్గొనడం సహ సంబంధంగలవి. ఈ కార్యక్రమంలో మరింతగా యాజమాన్యం వహించేలా ప్రజలు పాల్గొనడానికి టిఎస్‌సి అత్యధిక ప్రాధాన్యం ఇస్తుంది. పారిశుద్ధ్యానికి సంబంధించిన ప్రణాళిక, నిర్వహణ, యాజమాన్యం మొదలైన అన్ని స్థాయిలలో ప్రజలు పాల్గొనడానికి టిఎస్‌సి అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది.

- ***గిరాకీ స్పందన వైఖరి :*** సంపూర్ణ పారిశుద్ధ్య ప్రభావం (టిఎస్‌సి) అనేది లక్ష్య ఆధారిత లేదా సరఫరా ఆధారంగా నిర్వహించే కార్యక్రమం కాదు. ఇళ్ళలో, పాఠశాలల్లో పారిశుద్ధ్య సౌకర్యాల కల్పనకై ప్రజలను సమీకరించడం ద్వారా గిరాకీ కల్పనకు ప్రాధాన్యం ఇస్తుంది.
- ***సరఫరా గొలుసు :*** గ్రామీణ పారిశుద్ధ్య వస్తువుల దుకాణాలు, ఉత్పత్తి కేంద్రం ద్వారా నిర్మాణ పరికరాలను సరఫరా చేయడం, శిక్షణ పొందిన ప్లంబర్లు, తాపీ పని వారిని అందుబాటులో వుంచడం ద్వారా పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించుకోవడంలో ప్రజలకు ప్రత్యామ్నాయ పంపిణీ యంత్రాంగాన్ని అందుబాటులో వుంచి వారి అవసరాలను తీర్చడమే టిఎస్‌సి ఉద్దేశ్యం ఆర్ఎస్ఎంలు సమాచార కేంద్రాలుగా, పారిశుద్ధ్య భావనను కల్పించి గృహ యాజమానుల నుండి పరికరాలకు ఆర్డర్లు పొందడానికి ప్రచార కార్యకర్తల సేవలువాడుకుంటారు.
- ***పాఠశాలల్లో పారిశుద్ధ్యం-పరిశుభ్రతా విద్య :*** పల్లె ప్రజలు పారిశుద్ధ్య కల్పనను విస్తృతంగా ఆమోదించాలంటే ముందుగా పాఠశాలల్లో పారిశుద్ధ్య కల్పన, పరిశుభ్రత విద్యనందించడం ముఖ్యమనే అంశం ఆధారంగానే గ్రామీణ పాఠశాలల పారిశుద్ధ్య భావనకు అంకురార్పణ జరిగింది. మొదట పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో నీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించడం, విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడం ద్వారా, ఆ విధంగా ఆరోగ్యకరమైన అలవాట్లను, ఆశించిన ప్రవర్తనను పెంపొందించడం, తద్వారా అలాంటి మంచి అలవాట్లను వారి ఇళ్ళలో, ప్రజల్లో ప్రవేశపెట్టేలా చూస్తారు.
- ***పంచాయతీరాజ్ సంస్థలు స్వచ్ఛంద సంస్థల పాత్ర :*** ఏ కార్యక్రమమైనా విజయవంతంగా అమలు కావాలంటే, వికేంద్రీకృత సంస్థాగత నిర్మాణం అవసరం. 1992లో తెచ్చిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం పారిశుద్ధ్యాన్ని 11వ షెడ్యూలులో చేర్చారు. ఆ విధంగా సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమాన్ని (టిఎస్‌సి) అమలు చేయడంలో పంచాయతీలు అత్యంత కీలక పాత్ర వహిస్తాయి. స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోల ద్వారా ప్రజలను సమీకరించి మరుగుదొడ్లను నిర్మించడం, వ్యర్థాలను సురక్షితంగా తరలించే ఏర్పాట్లు చేయడం ద్వారా పరిశుభ్ర వాతావారణాన్ని కల్పించే ప్రధాన బాధ్యత పంచాయతీలదే. గ్రామాలలో కల్పించిన ఉమ్మడి సౌకర్యాల నిర్మాణ, నిర్వహణ ప్రధాన బాధ్యత పంచాయతీలదే. పాఠశాలల్లో పారిశుద్ధ్య సౌకర్యాల కల్పనకు పంచాయతీలు తమ సొంత నిధులు ఖర్చు చేయవచ్చు. పంచాయతీలో స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ పారిశుద్ధ్య పరికరాల తయారీ కేంద్రాలను, విక్రయ దుకాణాలను నిర్మించి నిర్వహించవచ్చు. ఎన్జీవోలు ఐఇసి, హార్డ్‌వేర్ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొనవచ్చు.

**సంపూర్ణ పారిశుద్ధ్య ప్రభావం (టిఎస్‌సి) లో ముఖ్య భాగాలేమిటి?**

***సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారంలో 9 ముఖ్య భాగాలివి:***

- ***ప్రారంభ కార్యకలాపాలు :*** ప్రారంభ ప్రచారం, పారిశుద్ధ్యం పట్ల ప్రజలను ఆకర్షించే ప్రచారం, భారత ప్రభుత్వం నుండి సహాయం పొందడానికి గాను జిల్లా టిఎస్‌సి ప్రాజెక్టు అమలుకు సంబంధించిన ప్రణాళిక తయారీ, గిరాకీపై ప్రాథమిక సర్వే జరపడం. ప్రారంభ కార్యకలాపాలలో బేస్‌లైన్‌సర్వే (BLS), ప్రాజెక్టుల అమలు ప్రణాళిక (PIP) తయారీ వంటివి వున్నాయి.
- ***ఐఇసి కార్యకలాపాలు :*** ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్యానికి సంబంధించిన సమాచారం తయారీ సంబంధిత విద్య గరపడం, సమాచారాన్ని చేరవేయడం వంటివి ముఖ్యమైనవి. పల్లె ప్రాంతాలలో పారిశుద్ధ్య సౌకర్యాలకు గిరాకీ కల్పించడానికై వీటిని ఉద్దేశించారు. ఆరోగ్యం, పరిశుభ్రత పద్ధతులు, పర్యావరణ పారిశుద్ధ్యం అంశాలపై కూడా ఐఇసి కేంద్రీకరిస్తుంది.
- ***గ్రామీణ పారిశుద్ధ్య వస్తు విక్రయ (RSM) దుకాణాలు, ఉత్పత్తి కేంద్రాలు:*** పరిశుభ్రమైన మరుగుదొడ్లు, పల్లెల్లో వ్యక్తులకు, కుటుంబాలకు, పాఠశాలకు అవసరమైన ఇతర పారిశుద్ధ్య పరికరాలను గ్రామీణ పారిశుద్ధ్య దుకాణాల ద్వారా విక్రయిస్తారు. వివిధ రకాల మరుగుదొడ్ల నిర్మాణం, ఇతర పారిశుద్ధ్య సౌకర్యాల కల్పన కోసం అవసరమైన పరికరాల సరఫరా, మార్గదర్శకం చేయడమే ఈ సేవల ఏర్పాటు లక్ష్యం. పల్లె ప్రాంతాలకు అనువైన, ఆర్థికంగా అందుబాటు ధరల్లో పరికరాలను ఆర్ఎస్ఎంల ద్వారా సరఫరా చేస్తారు. ప్రజలకు సరసమైన ధరల్లో పారిశుద్ధ్య పరికరాలను తయారు చేయడమే ఈ ఉత్పత్తి కేంద్రాల ప్రధాన విధి. జిల్లా, సమితి, గ్రామ పంచాయతీ స్థాయిలలో గ్రామీణ పారిశుద్ధ్య దుకాణాలు ఉత్పత్తి కేంద్రాల నిర్వహణలో పంచాయతీలు, స్వయం సహాయక బృందాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రమేయం వుంటుంది.
- ***ఇళ్ళలో వ్యక్తిగత మరుగుదొడ్లు (IHHL)*** : దారిద్ర్యరేఖకు ఎగువన, దిగువన గల కుటుంబాలన్నింటికీ పారిశుద్ధ్య సౌకర్యం కల్పించడమే సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారం ఉద్దేశం. అయితే సబ్సిడీలు, ప్రోత్సాహకాలు పొందడానికి దారిద్ర్యరేఖకు దిగువన గల కుటుంబాలు మాత్రమే అర్హమైనవి. ఇలాంటి పేదకుటుంబాలకు ఇచ్చే తక్కువ వ్యయం బేసిక్ యూనిట్ ఖర్చు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, లబ్ధిదారు భరిస్తారు.
- ***ప్రజా పారిశుద్ధ్య సముదాయం :*** ప్రజా పారిశుద్ధ్య సముదాయం ఏర్పాటు అనేది టిఎస్‌సిలో మరో ముఖ్యాంశం. ప్రజల ఆమోదయోగ్యమై, అందరికీ అందుబాటులో వున్న చోట అలాంటి ప్రజా పారిశుద్ధ్య సముదాయాలను నిర్మించి, ఇళ్ళలో పారిశుద్ధ్య సౌకర్యాలు లేని ప్రజలు వాటిని వాడుకోవడానికి వీలు కల్పిస్తారు.
- ***పాఠశాలల్లో పారిశుద్ధ్యం :*** పిల్లలు కొత్త భావనలను, పద్ధతులను వెంటనే అలవరచుకుంటారు. ప్రస్తుతం పల్లెల్లో బయట ప్రదేశాలతో మలవిసర్జనకు వెళ్ళే అలవాటు అధికం. ఇది అనారోగ్యకరం. ఆ అలవాటును మాన్పించి, మరుగుదొడ్లను వాడుకునేలా ప్రజలను చైతన్య పరచడానికి, ఇళ్ళలో మరుగుదొడ్ల ఏర్పాటుకు, ప్రజలు ఆలోచనను, అలవాట్లను మార్చడం ముఖ్యం. పారిశుద్ధ్య ప్రవర్తన



SthanikaBW_July15.indd 7 01/08/15 5:59 PM

మార్చుడానికి తొలుత పాఠశాల అనువైంది. తొలుత పిల్లలకు పారిశుద్ధ్య అలవాట్లను అలవరిస్తే వారు ఇళ్ళలో సైతం తల్లిదండ్రుల ఆలోచనను మార్చి సొంత మరుగుదొడ్ల ఏర్పాటు చేసుకునేందుకు దోహదం చేస్తారు. అందువల్ల ప్రతి టిఎస్‌సి ప్రాజెక్టులో పాఠశాల పారిశుద్ధ్యం పరిశుభ్రతా విద్య ముఖ్యమైన అంతర్భాగం. ప్రాథమిక మాధ్యమిక, ఉన్నత పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు నిర్మించాలి. పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలి.

- ***నిర్వహణ చార్జీలు :*** నిర్వహణ చార్జీలు లేదా ఖర్చులు అంటే శిక్షణకు చేసేవి, ప్రాజెక్టుల నిర్వహణ సమయంలో తాత్కాలికంగా నియమించే సిబ్బందికిచ్చే జీతాలు, అనుబంధ ఖర్చులు, ఇంధన ఛార్జీలు, వాహనాల టాక్సులు, స్టేషనరీ, టిఎస్‌సి ప్రాజెక్టు పర్యవేక్షణ, మదింపునకు సంబంధించిన ఖర్చులు మొదలైనవి.
- ***ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ :*** ప్రాజెక్టు మొత్తం ఖర్చులో 10 శాతం ఘన, ద్రవ వ్యర్థాలను సురక్షితంగా తొలగించడానికి ఖర్చు చేయాలి.

**టిఎస్‌సి అమలు కాలవ్యవధి ఏమిటి?**

ప్రాజెక్టు అమలు చేసే జిల్లాలలో నిర్దేశిత లక్ష్యాలను బట్టి సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారం (టిఎస్‌సి) ప్రాజెక్టు అమలుకు నాలుగైదేళ్ళ వ్యవధి పడుతుంది. అయితే, కాలవ్యవధితో నిమిత్తం లేకుండా నిర్దేశిత లక్ష్యాలను సాధించేంత వరకు ప్రాజెక్టు అమలును ఆపనవసరం లేదు.

**జిల్లా స్థాయిలో సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారాన్ని (TSC) ఎవరు అమలు చేస్తారు?**

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని జిల్లాలలో, భారత ప్రభుత్వం, సంబంధిత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాల సహకారంతో టిఎస్‌సి అమలు చేస్తారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఎంపిక చేసిన కొన్ని జిల్లాలకు టిఎస్‌సి ప్రాజెక్టును రూపొందిస్తారు. రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వాలు టిఎస్‌సి జిల్లాలను ఎంపిక చేస్తాయి. జిల్లా స్థాయిలలో జిల్లా పంచాయతీ టిఎస్‌సి ప్రాజెక్టును అమలు చేస్తుంది. జిల్లా పంచాయతీ పనిచేయకుంటే జిల్లానీరు, పారిశుద్ధ్య మిషన్ (DWSM) టిఎస్‌సిని అమలు చేయవచ్చు. అదే విధంగా పంచాయతీ సమితి, సంబంధిత గ్రామపంచాయతీలు టిఎస్‌సిని అమలు చేస్తాయి.

**టిఎస్‌సి అమలులో పంచాయతీరాజ్ సంస్థల పాత్ర ఏమిటి?**

రాజ్యాంగం 73వ సవరణ చట్టం (1992) ప్రకారం పారిశుద్ధ్యాన్ని 11వ షెడ్యూలులో చేర్చినందున, పారిశుద్ధ్య పరిరక్షణ బాధ్యత పంచాయతీలదే, జిల్లా స్థాయిలో జిల్లాపంచాయతీ ప్రాజెక్టును అమలు చేస్తుంది. అదేవిధంగా సమితి, పంచాయతీ స్థాయిలలో పంచాయతీ సమితి, సంబంధిత గ్రామపంచాయతీలు టిఎస్‌సి ప్రాజెక్టుకు అమలు చేస్తాయి. స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వేతర సంస్థల సహకారంతో మరుగుదొడ్ల నిర్మాణం, ఘన, ద్రవ వ్యర్థ పదార్థాల ను సురక్షితంగా తరలించి, స్వచ్ఛమైన పర్యావరణాన్ని పరిరక్షించడం మొదలైన వాటిద్వారా టిఎస్‌సి అమలులో పంచాయతీలు కీలకపాత్ర వహిస్తాయి. నిర్మించిన ఉమ్మడి సౌకర్యాల నిర్వహణ వీటి ప్రధాన బాధ్యత. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో పారిశుద్ధ్య పరిరక్షణకు పంచాయతీలు తమ సొంత వనరులను వెచ్చించవచ్చు. పంచాయతీలు గ్రామీణ పారిశుద్ధ్య పరికరాల విక్రయ దుకాణాలను, ఉత్పత్తి కేంద్రాలను తెరచి, వాటిని నిర్వహించవచ్చు.

**టిఎస్‌సి అమలులో ఎన్‌జివోల పాత్ర ఏమిటి?**

గ్రామీణ ప్రాంతాలలో టిఎస్‌సి అమలులో ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు ఎంతో ముఖ్యపాత్ర వహిస్తాయి. ఐఇసి కార్యకలాపాలు, ఉత్పత్తి కేంద్రాలు, గ్రామీణ పారిశుద్ధ్య పరికరాల విక్రయకేంద్రాల ఏర్పాటులో ఎన్జీవోల ప్రమేయం వుంటుంది. పల్లెల్లో పారిశుద్ధ్యంపై అక్కడి ప్రజలలో అవగాహన పెంపొందించడంతో బాటు, పరిశుభ్రమైన మరుగుదొడ్లను వినియోగించుకునేలా వారికి నచ్చచెప్పడంలో ఈ స్వచ్ఛంద సంస్థలు ముఖ్యపాత్ర వహిస్తాయి. గ్రామీణ పారిశుద్ధ్య పరికరాల తయారీ, వాటి విక్రయ కేంద్రాలను కూడా ఎన్జీవోలు నిర్వహించవచ్చు. అయితే అంకిత భావం, అవగాహన గల ఎన్‌జివోలకు మాత్రమే టిఎస్‌సి అమలులో భాగస్వామ్యం కల్పించాలి.

**టిఎస్‌సి అమలులో నిబంధనలేమిటి?**

ఈ పథకం కింద దారిద్ర్యరేఖకు దిగువనగల పేద కుటుంబాలకు ప్రకటించిన ప్రోత్సాహకాలను వారికి అందజేయాలి. ప్రజలు పూర్తిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే, ఈ రాయితీలు అవసరం. పేద కుటుంబాలు తామే సొంతంగా ఇళ్ళలో మరుగుదొడ్లను నిర్మించుకుని, వాడుకుంటుంటే అలాంటి వారు సాధించిన విజయానికి గుర్తింపుగా వారికి నగదు ప్రోత్సాహం ఇవ్వాలి. అలాంటి పేద కుటుంబాలకిచ్చే ఆర్థిక సహాయం స్వరూపమిదే.

| తక్కువ ఖర్చుతో కూడిన మరుగు | భారతప్రభుత్వం | విరాళం | | | | |
|---|---|---|---|---|---|---|
| | | రాష్ట్రం | | లబ్ధిదారు | | |
| దొడ్డి దాని ఖర్చు | బిపిఎల్ | ఏపిఎల్ | ఏపిఎల్ | బిపిఎల్ | బిపిఎల్ | ఏపిఎల్ |
| రూ 2,500 | 60% | ఏమీలేదు | 28% | ఏమీలేదు | 12% | 100% |

కొండ ప్రాంతాలు, వెళ్ళడానికి వీలులేని దుర్గమ ప్రాంతంలో ఇలాంటి మరుగుదొడ్ల నిర్మాణానికి భారత ప్రభుత్వం ఒక్కో దానికి రూ.500 అదనంగా చెల్లిస్తుంది. లబ్ధిదార్లు అదనపు మొత్తాన్ని మరుగుదొడ్ల నిర్మాణానికి పూర్తి ఖర్చు చేయవచ్చు.

**వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ కార్యక్రమంలో లబ్ధిదారులెవరు?**

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు, ఎగువన గల కుటుంబాలకు కూడా సార్వత్రిక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని అమలు చేయడమే టిఎస్‌సి ఉద్దేశ్యం. పారిశుద్ధ్య సౌకర్యాల ఏర్పాటు, వాడకం కోసం పేద కుటుంబాలు నగదు ప్రోత్సాహకాలు పొందడానికి అర్హులు. దారిద్ర్యరేఖకు ఎగువన వున్న కుటుంబాలకు ప్రోత్సాహకాలేమీ వుండవు. అయితే వారు చక్రనిధి నుండి ఋణం తీసుకుని 12-18 వాయిదాలలో చెల్లించవచ్చు.

**పాఠశాలల్లో మరుగుదొడ్ల సౌకర్య కల్పనకు టిఎస్‌సి తోడ్పడుతుందా?**

పాఠశాలల్లో పారిశుద్ధ్యం కల్పన, పరిశుభ్రతా విద్య గరపడం టిఎస్‌సిలో ప్రధాన కార్యక్రమం. పాఠశాలల్లో పారిశుద్ధ్య కల్పనకు కేంద్ర ప్రభుత్వం 70 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం నిష్పత్తిలో నిధులిస్తాయి.



SthanikaBW_July15.indd 8 01/08/15 5:59 PM

- కేంద్ర ప్రోత్సాహకం రూ 24,500 కు పరిమితం చేశారు. కొండలు, తదితర దుర్గమ ప్రాంతాలకు ఇచ్చే మొత్తం పరిమితి రూ. 26,950 ఒక్కో యూనిట్ ఖర్చు రూ. 35,000. కొండలు, దుర్గమ ప్రాంతాల యూనిట్ ఖర్చు రూ. 38,500. అయితే ఇందులో మిగతా మొత్తాన్ని రాష్ట్రం / కేంద్రపాలిత ప్రాంతం, గ్రామపంచాయతీలు, తల్లిదండ్రులు టీచర్ల సంఘాలు తమ సొంత వనరుల నుండి వెచ్చించవచ్చు.

**టిఎస్‌సిలో సామాజిక సముదాయ నిబంధన లేమిటి?**

సామాజిక పారిశుద్ధ్య సముదాయం నిర్మాణమనేది టిఎస్‌సిలో ముఖ్యాంశం. పల్లెల్లో పేదల ఇళ్ళలో మరుగుదొడ్ల నిర్మాణానికి తగినంత స్థలం లేనపుడు, అలాంటి సముదాయాల నిర్మాణ నిర్వహణ బాధ్యత తీసుకోవడానికి ప్రజలు ముందుకొచ్చినపుడు మాత్రమే ఇలాంటి సముదాయాలను నిర్మించాలి. ఇళ్ళలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణమే ముఖ్యలక్ష్యం. అలా వీలు కానపుడే సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలి. భూమి లేని పేదలు, స్త్రీ, పురుషుల అంగీకారంతో వారికి ఆమోదయోగ్యమైన చోట ఇలాంటి పారిశుద్ధ్య కేంద్రాలు నిర్మించాలి. ఒక్కో సామాజిక సముదాయ నిర్మాణానికి గరిష్టంగా రూ. 2 లక్షలు మాత్రమే ఖర్చు చేయాలి. వాటి నమునాను జాతీయ పథక మంజూరు కమిటీ ఆమోదించాలి. వాటి ఖర్చును భారతప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం, లబ్ధిదారులు 10 శాతం నిష్పత్తిలో భరించాలి. లబ్ధిదారుల తరపున ఆ మొత్తాన్ని పంచాయతీలు చెల్లించవచ్చు.

**అంగన్‌వాడీ మరుగుదొడ్లు ఒక్కోదానికి ఎంత ఖర్చుచేయాలి?**

అంగన్ వాడీ కేంద్రాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి టిఎస్‌సి పథకంలో భాగంగా కేంద్రం 70శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం నిష్పత్తిలో ఖర్చు భరిస్తాయి.

- అయితే ఒక్కో ప్రాంతాల్లో కేంద్రం ఇచ్చే ప్రోత్సాహకాన్ని రూ. 5,600కు (కొండ రూ. 7 వేలకు) పరిమితం చేశారు. రూ. 8 వేల ఖర్చుయ్యే యూనిట్‌కు, కొండ ప్రాంతాలలో రూ. 10 వేలకు పరిమితం చేశారు.

◆

# పని

భగవంతుడు మానవుడిని పనిచేయుటకే సృష్టించెను
పని మానవుని యొక్క అత్యున్నత విధి
పని లేక మానవుడు లేడు
పని చేయనిదే మానవునికి మనుగడ లేదు
పని చేయక ఏమీ సాధించలేడు
పని చేయకుంటే మానవుడు తృప్తి పొందలేడు
మానవుడు ఆధారపడే అతి ముఖ్యమైన కర్తవ్యం పని
నీవు పేదవాడివైతే పని చెయ్యి
నీవు ధనికుడవైతే పని చెయ్యి
ఓటమి నిన్ను నిస్పృహ పరిచితే పని చెయ్యి
విజయం నీ వెన్ను తడితే పని చెయ్యి
అనుచిత బాధ్యతల భారం నీమీద పడినప్పుడు
నీవు పని చెయ్యి
అర్హతకు తగిన బాధ్యతలు
నీ మీద ఉన్నప్పుడు పని చెయ్యి
తగిన ఫలితం లభించకపోయినా – పని చెయ్యి
తగిన ఫలితం లభించినా– పని చెయ్యి
కలలు కూలిపోతే – పని చెయ్యి
నమ్మకం నశించితే – పని చెయ్యి
భవిష్యత్తు అంధకార బంధురంగా మారితే – పని చెయ్యి
ఆశ నశించితే – పని చెయ్యి
పని ఒత్తిడి నుండి విముక్తి కలిగిస్తుంది
పని అతి శక్తివంతమైన ఉత్సాహకారిణి
పని మంచి అలసత్వ నివారిణి
పని గొప్ప రోగ నివారిణి
నీవు పనిని అశ్రద్ధ చేసినచో
బాధ, భయం, అనుమానం, అప్పులు ఆహ్వానిస్తావు
పని అన్ని సమస్యలకు అతి గొప్ప పరిష్కారం మార్గం
అందుకే పని చెయ్యి, పనిచెయ్యి, పనిచెయ్యి
ఇంకా నిజాయితీగా పనిచెయ్యి.

***– జి. రామేశ్వరరావు,*** *డి.టి.యం.*
*రంగారెడ్డి జిల్లా*



SthanikaBW_July15.indd 9 01/08/15 5:59 PM

# విస్తృతమవుతున్న పంచాయితీరాజ్ సంస్థల పరిధి

**రాజకీయ ఆలోచనలు, భావాలు, భావజాలం రాజకీయం సంస్థలు అనగానే జ్ఞాపకం వచ్చేది - ప్రాచీన గ్రీక్ రాజ్యానికి చెందిన ప్లాటో రచించిన 'రిపబ్లిక్', అరిస్టాటిల్ రాసిన 'పాలిటిక్స్' అనే పుస్తకాలు. అంతే స్థాయిలో ప్రాచీన నాగరికత చరిత్ర కల్గిన భారతదేశంలో కూడా చారిత్రక, పురాణాల ఆధారాలతో కూడిన రాజకీయ ఆలోచనలు, సంస్థలు వున్నాయి. వేల సంవత్సరాలుగా మన దేశ సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ మానవ సంబంధాలతో అత్యంత గాఢంగా పెనవేసుకున్న రెండు సంస్థలు నిరంతరంగా మారిన పరిస్థితులకు అనుకూలంగా మారుతూ పనిచేస్తున్నాయి. అవి :**

1. కుల వ్యవస్థ
2. పంచాయితీరాజ్ వ్యవస్థ

మొదటి సామాజిక వ్యవస్థపై డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్, రామ్‌మనోహర్ లోహియా, డాక్టర్ కంచ ఐలయ్య వంటివారు లోతైన అధ్యయనం చేశారు. అందువల్ల ఆ అంశాన్ని పక్కన పెట్టి, రాజకీయ పరిపాలనా సంస్థ అయిన పంచాయితీరాజ్ వ్యవస్థపైన ఈ వ్యాసంలో చూద్దాం.

రామాయణం, మహాభారతం, పురాణాలు, బౌద్ధ, జైన్ సాహిత్య ఆధారాల ప్రకారం ప్రాచీన భారత గ్రామీణ ప్రాంతాలలో 'పంచ పరమేశ్వరులు' అంటే ఐదుగురు పెద్ద మనుషులు వుండేవారు. భార్యాభర్తలు, అన్నాతమ్ముళ్ళు, తండ్రి కొడుకులు, పొరుగువారు, బంధువుల మధ్యే కాక, ఒక కులానికి మరొక కులానికి మధ్య వచ్చే వివాదాలను పరిష్కరించడంలో పాటు, ఆ గ్రామ సంక్షేమాన్ని చూడడం కూడా వారి బాధ్యత. ఆ నాటి సామాజిక, మానవ సంబంధాలను బట్టి కుల, మత ధర్మాలను కాపాడడం వీరి ప్రధాన కర్తవ్యం.

ఆనాడు వున్న రాజకీయ వ్యవస్థ లక్షణం రాజరికం. రాజుగా ఎవరు పదవుల్లో వుండాలన్నది నిర్ణయించేది- యుద్ధాలలో విజేతలైన వారు. అందువల్ల రాజరిక వ్యవస్థలో పెత్తనం చెలాయించేందుకు ఎన్ని యుద్ధాలు జరిగినా, ఎన్ని రాజ్యాలు మారినా, ఎంతమంది రాజులు వచ్చినా, పోయినా గ్రామాలలో 'పంచాయితీ వ్యవస్థలు బలంగా పనిచేయడమే కాకుండా, ప్రాచీన, మధ్యయుగ, బ్రిటిష్ పరిపాలన అంతమయ్యేవరకు రాజ్యానికి కావలసిన ఆర్థిక వనరులు, యుద్ధానికి కావలసిన సైనికులను సమకూర్చాయి. ఇటువంటి విషయాలను కౌటిల్యుడు 'అర్థశాస్త్రం'లో వివరించాడు.

బ్రిటిష్‌వారు పంచాయితీరాజ్ వ్యవస్థను వ్యాపార, రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నారు. అయితే జాతీయోద్యమకాలంలో మహాత్మాగాంధీ గ్రామ స్వరాజ్యాన్ని భారత ప్రజలకు దగ్గరయ్యేందుకు సాధనంగా ఉపయోగించారు.

పంచాయితీరాజ్ వ్యవస్థకు సంబంధించి మహాత్మాగాంధీ, డాక్టర్ అంబేద్కర్ మధ్య వున్న అభిప్రాయ భేదాల వల్ల రాజ్యాంగ తొలి ముసాయిదాలో పంచాయితీరాజ్ వ్యవస్థను చేర్పించలేదు. రాజ్యాంగం తొలి ముసాయిదాలో పంచాయితీరాజ్ వ్యవస్థను చేర్పించలేదని తెలుసుకున్న గాంధేయ వాదుల వత్తిడి మేరకు ఆదేశ సూత్రాలలో పొందుపర్చారు.

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుండి లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్, బల్వంత్ రాయ్ మెహతా వంటి గాంధేయ వాదులు 'అఖిల భారత పంచాయితీ పరిషత్' వంటి సంస్థలను స్థాపించి పంచాయితీరాజ్ సంస్థలకు రాజ్యాంగ హోదా కల్పించాలని సుదీర్ఘమైన వుద్యమం చేసిన ఫలితంగా జాతీయ, రాష్ట్రాల స్థాయిలలో అనేక కమిటీలను ఏర్పాటు చేసి, ఆ కమిటీలు చేసిన సిఫారసులను క్రోడీకరించి రాజ్యాంగ సవరణకు కావలసిన రాజకీయ వాతావరణం 1988–93 మధ్యలో అనుకూలంగా వుండడం వల్ల 73,74వ రాజ్యాంగ సవరణ జరిగింది. ఈ సవరణల ఫలితంగా దేశంలో మొట్టమొదటి సారిగా ప్రజాస్వామ్య వ్యవస్థలో మౌలికమైన మార్పులు వచ్చాయి.

**పట్టిక - 1**

| పంచాయితీరాజ్ సంస్థలు | సాధారణ | షెడ్యూల్డు కులాలు | షెడ్యూల్డు తెగలు | మొత్తం | మహిళలు |
|---|---|---|---|---|---|
| గ్రామ పంచాయితీలు | 1850334 | 506385 | 321464 | 2678183 | 984273 |
| పంచాయితీ సమితులు | 113684 | 32779 | 11510 | 157973 | 58112 |
| జిల్లా పంచాయితీలు | 11193 | 2699 | 1691 | 15583 | 5763 |
| **మొత్తం** | **19,75,211** | **5,41,863** | **3,34,665** | **28,51,739** | **10,48,148** |

*(ఆధారం: స్టేట్ ఆఫ్ పంచాయత్స్: 2007 -08, వాల్యూం: 3, కేంద్ర పంచాయితీరాజ్ మంత్రిత్వ శాఖ పేజి నం: 33)*



SthanikaBW_July15.indd 10 01/08/15 5:59 PM

## పట్టిక - 2

### వికేంద్రీకృత ప్రణాళికలు

| సంవత్సరం | కార్యక్రమం / కమిటీ | భావాలు/ సిఫారస్‌లు |
|---|---|---|
| 1951-56 (మొదటి ప్రణాళిక) | కమ్యూనిటి డెవలప్‌మెంట్, నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ | జాతీయ రాష్ట్ర, జిల్లా, స్థానిక ప్రణాళికలుగా విభజించడం. |
| 1956-57 (రెండవ ప్రణాళిక) | జిల్లా అభివృద్ధి సమితులు. | ప్రజాస్వామిక వికేంద్రీకరణ ద్వారా ప్రజల భాగస్వామ్యంతో గ్రామ స్థాయి ప్రణాళికలను తయారు చేయడం. |
| 1957 | బల్వంత్‌రాయ్ మోహతా కమిటి | గ్రామ, సమితి (బ్లాక్) జిల్లా పంచాయితీల ఏర్పాటు |
| 1967 | మొదటి పరిపాలనా సంస్కరణల సంఘం | స్థానిక అవసరాలను తీర్చేందుకు వనరులను వికేంద్రీకరించడం. |
| 1969 | ప్రణాళికా సంఘం | వార్షిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక జిల్లా ప్రణాళికలు తయారు చేసేందుకు మార్గదర్శకాలు, పద్దతులు రూపొందించింది. |
| 1978 | ప్రొఫెసర్ దంత్‌వాలా కమిటీ ప్రణాళికల మధ్య వారధిగా | గ్రామ పంచాయితీ, జిల్లా -పంచాయితీ సమితి స్థాయి ప్రణాళికలు తయారు చేయడం. |
| 1983-84 | రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా | జిల్లా ప్రణాళికలను, జిల్లా రుణ ప్రణాళికను తయారు చేయడం. |
| 1984 | హనుమంతరావు కమిటీ | నిధులు, విధులు, సిబ్బందిని వికేంద్రీకరించడం |
| 1985 | జి.వి.కె. రావు కమిటి | గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు జిల్లా పంచాయితీలు, పరిపాలన సంస్థలను ఏర్పాటు చేయడం. |
| 1993 | 74వ రాజ్యాంగ సవరణ | జిల్లా ప్రణాళిక సంఘానికి రాజ్యాంగ బద్ధత. |
| 2006 | బి.రామచంద్రన్ కమిటీ | 11వ పంచవర్ష ప్రణాళికలో ప్రజల ప్రణాళికలకు అవసరమైన కార్యచరణ ప్రణాళిక. |
| 2007 | వి.రామ చంద్రన్ కమిటీ | 1x41x-A రాజ్యాంగ పరిధిలో లేని ప్రాంతాలు, 6వ షెడ్యూలు (ఈశాన్య భారతదేశం)కు అవసరమైన ప్రణాళిక. |
| 2007-12 | 11వ పంచవర్ష ప్రణాళిక | సమీకృత జిల్లా ప్రణాళిక మార్గదర్శకాల ప్రణాళిక పద్ధతులు, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం. |
| 2007 | రెండవ పరిపాలనా సంస్కరణల సంఘం (6వ రిపోర్టు) (స్థానిక సంస్థలు) | -అభివృద్ధి అధికారులు / సంస్థలు జిల్లా ప్రణాళిక సంఘానికి సాంకేతిక సహకారాన్ని అందించాలి.<br>- ప్రణాళిక సంఘం 2006లో ఇచ్చిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించటం. - ప్రజల భాగస్వామ్య,<br>ప్రణాళికలకు పద్దతులను (Metnodology) తయారు చేయడం.<br>జిల్లా ప్రణాళికలను రాష్ట్ర ప్రణాళికలలో అనుసంధానం చేయడం. |
| 2010 | వెనుకబడిన ప్రాంతాల నిధి పై జాతీయ సలహా సమీక్ష సమితి | - జిల్లా ప్రణాళిక సంఘానికి కార్యనిర్వాహక కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం.<br>- సామాజిక, సాంకేతిక నిపుణుల సహకారం-<br>-జిల్లా ప్రణాళికాధికారిని జిల్లా ప్రణాళిక సంఘం కార్యనిర్వహణాధికారిగా నియమించడం |



SthanikaBW_July15.indd 11 01/08/15 5:59 PM

## క్రింది స్థాయి నుండి బలమైన నాయకత్వం

పంచాయితీరాజ్ వ్యవస్థను రాజ్యాంగంలో భాగం చేయడం వల్ల, దేశ వ్యాప్తంగా ఒకే విధమైన మూడు అంచెల పంచాయితీరాజ్ వ్యవస్థ ఏర్పడింది. అందువల్ల ప్రస్తుతం దేశంలో 543 జిల్లా పంచాయితీలు, 6094 పంచాయితీ సమితులు, 233506 గ్రామ పంచాయితీలు వున్నాయి. వీటికి ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన ప్రతినిధుల వివరాలు క్రింది పట్టికలో ఇవ్వటం జరిగింది.

భారతదేశంలోని గ్రామీణ స్థానిక సంస్థలకు సుమారు 30 లక్షల ప్రజా ప్రతినిధులు ప్రత్యక్షంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు సుమారు 10 లక్షల సిబ్బంది స్థానిక సంస్థల్లో పనిచేస్తున్నారు. 30 లక్షల మంది ప్రజాప్రతినిధుల సామాజిక, ఆర్థిక, విద్య విషయాలను పరిశీలించినట్లైతే వీరిలో - నిరక్షరాసుల నుండి పిహెచ్‌డి చేసిన వారి వరకు, నిరుపేద కూలీల నుండి కోటీశ్వరుల వరకు వున్నారు.

73వ రాజ్యాంగం సవరణ జరిగిన తర్వాత నాయకత్వ సామాజిక, ఆర్థిక ప్రణాళికలో మౌలికమైన మార్పు వచ్చింది. 73వ రాజ్యాంగ సవరణకు ముందు భూస్వాములు, పెట్టుబడిదారులు, అగ్రకులాలు, పురుషులు మాత్రమే స్థానిక సంస్థలకు ఎన్నికవుతుండగా, రాజ్యాంగ సవరణ తర్వాత క్రింది కులాల వాళ్ళు, నిరుపేదలు, మహిళలు, ఆదివాసులు, దళితులు, వెనుకబడిన కులాలకు చెందినవారు స్థానిక సంస్థలకు నాయకత్వం వహిస్తున్నారు.

స్థానిక సంస్థలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులకు భిన్నమైన సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన తేడాలు వుండడం వల్ల వీరికి పంచాయితీరాజ్ సంస్థల పట్ల సరైన అవగాహన కల్పించేందుకు శిక్షణను అత్యంత ముఖ్యమైన అంశంగా ప్రభుత్వం గుర్తించింది. ఒక ఉద్యోగిని నియమిస్తే, ఆ ఉద్యోగికి ప్రాథమికమైన శిక్షణ యిచ్చి, ఉద్యోగం చేస్తుండగా మధ్యమధ్యలో కూడా శిక్షణ ఇవ్వటం జరుగుతుంది.

అటువంటప్పుడు 5 సంవత్సరాల పాటు పదవిలో వుంటూ కోట్లాది రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు తయారు చేసి, అమలు చేయడాన్ని పర్యవేక్షించే ప్రజాప్రతినిధికి కూడా శిక్షణ అత్యంత ముఖ్యమైన అవసరంగా కేంద్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి గుర్తించింది. ఇందుకు అనుకూలంగా చర్యలు కూడా తీసుకుంది.

## జాతీయ శక్తి సామర్థ్యాల పెంపు చట్రం

దేశంలో పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు 2004లో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పంచాయితీరాజ్ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది. పంచాయితీరాజ్ ప్రత్యేక మంత్రిత్వ శాఖగా ఏర్పడిననాటి నుండి కార్యక్రమాలు చేపట్టింది. అందులో భాగంగా 2004 జూన్ నుంచి డిశంబర్ వరకు రాష్ట్ర పంచాయితీరాజ్ మంత్రులతో అనేక రాష్ట్రాలలో 7 సమావేశాలు నిర్వహించింది.

7వ సమావేశాన్ని రాజస్థాన్ రాష్ట్ర రాజధాని జైపూర్‌లో పంచాయితీరాజ్ సంస్థల శక్తి సామర్థ్యాల నిర్మాణం, శిక్షణ అనే అంశంపై నిర్వహించింది. ఈ సమావేశంలో జరిగిన చర్చలు, సలహాలు, సూచనలకు మేరకు భారత ప్రభుత్వ పంచాయితీరాజ్ శాఖ జాతీయ శక్తి సామర్థ్యాల నిర్మాణ చట్రాన్ని రూపొందించింది. (National Capacity Building Framwork)

- ★ ఈ చట్రం(Frame work) ముఖ్య ఉద్దేశ్యం స్థానిక సంస్థలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు తమ బాధ్యతలు నిర్వహించేందుకు అవసరమైన పరిజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని, పెంపొందించి, వారి ఆలోచన విధానంలో మార్పు తెచ్చి అభివృద్ధి కార్యక్రమాల అమలుకు అవసరమైన శక్తియుక్తులు రూపొందించడం.
- ★ స్థానిక సంస్థలకు బదలాయించిన విధులు నిర్వహించే సిబ్బందిని సాంకేతిక సలహాదార్లుగా, శిక్షకులుగా, ప్రజలతో మమేకమై పనిచేసే విధంగా తయారుచేయడం.
- ★ గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేదలు తమ అవసరాలను తీర్చుకునేందుకు గాను భాగస్వామ్య ప్రణాళికలు తయారు చేయడం, అమలుచేయడం, పర్యవేక్షించడం, సమాచార హక్కు వుపయోగించుకోవడం, సామాజిక తని చేసేందుకు వేదికైన 'గ్రామసభ'ను సమర్థవంతంగా నిర్వహించడం.
- ★. పంచాయితీ రాజ్ సంస్థలపై ప్రచార సాధనాలు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, రాజకీయ పార్టీలు కార్యకర్తలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళా స్వయం సహాయక సంఘాలు డాక్టర్లు, ఇంజనీర్లు, న్యాయవాదుల వంటి వారికి సరైన అవగాహన కల్పించడం.

పంచాయితీరాజ్ సంస్థల ప్రతినిధులకు శక్తి సామర్థ్యాలు పెంపొందించేందుకు తయారు చేయబడిన జాతీయ శక్తి సామర్థాల నిర్మాణ చట్రాన్ని అమలు చేసేందుకు కేంద్ర పంచాయితీ శాఖ రెండు కార్యక్రమాలను చేపట్టింది.

- ★ వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధి నిధి (Back ward Regions Grant Fund) (BRGF)
- ★ జాతీయ గ్రామస్వరాజ్ ప్రణాళిక (Rashtriya Grama Swaraj Yobana) (RGSY)

ప్రస్తుతం దేశంలో స్థానిక సంస్థల ప్రతినిధులకు పై రెండు కార్యక్రమాలతోపాటు ప్రపంచబ్యాంక్, ఐక్యరాజ్యసమితి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ (DFID) వంటి సంస్థలు కూడా సహాయ సహకారాలను అందిస్తున్నాయి.

ప్రత్యేకించి మహిళా ప్రతినిధులకు శిక్షణ ఇచ్చేందుకు గాను భారత్ - నార్వే దేశాల మధ్య సెప్టెంబర్ 2010లో ఆనాటి కేంద్ర గ్రామీణాభివృద్ధి పంచాయితీరాజ్ శాఖమంత్రి డాక్టర్. సి.పి.జోషి నాయకత్వంలో వెళ్ళిన బృందం ఒప్పందాలపై సంతకాలు చేసింది. ఈ బృందంలో సభ్యులుగా ఈ వ్యాస రచయిత నార్వేలో 'భారతదేశంలో స్థానిక పాలన' అనే అంశంపై ఉపన్యాసం చేశారు.

## ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికలు

దేశ విస్తీర్ణం చాలా విశాలంగా ఉండటం, భిన్న జాతులు, సంస్కృతులు, కులాలు, మతాలు, ప్రాంతాలు, తెగలు, భాషలు ఉండటంతో వనరుల లభ్యత, పంపిణీలో అసమానతలు వున్నందున అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు అవసరం అయ్యాయి. దేశానికి స్వాతంత్ర్యం రాక పూర్వమే 1939లో సుప్రసిద్ధ ఇంజనీర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య రాసిన 'జిల్లాభివృద్ధి ప్రణాళిక - ఆర్థిక ప్రగతి'లో మొట్టమొదటసారిగా వికేంద్రీకృత ప్రణాళిక పద్ధతిపై చర్చ జరిగింది.



SthanikaBW_July15.indd 12 01/08/15 5:59 PM

## పట్టిక – 3

### గత ఆర్థిక సంఘాలు – పంచాయితీరాజ్ సంస్థల కేటాయింపులు

| ఆర్థిక సంఘాలు | పంచాయితీలకు కేటాయింపు | ఉపయోగించిన నిధులు | ఉపయోగించిన నిధులు |
|---|---|---|---|
| 10వ ఆర్థిక సంఘం (1995–2000) | రూ. 4380.93 కోట్లు | రూ. 3576.35 (66.46%) | రూ. 804.58 (33.54%) |
| 11వ ఆర్థిక సంఘం (2000–05) | రూ. 8000 కోట్లు | రూ. 6601.85 (82.52%) | రూ.1398.15 (17.48%) |
| 12వ ఆర్థిక సంఘం (2005–09) | రూ. 18000 కోట్లు | రూ. 16664.77 (92.58%) | రూ.1335.23 (7.43%) |

*(ఆధారం : Thirteenth Finance Commission 2010 – 2015 Volume 1 : Report. Table 10.1, Page. 151)*

1917లో సోవియట్ యూనియన్‌లో సామ్యవాద విప్లవం విజయవంతమై ప్రణాళికా బద్ధంగా అతికొద్ది కాలంలోనే సాధించిన ప్రగతికి ముగ్ధుడైన దేశ తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలను రూపొందించేందుకు కేంద్రీకృత ప్రణాళిక సంఘాన్ని ఏర్పాటు చేశారు. 1959ల దశకం నుండి దేశంలో ప్రణాళికా ఆర్థికవ్యవస్థ నడుస్తుంది. దేశంలో ప్రణాళికలు మొదలైన నాటి నుండి కేంద్రీకృత ప్రణాళిక కోసం అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. వీటిలో కొన్నింటిని పట్టిక-3 లో వివరించాను.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి ఇప్పటి వరకు వికేంద్రీకృత ప్రణాళికల కోసం ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, అతికొద్ది రాష్ట్రాలలో మాత్రమే ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికలు తయారవుతున్నాయి. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి వచ్చిన తరువాత 250 జిల్లాల్లో జిల్లా ప్రణాళికల సంఘాలు ఏర్పడ్డాయి. వీటికి ఇంకా అవసరమైనంత స్థాయిలో శక్తి సామర్థ్యాలను పెంపొందించ వలసిన అవసరం వుంది. రాజ్యాంగ బద్ధమైన వికేంద్రీకృత ప్రణాళికల తయారీకి భారత ప్రభుత్వంతో పాటు ఐక్యరాజ సమితి అంతర్జాతీయ బాలబాలికల అత్యవసర నిధితో పాటు అనేక సంస్థలు పని చేస్తున్నాయి.

## 13వ ఆర్థిక సంఘం

కేంద్ర రాష్ట్ర ఆర్థిక సంబంధాలకు సంబంధించి ఆదాయ పంపిణీ, సమీక్ష, సిఫారసులు చేసేందుకు భారత రాజ్యాంగంలోని 280వ అధికరణ ప్రకారం విజయ్ కేల్కర్ అధ్యక్షతన నవంబర్ 13వ తేదీ 2007వ సంవత్సరంలో 13వ ఆర్థిక సంఘాన్ని నియమించారు.

13వ ఆర్థిక సంఘం తన నివేదికను సర్పించడానికి ముందు విస్తృతంగా సంప్రదింపులు, వర్క్‌షాప్‌లు, సెమినార్లు, సమావేశాలు, క్షేత్రపర్యటనలు, అధ్యయనాలు, వర్కింగ్ గ్రూపులు, టాస్క్‌ఫోర్స్‌లు యిచ్చిన సమాచారం ఆధారంగా నివేదికను తయారు చేసి, భారత్ ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక అనేక అంశాలను చర్చించింది. వీటిలో ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర, స్థానిక సంస్థల ఆర్థిక సంబంధాలు ముఖ్యమైనవి.

73, 74వ రాజ్యాంగ సవరణ జరిగిన తరువాత మొట్టమొదటగా నియమించబడినది 10వ ఆర్థిక సంఘం. ఈ సంఘం 1995 –2000 సంవత్సరాలను గాను (5 సంవత్సరాలకు) రూ. 438.93 కోట్లు కేటాయించింది. అయితే, ఇందులో 66.46% అంటే 3576.35 కోట్లు మాత్రమే ఉపయోగించుకొనగా, 33.54% నిధులు (804.58 కోట్లు) పంచాయితీరాజ్ సంస్థలు ఉపయోగించుకోలేకపోయాయి.

అలాగే 11వ ఆర్థిక సంఘం (2000–05) 8000 కోట్లు కేటాయించగా, 82.52% (6601.8 కోట్లు) వినియోగించుకొనగా, 17.48% (1398.15) వినియోగించుకోలేదు. 12వ ఆర్థిక సంఘం (2005–09) 18000 కోట్లు కేటాయించగా, 92.58% (16664.77) వుపయోగించుకుంది.

అంటే, 7.42% (1335.23) కోట్లను ఉపయోగించుకోలేదు. గతంలోని ఆర్థిక సంఘాలు కేటాయించిన నిధులతో పోల్చినప్పుడు 12వ ఆర్థిక సంఘం నిధులను వుపయోగించుకోవడంలో మెరుగ్గా వున్నప్పటికీ, 100% నిధులను ఉపయోగించుకోలేక పోయింది.

13వ ఆర్థిక సంఘానికి దేశ వ్యాప్తంగా పంచాయితీరాజ్ సంస్థల నుంచి కేంద్రనిధిని పెంచమని వచ్చిన వత్తిడి, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ పంచాయితీలకు ఇచ్చే గ్రాంట్‌ను పెంచవలసిన అవసరంవుందని చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొని 2010–11 ఆర్థిక సంవత్సరంలో రూ. 8182 కోట్లు, 2011–12లో రూ. 12724 కోట్లు, 2012–13లో రూ. 18653 కోట్లు, 2013–14లో రూ. 22004 కోట్లు, 2014–15 ఆర్థిక సంవత్సరంలో రూ. 25955 కోట్లు కేటాయించింది. అంటే, 2010 నుండి 2015 వరకు 13వ ఆర్థిక సంఘం ద్వారా కేంద్ర ప్రభుత్వ పన్నుల నుండి స్థానిక సంస్థలకు మొత్తం రూ. 87,519 కోట్లు లభిస్తుంది.

13వ ఆర్థిక సంఘం కేటాయింపులను ప్రతి ఆర్థిక సంవత్సరం జులై, జనవరి 1వ తేదీలలో గతంలో తీసుకున్న దానికి యుటిలైజేషన్ సర్టిఫికెట్ (Utilization Certvicate) ను అందజేసి రెండవదఫా నిధిని పొందవచ్చు.

13వ ఆర్థిక సంఘం యిచ్చే నిధి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలనిధి, రాష్ట్ర స్థాయి ఆర్థిక సంఘనిధి, స్థానిక సంస్థలు పన్నుల రూపంలో సమకూర్చుకున్న ఆర్థిక వనరులకు అదనంగా వస్తుంది.



SthanikaBW_July15.indd 13 01/08/15 5:59 PM

## రెండవ పరిపాలనా సంస్కరణల సంఘం–పంచాయితీరాజ్ వ్యవస్థ

దేశంలో మారుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులకు ఆధారంగా పరిపాలనలో సంస్కరణలు తీసుకు వచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం 1969లో మొదటి పరిపాలన సంస్కరణల సంఘాన్ని ఏర్పాటు చేయగా, రెండవ పరిపాలనా సంస్కరణల సంఘాన్ని 20 సంవత్సరంలో ఏర్పాటు చేసింది.

దేశవ్యాప్తంగా పంచాయితీరాజ్ సంస్థలకు సంబంధించి సమాచారాన్ని స్వీకరించిన పరిపాలన సంస్కరణల సంఘం అనేక సిఫారసులు చేసింది. అందులో ముఖ్యమైనవి.

- ★ ప్రిన్సిపాల్ ఆఫ్ సబ్సిడియారిటీ (Principle of subsidiaity) కి కార్యరూపమిచ్చేందుకు 243(G) నిబంధనను సవరించడం.
- ★ స్థానిక సంస్థలకు బలం చేకూరేందుకు అన్ని రాష్ట్రాలలో స్థానిక సంస్థల సభ్యులు ఎన్నుకున్న సభ్యులతో రాష్ట్ర శాసనమండళ్లను ఏర్పాటు చేసేందుకు పార్లమెంట్ చట్టం చేయడం.
- ★ స్థానిక సంస్థల నిర్మాణానికి సంబంధించి 243(B) (1) సవరించడంతో పాటు స్థానిక సంస్థలల్లో పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు 'సభ్యులు'గా వుండకూడదు.
- ★ గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ప్రాతినిధ్యంతో ప్రతి జిల్లాలో 'జిల్లా మండలి' (District Courel) ని ఏర్పాటు చేయాలి.
- ★ డీలిమిటేషన్, రిజర్వేషన్లకు సంబంధించిన బాధ్యతలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి వదిలివేయాలి.
- ★ రిజర్వేషన్లను 10 సంత్సరాల పాటు గాని లేక లిస్ట్ పద్ధతి (List System) ద్వారా ఎన్నుకోబడిన బహుళ సభ్యుల నియోజక వర్గాలను ఏర్పాటు చేయడం.
- ★ ఎన్నికలు జరిగిన మూడు నెలలోపే జిల్లా ప్రణాళిక సంఘాన్ని ఏర్పాటు చేయాలి. జిల్లా ప్రణాళిక సంఘానికి కార్యాలయాన్ని ఏర్పాటు చేసి జిల్లా ప్రణాళిక అధికారిని పూర్తి స్థాయి అధికారిగా నియమించాలి.
- ★ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా క్యాలెండర్‌ను తయారుచేసి, ఆ తేదీల ప్రకారం అన్ని స్థాయిల్లో స్థానిక సంస్థలు పై స్థాయి సంస్థలకు తమ ప్రణాళికలు చేరే విధంగా చూడాలి.
- ★ రాష్ట్ర ప్రణాళిక సంఘం జిల్లా ప్రణాళికలను సంఘటితం చేసి, రాష్ట్ర ప్రణాళికను తయారు చేయాలి. ఈ విధానమంతా జరిగేందుకు జాతీయ ప్రణాళిక సంఘం చొరవ తీసుకోవాలి.
- ★ జవాబుదారీతనం, పారదర్శకత వుండేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయిలో ఆడిట్ కమిటీలను ఏర్పాటు చేయాలి. ఈ కమిటీకి అన్ని శాఖల నుండి సమాచారాన్ని కోరే స్వాతంత్రం, సాంకేతిక నిపుణులకు అర్థమైయ్యే విధంగా చేయడం, ప్రజలకు జవాబు దారీగా వుండడం వంటి బాధ్యతలు ఉంటాయి.
- ★ స్థానిక సంస్థల చట్టాలలో 'అంబుడ్స్‌మాన్' (Ombudsman) ను అంతర్భాగం చేస్తూ రాష్ట్ర స్థాయి చట్టాలను సవరించాలి.
- ★. ప్రజలకు సేవలందించడంలో వున్న నియమనిబంధనలను సులభతరం చేసే విధంగా, జవాబుదారీతనం, పారదర్శకత పెంపొందే విధంగా స్థానికసంస్థలు సమాచార సాంకేతిక విజ్ఞానాన్ని వుపయోగించాలి.

అధికార వికేంద్రీకరణ, వార్డు సభ, స్థానిక సంస్థల్లో సిబ్బంది నియామకం, పంచాయితీరాజ్ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం మధ్య సంబంధాలు, విధులు బదలాయింపునకు సంబంధించిన యాక్టివిటి మ్యాపింగ్ (Activity Mapping), వనరుల సమీకరణ, నిధుల బదలాయింపు, స్థానిక సంస్థలకు రుణ సదుపాయం, గ్రామీణాభివృద్ధి, 5వ షెడ్యూలులో స్థానిక సంస్థలు తదితర అంశాలకు సంబంధించి రెండవ పరిపాలనా సంఘం విలువైన, లోతైన సూచనలు చేసింది.

## స్థానిక సంస్థల భవిష్యత్

11వ పంచవర్ష ప్రణాళిక, రెండవ పరిపాలనా సంస్కరణల సంఘం సిఫారసుల వెలుగులో కేంద్ర పంచాయితీరాజ్ మంత్రిత్వశాఖ పంచాయితీరాజ్ సంస్థల భవిష్యత్ అఖిల భారత్ దృక్పథం (2011-16) (Road map for the Panchayathi Raj) (2011-16 Aw AuIndia Perspective) ను రూపొందించింది. ఇందులో పంచాయితీరాజ్ సంస్థల చరిత్రను విశ్లేషిస్తూ వర్తమానంలో ఏలా బలోపేతం చేయాలో వివరించారు.

ఇందులో ప్రధానంగా పంచాయితీరాజ్ వ్యవస్థ ప్రజాసామ్య బద్ధంగా పని చేసే విధంగా బలోపేతం చేయడం స్థానిక సంస్థల నిధులు, విధులు, సిబ్బంది, శక్తిసామర్థ్యాల పెంపుదల, వికేంద్రీకృత ప్రణాళిక తదితర అంశాలను చర్చించారు.

## జాతీయ పంచాయితీరాజ్ సంస్థ

(National Institute of Panchayathi Raj) జాతీయ స్థాయిలో స్థానిక సంస్థల శక్తి సామర్థ్యాలను పెంపొందించేందుకుగాను ఒక సంస్థను ఏర్పాటు చేసేందుకు పూర్తి వివరాలతో కూడిన నివేదికను ఇటీవల యు,యన్, టి.సి కో - ఆర్డినేటర్ సంజీవి శర్మ Decwatch @ google groups. com "À Centre of Excellence on Local Governance. Detailed Final Report, October లో ఈ మెయిల్ ద్వారా సభ్యులకు పంపించారు.

ఈ విధంగా పంచాయితీరాజ్ వ్యవస్థ భవిష్యత్ విస్తృతమవుతూనే వుంది.

**– డాక్టర్ ఇ.వెంకటేశు,** *అసిస్టెంట్ ప్రొఫెసర్, (రిటైర్డ్)*
*జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (NIRD)*



SthanikaBW_July15.indd 14 01/08/15 5:59 PM

# పెరుగుతున్న గ్రామీణ జనాభా

**రాష్ట్రంలో గ్రామీణ జనాభాయే అధికంగా ఉందని సామాజిక, ఆర్థిక, కుల గణన-2011 తేల్చింది. రాష్ట్రలో మొత్తం 57,06,101 గ్రామీణ కుటుంబాలుండగా, ఇందులో సుమారు 25.35 లక్షల కుటుంబాలు ఆర్థికంగా వెనకబడి ఉన్నాయి. 1.11 లక్షల కుటుంబాలు ఒకే గది ఉన్న కచ్చా గృహాల్లో జీవిస్తున్నాయి. శారీరక శ్రమపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు సుమారు 13,04,599 (23%) ఉన్నాయి. ఆర్థికంగా వెనకబాటుతనం లేని కుటుంబాలు 3.54 లక్షలు (13.98%) ఉన్నాయి. ట్రాక్టర్ లాంటి యాంత్రిక పనిముట్లు ఉన్న కుటుంబాలు 3.02% ఉన్నాయి.**

ఒక బోరు బావి, పంపుసెట్లు, డీజిల్ జనరేటర్లు లాంటి యంత్రాలున్న కుటుంబాలు 12.90% వరకూ ఉన్నాయి. రూ. 50 వేల కంటే ఎక్కువ రుణపరిమితి ఉన్న క్రెడిట్‌కార్డుదారులు 1.59% వరకు ఉన్నారు. రాష్ట్రంలోని 71 పట్టణాల్లో 26,00,645 కుటుంబాలు (31.31%) నివసిస్తున్నాయి.

**ఎస్సీల ఆదాయ వనరులు(గ్రామీణ)**

| | |
|---|---|
| వ్యవసాయం | 2,02,398(3.55%) |
| దినసరికూలీలు | 6,38,175 (11.18%) |
| ఇండ్లల్లో పని | 20,565 (0.36%) |
| చెత్త ఏరుకోవడం | 1,663 (0.03%) |
| వ్యవసాయేతర | 18,401 (0.32%) |
| భిక్షాటన | 2,160 (0.04%) |
| ఇతరాలు | 1,42,603 (2.50%) |

**ఎస్టీల ఆదాయ వనరులు (గ్రామీణ)**

| | |
|---|---|
| వ్యవసాయం | 2,47,609 (4.34%) |
| దినసరి కూలీలు | 3,29,756 (5.78%) |
| ఇండ్లల్లో పని | 9,749 (0.17%) |
| చెత్త ఏరుకోవడం | 1,205 (0.02%) |
| వ్యవసాయేతర | 14,946 (0.26%) |
| భిక్షాటన | 785 (0.01%) |
| ఇతరాలు | 76,404 (1.34%) |

**అక్షరాస్యత (గ్రామీణ)**

| | |
|---|---|
| మొత్తం అక్షరాస్యులు | 2,36,30,222 |
| నిరక్షరాస్యులు | 95,50,430 (40.42%) |
| ప్రాథమిక విద్య కంటే తక్కువ | 25,27,805 (10.70%) |
| ప్రాథమిక విద్య | 34,62,151 (14.65%) |
| మాధ్యమిక | 30,37,576(12.85%) |
| సెకండరీ | 24,94,192 (10.56%) |
| ఉన్నత | 14,30,613 (6.05%) |
| గ్రాడ్యుయేషన్ | 9,96,146 (4.22%) |
| ఇతరాలు | 1,28,213 (0.54%) |

**సామాజిక స్థాయి (గ్రామీణ)**

| | |
|---|---|
| మొత్తం కుటుంబాలు | 57,06,101 |
| వెనకబాటుతో ఉన్నవి | 25,35,522 |
| వెనకబడిన ఎస్సీ,ఎస్టీలు | 9,31,090 (16.32%) |
| దినసరి కూలీలు | 13,04,599 (22.86%) |
| ఒక్క గదితో ఉన్న ఇండ్లు | 1,11,432 (1.95%) |
| ఇంటికి పెద్దదిక్కు లేని | 2,67,503 (4.69%) |
| మాతృస్వామ్య కుటుంబాలు | 2,90,546 (5.09%) |
| వెనకబాటులేని కుటుంబాలు | 3,54,478 (13.98%) |

**రాష్ట్ర, సామాజిక, ఆర్థిక, కుల గణన-2011 వివరాలు**

**గ్రామీణ ప్రాంత వివరాలు**

| | |
|---|---|
| మొత్తం ప్రాంత వివరాలు | 57,06,101 |
| ఎస్సీ కుటుంబాలు | 10,26,439(17.99%) |
| ఎస్టీ కుటుంబాలు | 6,81,169 (11.94%) |
| ఇతరులు | 39,96,561(70.04%) |
| కులం చెప్పనివారు | 1587 (0.03%) |

**ఆదాయ వనరులు (గ్రామీణ)**

| | |
|---|---|
| వ్యవసాయం ద్వారా | 14,94,378 (26.19%) |
| దినసరి కూలీలు | 28,29,348 (49.58%) |
| ఇండ్లల్లో పని చేయడం | 1,44,001(2.52%) |
| చెత్త ఏరుకోవడం | 12,247 (0.21%) |
| వ్యవసాయేతర | 1,50,622 (2.64%) |
| భిక్షాటన | 11,273 (0.20%) |
| ఇతరాలు | 10,61,461 (18.60%) |



SthanikaBW_July15.indd 15 01/08/15 5:59 PM

| ఆదాయస్థాయి (నెలసరి) రూపాయల్లో | | | | | |
|---|---|---|---|---|---|
| ఎస్సీ (గ్రామీణ) | | ఎస్టీ (గ్రామీణ) | | ఎస్సీ, ఎస్టీయేతర | |
| 5,000 కంటే తక్కువ | 8,47,417 (14.85%) | 5,000 కంటే తక్కువ | 5,54,237 (9.71%) | 5,000 లోపు | 29,01,326 (51%) |
| 10,000లోపు | 1,37,977(2.42%) | 10 వేల లోపు | 98,119 (1.72%) | 10 వేల లోపు | 8,35,104 (15%) |
| 10 వేల పైన | 40,547 (0.71%) | 10 వేల పైన | 28,044 (0.49%) | 10 వేల పైన | 2,60,271 (5%) |

గ్రామీణ ప్రాంతాల్లో అక్షర జ్ఞానం లేనివారు 40.42% ఉన్నట్లు తేలింది. మొత్తం గ్రామీణ కుటుంబాల్లో ఉద్యోగాలపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు 4,35,712 (7.64%) ఉన్నాయి. ఇందులో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్న కుటుంబాలు 1,55,904 (2.73%), ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగం చేస్తున్నవారు 1,14,207 (2%), ప్రైవేటు ఉద్యోగ కుటుంబాలు 1,68,511 (2.95%) ఉన్నాయి.

◆

# జాతీయ వృత్తినైపుణ్యవృద్ధి కేంద్రం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

**ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ, వృత్తినైపుణ్యం పెంచేందుకుగాను కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా జాతీయస్థాయిలో ఒక సమగ్ర విధానాన్ని ప్రకటించింది. కొత్తగా రూపొందించిన జాతీయ వృత్తినైపుణ్య అభివృద్ధి పారిశ్రామిక ప్రోత్సాహక విధానం 2015కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. సంస్థాగతంగా పటిష్టమైన విధివిధానాలతో ఈ నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్‌ను ఏర్పాటు చేయనున్నారు.**

వృత్తినైపుణ్యం పెంపుతోపాటే దేశంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను మరింత ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సృజనాత్మకధోరణులతో ముందుకు వచ్చేవారికి మరిన్ని అవకాశాలను కల్పించాలని నిర్ణయించారు. దీనివల్ల దేశంలో ప్రజలందరి జీవనోపాధి మరింత మెరుగుపడుతుందని అధికారిక ప్రకటన వివరించింది.

ఈ కొత్త పాలసీలో మహిళలకు మరింత ప్రోత్సాహం ఇవ్వాలని నిర్ణయించారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న వృత్తినైపుణ్యం అభివృద్ధి ప్రాధికార సంస్థ శాశ్వత ప్రాతిపదికన ఉంటుందని కేబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం దేశంలోని 50 మిలియన్ల అభ్యర్థులకు శిక్షణ ఇవ్వాలని, 15వ పంచవర్ష ప్రణాళిక ముగిసే లోపు లక్ష్యాలు చేరుకోవాలని నిర్ణయించింది.

2014 లోక్‌సభ ఎన్నికలకు ముందే కేంద్ర ప్రభుత్వం యువతలో వృత్తినైపుణ్యం పెంచేందుకు అవసరమైన లక్ష్యాలను నిర్ణయించింది. ఆర్థికశాఖ ఈ కేంద్ర ఏజెన్సీ ఏర్పాటుకు ముందు కొంత వ్యతిరేకించింది.

ఇప్పటికే ఆయా మంత్రిత్వశాఖల పరిధిలో వృత్తినైపుణ్యం పెంపుదలకోసం రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతూ చర్యలు తీసుకుంటున్నందున కొత్తగా ఏజెన్సీ ఏర్పాటు దేనికని ప్రశ్నించింది. మానవ వనరుల మంత్రిత్వశాఖ, కార్మికశాఖలు సంయుక్తంగా వృత్తినైపుణ్యావృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని ఈ దశలో మరో ఏజెన్సీ ఎందుకని ఆర్థికశాఖ ప్రశ్నించింది.

ఆర్థిక శాఖ ఖర్చుల కమిటీ ముందు తన వాదనను మరింతగా సమర్థించుకుంది. అయితే ప్రణాళికా సంఘం మాత్రం ఈ ఏజెన్సీ ఏర్పాటును పూర్తిగా సమర్థించింది. అన్ని మంత్రిత్వ శాఖల కార్యక్రమాలను ఈ ఏజెన్సీ పర్యవేక్షిస్తుందని, సమన్వయంతో కూడిన కార్యాచరణ అమలు అవసరమని వివరించింది. అంతేకాకుండా రాష్ట్రస్థాయి వృత్తినైపుణ్య కేంద్రాలు కూడా అవసరమని తేల్చిచెప్పింది.

ఇందుకు అవసరమైన వ్యూహాలు, ఆర్థిక వనరులు, పరిపాలనా విధులను విడుదల చేస్తామని ప్రకటించింది. వృత్తినైపుణ్యం తర్ఫీదు కోసం అత్యున్నతస్థాయి ప్రమాణాలు ఆచరించాల్సి ఉందని ప్రణాళికా సంఘం సమర్థించింది. మొత్తం మీద కేంద్ర కేబినెట్ జాతీయస్థాయి ఏజెన్సీ ఏర్పాటుకు అంగీకారం తెలిపింది.

◆



SthanikaBW_July15.indd 16 01/08/15 5:59 PM

# మూడేండ్లలో ప్రతి ఇంటికీ ఇంటర్నెట్




**మరో మూడేండ్లలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఐటీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ కె.టి. రామారావు చెప్పారు. వాటర్‌గ్రిడ్ పైప్‌లైన్‌తోపాటే ఫైబర్ ఆప్టిక్ కేబుల్‌ను ఇంటింటికీ వేసి ఇంటర్నెట్ అందిస్తామన్నారు.**

కేంద్ర ప్రభుత్వ డిజిటల్ ఇండియా, డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమాలను తమ ప్రభుత్వం సైతం పెద్దఎత్తున చేపట్టబోతున్నదన్నారు. డిజిటల్ క్యాంపెయిన్ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే తరహాలో ఆలోచిస్తుండటం సంతోషకరమన్నారు.

హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో సెప్టెంబర్ 18 నుంచి 21 వరకు నిర్వహించనున్న ఇండియన్ గాడ్జెట్ ఎక్స్‌పో-2015 సన్నాహక కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్ హోటల్‌లో నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కేటీఆర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, డిజిటల్ ఇండియా కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, దేశం నుంచి గూగుల్ వంటి సంస్థలు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారని, ఇన్నోవేషన్ వైపు భారత యువత దృష్టి సారించాలని సవాల్ విసిరారని చెప్పారు. తమ ప్రభుత్వం ఆ దిశంగా ప్రయత్నం ప్రారంభించదని, ఈ నెలలో టీ హబ్‌ను ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఈ-గవర్నెన్స్ శకంనుంచి మొబైల్ గవర్నెన్స్ శకానికి మారుతున్న విషయాన్ని తమ వార్షిక రిపోర్టులో చెప్పామని గుర్తుచేశారు. మీ-సేవలో భాగంగా ఈ వారంలో మూడు మొబైల్ యాప్స్ ప్రారంభించబోతున్నామన్నారు. సైబర్ సెక్యూరిటీపై ఒక సంస్థతో ఎంఓయూ కుదుర్చుకోబోతున్నామని వెల్లడించారు.

## ప్రతి ప్రభుత్వ విభాగం డిజిటైజేషన్

డిజిటల్ తెలంగాణలో భాగంగా రాష్ట్రంలోని ప్రతివ్యక్తికీ సంబంధించి అన్ని రకాల సమాచారాన్ని ఆయా విభాగాల వారీగా డిజిటైజేషన్ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించినట్లు కేటీఆర్ చెప్పారు. మీ సేవలో భాగంగా ప్రస్తుతానికి దేవాదాయ, సాంఘిక సంక్షేమం, వ్యవసాయశాఖలకు సంబంధించి మొబైల్ యాప్స్‌ను ఈ నెల 7 లేదా 8 వరకు అందుబాటులోకి తెచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.

హరితహారానికి ప్రత్యేక యాప్ రూపొందించే ఆలోచన ఉన్నట్లు వెల్లడించారు. అన్ని ప్రభుత్వ విభాగాలను ఐటీకి అనుసంధానం చేసి వీలైనంత ఎక్కువగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తేవాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. అధునాతన వ్యవసాయసాగు పద్ధతులు ఎట్లా ఉండబోతున్నాయన్న అంశాలన్నీ ఒక చోటికి తెస్తూ ఫ్యాబ్లెట్‌ను అందుబాటులోకి తేనున్నామన్నారు. ఇక్రిశాట్‌లోని ఇద్దరు శాస్త్రవేత్తలు దీనికి కృషిచేస్తున్నారని చెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా లాస్‌వెగాస్‌లో నిర్వహించే కన్స్యూమర్ ఎలక్ట్రానిక్ షో, స్పెయిన్‌లోని బార్సిలోనాలో నిర్వహించే మొబైల్ వరల్డ్ కాంగ్రెస్, జర్మనీలో నిర్వహించే ఐఫా తరహాలో ఆసియా స్థాయిలో నిర్వహిస్తున్న ఇండియా గ్యాడ్జెట్ ఎక్స్‌పోకు హైదరాబాద్ వేదికగా నిలవనుందని అన్నారు. దీనిలో ప్రపంచవ్యాప్తంగా ఉండే అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను ప్రదర్శించేందుకు, నాలుగు రోజుల పాటు గాడ్జెట్‌గురూ అవార్డులు ప్రధానం చేసేందుకు, పలు సెమినార్లు నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో లక్షకు పైగా ప్రజలు పాల్గొంటారని తెలిపారు. ప్రపంచం నలుమూలలనుంచి వచ్చే అంతర్జాతీయ కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడానికి ఎక్స్‌పోను ఉపయోగించుకుంటామన్నారు. హైదరాబాద్ గురించి బయటికి వెళ్లి ప్రచారం చేయడంకంటే, ఇక్కడికి వచ్చిన ప్రతినిధులకు ఈ నగరాన్ని చూపి పెట్టుబడులు పెట్టే అవకాశాలను వారికి వివరిస్తామని తెలిపారు. ఇండియా గాడ్జెట్స్ ఎక్స్‌పోకు హైదరాబాద్ శాశ్వత వేదిక కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఐటీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్‌రంజన్, టెక్నాలజీ నిపుణుడు రాజీవ్‌మక్నీ, హైదరాబాద్ ఫర్ ఇన్నోవేషన్ కో-ఫౌండర్ జేఏ చౌదరి పాల్గొన్నారు.



SthanikaCol_July15.indd 9 01/08/15 6:07 PM

# ప్రాణ చికిత్స – ప్రాచీన శాస్త్రీయ వైద్య విధానం

## ప్రాణచికిత్స అంటే ఏమిటి?

ప్రాణచికిత్స విధానంలో చైతన్యశక్తి లేక ప్రాణశక్తిని చికిత్సకుడు (హీలర్) తన ద్వారా రోగికి ప్రసారం చేస్తాడు. దీనిలో భౌతికపరమైన స్పర్శ ఉండదు. చికిత్సకుడు రోగిని తాకవలసిన అవసరం లేదు. ఎందుకనగా చికిత్సకుడు రోగి భౌతిక శరీరం మీద కాకుండా శరీరాన్ని ఆవరించిన ప్రాణమయ శరీరమైన జీవపదార్థం మీద చికిత్స జరుపుతూ ఉంటాడు.


## ప్రాణమయ శరీరం అంటే ఏమిటి?


ఇది కంటికి కనపడని జీవశక్తితో కూడిన శరీరం. ఇది భౌతిక శరీరంలోకి చొచ్చుకుపోయి వుంటుంది. వ్యాధులు భౌతికశరీరంలో ప్రవేశింపక ముందు ప్రాణమయ శరీరంలో ప్రవేశిస్తాయి. ఆలోచనలు, ఉద్రేకాలు ప్రాణమయ శరీరంపై ప్రభావం చూపుతాయి. శారీరక, మానసిక వ్యాధులను ప్రాణచికిత్స ద్వారా నిర్మూలించవచ్చును.

## మాస్టర్ చోవా కోక్ సూయి సూపర్ బ్రెయిన్ యోగ పద్ధతి



1. తూర్పుకు తిరగండి, ముసలివారు ఉత్తరానికి తిరగండి
2. నాలుకను అంగటికి ఆనించండి.
3. భగవంతుని ప్రార్థించండి




10. 8, 9 క్రమములను 14 సార్లు చేయాలి.
11. చేతులను చెవుల తమ్మెల మీద నుండి తీసివేయాలి.
12. చిన్న ప్రార్ధన చేయండి.



SthanikaCol_July15.indd 10 01/08/15 6:07 PM



# వృద్ధుల సంక్షేమం - సమాజ శ్రేయస్సు

## కొన్ని వాస్తవాలు

**భారతీయ సమాజంలో పాటించే సంప్రదాయపు విలువలు, నియమాలు పెద్దల యెడల గౌరవం కలిగి ఉండాలని వృద్ధుల పట్ల జాగ్రత్త వహించాలని నొక్కి చెప్తున్నాయి. అయితే ప్రస్తుత సమాజంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ క్రమేణా కనుమరుగౌతుండడం మనకు కనబడుతోంది. ఈ కారణంగా ఎన్నో కుటుంబాల్లో తల్లిదండ్రుల పట్ల వారి పిల్లలు నిర్లక్ష వైఖరి అవలంభిస్తున్నారు.**

**ఫలితంగా ఎక్కువ సంఖ్యలో తల్లిదండ్రులు వృద్ధాప్యంలో శారీరకంగా, మానసికంగా చేయూత కరువై జీవిస్తున్నారు. వృద్ధులు సామాజికంగా వారికి తగినంత భద్రత కరువై అనేక ఇక్కట్లు పడుతున్న సంఘటనలు మనం చూస్తున్నాం.**

వృద్ధులను, వృద్ధాప్యాన్ని గౌరవించని సమాజం విజ్ఞానాన్ని తిరస్కరించినట్టేనని సామాజిక శాస్త్రవేత్తలు అంటున్నారు. ముసలి వాళ్ళను గౌరవంగా చూడటం, కనీసం వారి యోగక్షేమాలు కూడా పట్టించుకోని విధంగా సమాజం తయారయింది. ఉత్పత్తికి దూరమయిన, నిరర్థక ఆస్తులుగా, (non performing assets) పాత సామాగ్రిలా, సంతోషానికి గుదిబండలాగా వృద్ధులను భారంగా చూసే పరిస్థితి దాపురించింది.

నేటి సమాజంలో పిల్లలు తల్లిదండ్రులకు ముసలితనంలో ఇంత చేయూతనివ్వకుండా నరకయాతన పెడుతున్నారు. కొంతమంది పిల్లలైతే ముసలి తల్లిదండ్రుల్ని భారంగా భావించి నిరాదరణగా, నిర్దాక్షిణ్యంగా బయటకు గెంటేస్తున్నారు.

సమాజం కూడా ముసలివాళ్ళని హీనంగానే చూస్తోంది. అనాథ పిల్లల కోసం ఉచితంగా ఆశ్రయం ఇచ్చే ఆశ్రమాలు కొన్ని వేలు ఉన్నాయి. కాని ఉచితంగా ఆశ్రయం ఇచ్చే వృద్ధాశ్రమాలు కనిపించవు. పిల్లలు అంటే భావి భారత పౌరులు. మరి గత చరిత్రను నిర్మించిన వృద్ధులు సమాజానికి పనికిరారా? అని ప్రశ్న మనకు మనం వేసుకోవాలి.

డబ్బులు ఇచ్చి ఆశ్రమాల్లో ఉండలేని పేద వృద్ధుల పరిస్థితి ఏమిటి? బిడ్డలు ఊతమై ఆసరాగా ఉండవలసిన సమయంలో నా అన్న ఆదరణ కరువైన ఆ వృద్ధులు ఏమైపోవాలి? భారతదేశంలోని కుటుంబాల్లో ఆప్యాయత, అనురాగాలు పటిష్టంగా ఉంటాయి. ఎక్కువ మంది వృద్ధులు తమ కుమారుల వద్దో లేక వారి ఆర్థిక సహాయంతో జీవిస్తూ ఉంటారు.

వృద్ధులు పిల్లలు ప్రేమగా పిలిచే ఒక్క పిలుపు కోసం చూస్తుంటారు. కొంతమంది ఉద్యోగులైన దంపతులు ఇద్దరూ తల్లిదండ్రుల పట్ల అనురాగం కురిపిస్తుంటారు. ఎందుకంటే వారి వారి ఉద్యోగ ధర్మం నిర్వహించడానికి వెళ్ళినప్పుడు వారి పిల్లలు బాగోగులు చూసుకుంటారని, వారి ఇళ్ళను కనిపెట్టుకుని ఉంటారని తప్పని పరిస్థితుల్లో చేరదీస్తుంటారు.

ప్రపంచ వ్యాప్తంగా వృద్ధుల కష్టాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. కనీస అవసరాలు తీరక, ఆరోగ్య, ఆవాస, రక్షణ కరువై తీవ్రమైన సమస్యలతో సతమతమవుతూ బాధపడుతున్నారు. ఇలా కష్టాల కొలిమిలో కన్నీరు మున్నీరుగా కాలం వెళ్లబుచ్చుతున్నారు.

వృద్ధాప్యంలో మనిషి సమస్యల నుంచి విముక్తిని కోరుకుంటాడు. ప్రశాంత జీవనం ఆపేక్షిస్తాడు. సాధారణంగా మనుషులు వృద్ధాప్య





SthanikaCol_July15.indd 11 01/08/15 6:07 PM

దశ గురించి, ముందుగా ఆలోచించి, భయంతోను, ఆందోళనలతోను నిత్యం విచారగ్రస్తులవుతారు. అందువల్ల మానసిక స్థైర్యం కోల్పోతారు.



నిజానికి వృద్ధాప్యం శరీరానికి తప్ప మనసుకు కాదు. వార్ధక్యాన్ని మరచిపోయి ప్రశాంతమయిన జీవన విధానం అవలంబించాలి. ఆదర్శవంతమైన కార్యాలు చేయాలి. ఏదయినా వ్యాపకంలో నిమగ్నమయిన మనిషికి వార్ధక్యం గురించి ఎలాంటి ఆలోచన రాదు. అలాంటపుడే వృద్ధులు సమాజం మరియు కుటుంబ సభ్యుల దృష్టిలో ఆదర్శ పురుషులు, అమృతమూర్తులు.

పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, సరళీకరణ, సంస్కరణలు, విద్య మరియు జీవన విధానాల ప్రభావంతో పౌరుల నైతిక విలువలో మరియు జీవన శైలిలో మార్పులు తెచ్చాయి. వృద్ధుల సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సిన సొమ్ముని పిల్లల ఉన్నత విద్యా విధానానికి, హుందాగా పెంచడానికి పిల్లలకున్న ఆశల్ని తీర్చడానికి ఖర్చు చేయడం జరుగుతుంది.

పట్టణ ప్రాంతాల్లో అయితే వసతికి ఇళ్ళు కరువై వారు కోరుకునే ఏకాంతవాసం, వృద్ధుల బాధ్యతను తీసుకోవడంలో చూపుతున్న అయిష్టత, వృద్ధుల్ని దీర్ఘకాలం చూడలేక పోవడం వంటివి జరుగుతున్నాయి. ఇటువంటి దయనీయ పరిస్థితుల్లో వృద్ధులు అవసరాలు తీర్చుకోలేక, ఏ ఉపాధి ఎటువంటి ఆస్తి లేనటువంటి వృద్ధులు ఇతరుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడుతూ వారి శేష జీవితాన్ని భారంగా గడుపుతున్నారు.

వృద్ధాప్యం చాలా అందమైనది. మొత్తం జీవితంలో ఇది చాలా అద్భుతమైనది. ఇందులో కూతుళ్ళు, కొడుకులు, అల్లుళ్ళు, కోడళ్ళతో పాటు మనవళ్ళు, మనవరాళ్ళు ఉంటారు. కుటుంబం పెద్దదవుతోంది. ఇంతపెద్ద కుటుంబంతో ఇంతటి ఆనందమైన జీవితాన్ని చవిచూస్తున్న తాము అదృష్టవంతులమని, ధన్యజీవులమని తృప్తిపడుతుంటారు.

ప్రపంచంలో వయసు మీరిన వారి సంఖ్య పెరుగుతున్న దేశంగా జపాన్‌ను గుర్తించారు. 2005లో ఒక అధ్యయనంలో ఈ విషయం వెల్లడయింది. ఈ అధ్యయనం ప్రకారం మొత్తం జనాభాలో 40 శాతం మంది 65 ఏళ్ళకు పైబడిన వారిగా గుర్తించారు. వృద్ధుల సంఖ్య అధికంగా వున్న జపాన్ ఇప్పుడు కొత్త సమస్య ఎదుర్కొంటుంది. జీవిత చరమాంకంలో ఆలనా, పాలనా చూసే వారు లోపించి వృద్ధులు దిక్కులేని చావుకు గురవుతున్నారు. ఏటా సంభవిస్తున్న ఈ అనాథ చావులు ఇరవై వేలకు (20,000) పైమాటే.

వైద్య విజ్ఞానం సర్వత్రా అందుబాటులోకి రావడంతో ఆయుష్షు పెరిగింది. ఫలితంగా దేశ జనాభాలో వృద్ధుల సంఖ్య ఇతోధికంగా పెరుగుతుంది. పురుషులతో పోలిస్తే స్త్రీలు ఎక్కువగా ఆయుషుతో జీవిస్తున్నారని అనేక పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. తమ కాళ్ళ మీద తామే నిలిచాక పిల్లలు తల్లిదండ్రులను విడిచి వెళ్లడం సర్వసాధారణమైపోయింది. దీని వల్ల వృద్ధాప్యం శాపంగా పరిణమిస్తోంది.

వృద్ధాప్యం సమాజానికి ఒక ప్రధానమైన సమస్యగా భావించకుండా వారికి చేయూతనందించాలి. వృద్ధుల ఆర్థికంగా, ఆరోగ్య పరంగా వారి వారి అవసరాలు తీర్చడానికి కృషి చేయాలి. వారికి కావాల్సిన ఆహ్లాదకరమైన జీవితం అందించి వారి గణనీయమైన జీవనం గడపడంలో తోడ్పాటు అందించాలి.

చట్టపరంగా, సామాజికపరంగా, న్యాయపరంగా వారికి రావాల్సిన, దక్కవలసిన స్థానం కల్పించాలి. వారు జీవితంలోని ఆఖరి మజిలీని సాఫీగా సాగించడానికి తగిన సహాయం వారికివ్వవలసిన గౌరవం మరియు మానసిక శాంతి కల్పించాలి.



వృద్ధులకు తగిన రక్షణ, ఆరోగ్య భద్రత, సంక్షేమం కల్పించాలి. వారికున్న హక్కుల ఉల్లంఘన జరగకుండా చూడాలి. తమ తమ కుటుంబాలు వృద్ధుల పట్ల ఆప్యాయత, ఆదరణ చూపి వారితో కలిసిమెలసి జీవించేందుకు ప్రోత్సహించాలి.

శిశువులకి ఆకలివేస్తే ఏడ్వటం తప్ప మరో భాష ద్వారా చెప్పడం చేతకాని రోజుల్లో తన రక్త మాంసాల్ని పాలుగా మార్చి, స్తన్యమిచ్చి అమ్మ పెంచిన రోజులు, బాలారిష్టాలన్నీ దాటేదాక మల మూత్రాలు కడగడం దగ్గర్నుంచి, మాట్లాడటం నేర్పేదాకా అమ్మా నాన్నలు ప్రదర్శించిన ఓర్పు, సహనం, తప్పటడుగులు వేయకుండా పక్కనుండి వాళ్ళు నడిపించిన విధానం, ఇవన్నీ గుర్తుంచుకుంటే



SthanikaCol_July15.indd 12 01/08/15 6:07 PM

వారి పట్ల మనకు బాధ్యత గుర్తుకొస్తుంది.

తల్లిదండ్రులు, పిల్లలకు మంచి దుస్తులు కొనిపెట్టి వారు పాత బట్టలలో ఉన్న రోజులు గుర్తుంచుకోవాలి. పిల్లలకు కడుపునిండా తిండిపెట్టి వారు పస్తులున్న రోజులు గుర్తుంచుకోవాలి.

పిల్లలు మంచిగా ఉన్నత చదువులు చదవాలని భవిష్యత్తులో వారికి ఏ కష్టం రాకూడదని వారు పడిన కష్టాలు గుర్తుంచుకోవాలి. ఇందుకోసం స్వచ్ఛంద సంస్థలు, పంచాయతీరాజ్ సంస్థలు కృషి చేయాలి.

భారత రాజ్యాంగంలో పంచాయితీరాజ్ వ్యవస్థ చాలా పటిష్టమైంది. పంచాయితీ రాజ్ సంస్థలు, ప్రత్యేక ప్రజాస్వామ్య వ్యవస్థలు పంచాయితీ రాజ్ సంస్థలు వృద్ధులు సంరక్షణకు దోహదపడితే వారి జీవితాల్లో వెలుగులు కనబడతాయి.

- పంచాయితీ రాజ్ సంస్థలు వృద్ధుల పట్ల శ్రద్ధ తీసుకుని ఏ అండా లేకుండా వదిలివేయబడిన వృద్ధులకు కనీస అవసరాలైన ఆహారం, వసతి మరియు వైద్య భద్రత అందించాలి.
- యుక్తవయస్సు మరియు వృద్ధుల పట్ల ముఖ్యంగా తరానికి తరానికి మధ్య ఉన్న అంతరాలను రూపుమాపి వారిలో ఆప్యాయత, అనురాగాలను నెలకొల్పాలి.
- వృద్ధాప్యం ప్రయోజనకరంగా మరియు ఉల్లాసంగా గడిపేందుకు ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించాలి.
- పాఠశాలల్లో, కళాశాలల్లో చదువుతున్న పిల్లల్లో ముఖ్యంగా వారి ఇంటిలోని వృద్ధులు పట్ల అవసరాలు గురించి తెలియజెప్పి అవగాహన కలిగించేలా చూడాలి.
- ప్రభుత్వం నుండి వృద్ధులకు రావాల్సిన పెన్షన్ సక్రమంగా అందేలా చూడడం.
- అర్హత ఉండి ప్రభుత్వ పెన్షన్ రాకుండా ఉండే వృద్ధులకు ప్రభుత్వ పెన్షన్ అందేలా చూడాలి.
- వృద్ధుల సంరక్షణ చూసేవారికి వృద్ధులకు కూడా వారి అవసరాలు పట్ల అవగాహన కల్పించే కార్యక్రమాలకు అనగా స్వయంగా పాటించ వలసిన జాగ్రత్తలు, వ్యాధులు వస్తే ఎలా వాటిని నియంత్రించుకోవాలో, వృద్ధాప్యపు సమస్యలపై అవగాహన వాటిని తమకు ఉపకరించేలా మలుచుకోవడం తమ పిల్లలు, మనవళ్ళతో వారు సత్సంబంధిత సంబంధాలను ఏర్పరచుకోవడం వంటివి అవగాహన కల్పించాలి.





- మానసిన రోగులైన వృద్ధుల కోసం మానసిక నిపుణులచే వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం.
- వృద్ధాప్యాన్ని సమాజానికి ఉపయోగపడే రీతిలో, వృద్ధులు తమకు తాము ఉపయోగపడే రీతిలో వృద్ధులను ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, పంచాయితీ రాజ్ సంస్థలు కృషి చేయాలి.

The Maintaince & Welfare of Parents and Senior Citizens Act 2007 ద్వారా సుప్రీంకోర్టు అనేక సందర్భాలలో వృద్ధుల సంక్షేమం కోసం స్పష్టమయిన తీర్పులను ప్రకటించింది. వృద్ధుల సంక్షేమం సమాజ బాధ్యత అని పేర్కొంది. ప్రతి వ్యక్తి తాను పనిచేస్తున్న కాలంలో అతనికి చెల్లించే వేతనంలో కోత విధించిన దానిని ఉద్యోగ విరమణ అనంతరం వృద్ధాప్యంలో పెన్షన్ రూపంలో అతని హక్కుగా చెల్లించాలని సూచించింది.

వృద్ధులు అమృత హృదయులు. వారు తమ సంతానాన్ని బాల్యంలో ఎంత చక్కగా సంరక్షించారో అంతకంటే ఎక్కువగా వృద్ధాప్యంలో వారిని జాగ్రత్తగా కాపాడుకోవాలి. వృద్ధాప్యంలో వారిని నిర్లక్ష్యం చేసి శోకించే స్థితి కల్పించకూడదు. అందరు ఉండి కూడా చాలామంది వృద్ధులు అనాధశ్రమాల్లో బిక్కుబిక్కుమంటూ బ్రతుకుతున్నారు.

మన జీవితం వారు పెట్టిన భిక్ష. వారు ఎన్నో బాధలు అనుభవించి చనిపోయిన తరువాత ఘనంగా పితృకర్మలు ఆచరించే కంటే వారు బ్రతికుండగానే వారిని అక్కున చేర్చుకుని సంతోషపెట్టడం సముచితం.

వృద్ధులు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేనంత పెద్దస్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా నిస్సాహాయులైన నిరుపేద వృద్ధులు సంక్షేమం కోసం సాయం అందించేందుకు 'ఆసరా' పథకాన్ని ప్రారంభించింది.

ఈ పథకం ముఖ్యంగా వృద్ధులకు ఎంతో ఉపయోగపడుతుంది. వారి జీవితాల్లో వెలుగునిస్తుంది ప్రతివృద్ధుడు, వృద్ధురాలికి నెలకు 1000 రూపాయలు చొప్పున ఈ పథకం ద్వారా అందించడం జరుగుతోంది. సమాజంలో నిరాదారణకు గురవుతున్న వృద్ధులకు ఈ పథకం ద్వారా వారి జీవితాల్లో మార్పు సంభవించి సంక్షేమం మెరుగుపడుతోంది.

*వృద్ధులు సంక్షేమమే సమాజాభివృద్ధికి,*
*మానవీయ సమాజానికి నిజమైన సూచిక.*

– కె. యాదయ్య,
*సంయుక్త సంచాలకులు (పరిపాలన), టి-సిపార్డ్*



SthanikaCol_July15.indd 13 01/08/15 6:07 PM



# ఒంటికి యోగా మంచిదేగా!

**యోగా ... గురించి భగవద్గీతలో అర్జునుడికి శ్రీకృష్ణుడు చెప్పాడు. అంతకుముందు వేదాల్లోనూ ఉంది. దీన్నే పతంజలి మరింత ఘాటుగా చెప్పాడు. ఆ తరువాత బుద్ధుడు, స్వామి వివేకానంద కూడా అదే చెప్పారు. ఇప్పుడు క్రమంగా కొన్ని దశాబ్దాలుగా యోగాకు పూర్వ వైభవం వస్తున్నది. ప్రత్యేకించి ఓ పదేళ్లుగా మరింత ప్రాధాన్యం లభిస్తున్నది. ఆధునిక జీవనశైలి తెచ్చే అనర్థాల నుంచి తెరిపిన పడేందుకు మేలైన, సులువైన మందుగా యోగాను గుర్తించడం ప్రారంభమైంది.**

భారతీయ యోగాను పశ్చిమ దేశాలూ ప్రేమించడం మొదలుపెట్టాయి. మన ప్రముఖులు కూడా యోగాకు ప్రాణం పోస్తున్నారు. దీంతో యోగాకు మంచి రోజులొచ్చాయంటున్నారు. జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినంగా ఐక్యరాజ్యసమితి నిర్ణయించింది. ఇప్పుడు మన హైదరాబాద్‌లో ఆర్ట్ ఎగ్జోటికా ఆధ్వర్యంలో వరల్డ్ యోగా అండ్ ఆరోగ్య కన్వెన్షన్‌ను భారీ ఎత్తున జూన్‌లో నాలుగు రోజుల పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురించి మరింత అవగాహన కల్పించాలి.



## యోగా ఓ దిక్సూచి...

నిత్య జీవితంలో కొన్నింటికి రాజీ పడిపోవడం.. ఒత్తిడి పెరిగిపోయిందని విసుగెత్తిపోవడం.. ఈ రోజుల్లో మామూలై అయిపోయింది. ఒత్తిళ్లు, అనారోగ్య సమస్యలు నిత్య జీవితంలో అందరికీ అంతర్భాగమయ్యాయి. దీంతో పరిపూర్ణ శారీరక, మానసిక ఆరోగ్యం ప్రశ్నార్థకమైపోయింది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో శారరీక, మానసిక ఉత్తేజానికి యోగా ఓ ఆశాకిరణమవుతోంది.

మానసికంగా సర్వోన్నత స్థితికి చేరేందుకు ఆధ్యాత్మికత ఓ మార్గమైతే.. ఆ దారిలో గమ్యాన్ని చేరుకోవడానికి యోగా కూడా అవసరం అవుతున్నది. ఏకాగ్రతతో విజయపథంలో పయనించాలంటే యోగా ఓ దిక్సూచిలా పనిచేస్తున్నది. ఒత్తిళ్లను జయించే సాధనంగా నేడు దేశవిదేశాల్లో చాలామంది యోగాను ఆశ్రయిస్తున్నారు. యాంత్రిక జీవనంలో యోగా ఓ దివ్య ఔషధంలా పనిచేస్తుందని అనేక అధ్యయనాల్లో తేలడంతో ఇపుడు అందరి దృష్టి దీనిపైనే పడింది.

## యోగా అంటే?

వరల్డ్ యోగా అండ్ ఆరోగ్య కన్వెన్షన్‌కు కో ఆర్డినేటర్‌గా ఉన్న యోగా థెరపిస్ట్ గిరీష్ కుమార్ మోరేశ్వర్ యోగా అంటే ఏంటో ఇలా వివరిస్తున్నారు. 'యోగా అంటే కలయిక. జీవాత్మను, పరమాత్మను కలిపేదే యోగా. మైండ్ అండ్ బాడీని సమన్వయం చేస్తుంది. యోగా అనేది నాట్ ఏ ఫిజికల్ వర్క్. 'యూజ్' అనే పదం నుంచి వచ్చిందే యోగా. ఎక్సర్‌సైజ్‌కు, యోగాకి చాలా తేడా ఉంటుంది.


ఎందుకంటే ఎక్సర్‌సైజ్ అనేది ఒక పరికరంపై గానీ, వస్తువుతో గానీ ఆయాసం వచ్చే వరకు చేస్తారు. యోగా అలా కాదు పూర్తిగా బ్రీతింగ్ పైన కంట్రోల్ ఉంచాలి. ఈ రోజుల్లో ప్రతి పనిలో ఒత్తిడి ఉంటుంది. దీన్ని అధిగమించడానికి అల్టిమేట్ పరిష్కారం యోగా. ఇదే విషయాన్ని మనసు, శరీరాన్ని అనుసంధానం చేసే ప్రక్రియనే యోగా.

అంతేకానీ... యోగా మనసు, శరీరాన్ని అదుపు చేయదు. ఫిజికల్‌గా, మెంటల్‌గా ఎలాంటి రుగ్మతలు రాకుండా, లేకుండా చేస్తుంది. పరిసరాలు, పరిస్థితులను కలుపుకొని బతకడం ఎలాగో నేర్పిస్తుందీ యోగా అని చెప్తున్నారు ప్రముఖ యోగా ట్రెయినర్ సంగీత అంకత.

## యోగా ఎందుకు?

'యోగాకు మూలం మన వేదాలు. ప్రపంచానికి యోగాను పరిచయం చేసింది భారతదేశమే. పతాంజలిని 'యోగా పితామహ' అంటాం. ఆయన ప్రకారం యోగాలో ఎనిమిది పాదాలుంటాయి. యమ, నియమ, ఆసన, ప్రాణయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి అనేవి ఉంటాయి. యోగా సాధన వల్ల మన శరీరంలోని నిరోటిన్ ధాతువు వృద్ధి చెంది మెదడులోని న్యూరో ట్రాన్స్ మిషన్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఈ విషయాన్ని శాస్త్రవేత్తలు కూడా ధ్రువీకరించారు.

యోగా వల్ల శరీరంలో సమతుల్యత కలుగుతుంది. క్యాన్సర్‌లాంటి పెద్ద రోగాలకు యోగాలోని ప్రాణయామ, యోగనిద్ర, మెడిటేషన్ ద్వారా చెక్‌పెట్టొచ్చు. 'యోగా ద్వారా ప్రశాంతతే కాక ఆనందం పొందవచ్చు' అని వివరించారు గిరీష్ కుమార్. 'చాలామంది జబ్బు వచ్చాక యోగా ప్రాక్టీస్



చేయడం మొదలుపెడతారు. కానీ ఏది రాకుండా హెల్తీగా ఉన్నప్పుడే యోగా ప్రారంభిస్తే మంచి ఫలితం ఉంటుంది. మెడిసిన్ వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయేమో కానీ యోగా వల్ల ఎలాంటి నష్టమూ లేదు.

ఎండోక్రైనాల్ గ్రంథి పనితీరు సరిగా ఉండాలంటే ఏ వైద్యం పనికిరాదు. కేవలం యోగా వల్లనే సాధ్యమవుతుంది. ఒత్తిడి తగ్గాలన్నా, వెన్నెముక దృఢంగా మారాలన్నా యోగా తప్పనిసరి. 'రోగనిరోధక శక్తి స్థాయి పెరగాలనుకుంటే యోగాని కష్టపడి కాకుండా ఇష్టపడి చేయాలి' అని చెప్తున్నారు సంగీత అంకత.

## ఎలా నేర్చుకోవాలి?

'యోగా మనసును, శరీరాన్ని అదుపులో ఉంచుతుందా అంటే మన మీద మనకు నమ్మకం, మన భారతీయ సంస్కృతిపైన విశ్వాసం ఉండాలి. యెగా నేర్చుకోవాలంటే గురువు తప్పకుండా ఉండాల్సిందే. గురుముఖంగా యోగా చేయాలనేది నియమం.

ఎనిమిది సంవత్సరాల వయసున్న వారి నుంచి యోగా ప్రారంభించవచ్చు. కానీ పిల్లలకు వేరే, పెద్దలకు వేరే ఆసనాలు ఉంటాయి. అనారోగ్యంతో బాధపడేవారికి ఇంకోరకమైన ఆసనాలుంటాయి' అని చెప్తున్నారు గిరీష్ కుమార్.

యోగాకు శిక్షణ తప్పనిసరి ఎందుకో సంగీత అంకత ఇలా వివరిస్తున్నారు. .'ఒక భంగిమ తప్పుగా వేస్తే లేనిపోని ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. బీపీ, హెర్నియా ఉన్నవాళ్లు కపిల్‌బాతీ చేయకూడదు. ఇలాంటి విషయాలన్నీ తెలియాలంటే ట్రైనర్ అవసరం.

కనీసం మూడునెలల పాటైనా నేర్చుకుంటే భంగిమల మీద సరైన పట్టు, అవగాహన వస్తుంది. ఆ తర్వాత ప్రత్యేకించి ఇంతకాలం నేర్చుకోవాలి అన్న నిబంధనలు లేవు, దశలు అంతకంటే లేవు. ఇక యోగాలో థియరీ 5 శాతం వరకు ఇంపార్టెంట్ రోల్ పోషిస్తుంది. మిగతాదంతా ప్రాక్టీస్ మహిమే!' అంటారామె.


☆ యోగా పుట్టిందే మన సంస్కృతి నుంచి. యోగా ఒక మతానికి చెందినది కాదు. ఎందుకంటే ఆక్సిజన్‌ను హిందువులైనా, ముస్లింలైనా ఆక్సిజన్ అనే అంటారు. కాబట్టి దీనికి మతం లేదు.



☆ ఉదయం 4.30 గంటల నుంచి 6.30 నిమిషాల మధ్య యోగా చేయాలి. బ్రేక్‌ఫాస్ట్ చేసిన తర్వాత అయితే 2 గంటలు సమయం తీసుకున్నాకే యోగ చేయాలి.

☆ మధ్యాహ్నం, రాత్రి సమయంలో కూడా యోగ చేయొచ్చు. కాకపోతే తిన్నాక 4 గంటల సమయం తీసుకోవాలి. ద్రవపదార్థాలు తీసుకున్నప్పుడైతే 15 నిమిషాలు ఆగి యోగా చేయొచ్చు.

☆ పతంజలి యోగాలో ఎనిమిది పాదాలుంటాయి. అవి.. యమ, నియమ, ఆసన, ప్రాణయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి. రాజ్, హఠ్, విక్రమ్, అయ్యంగార్, కుండలినీ, అష్టాంగ్, పవర్, విన్యాస్.. అంటూ యోగాలో చాలా రకాలున్నాయి. ఇందులో మన దగ్గర ఎక్కువగా అష్టాంగ యోగా ప్రాక్టీస్ చేస్తున్నారు.



☆ యోగానే చేర్చుకోవాలంటే గురువు తప్పకుండా ఉండాల్సిందే. గురుముఖంగా యోగా చేయాలనేది నియమం. ఎనిమిది సంవత్సరాల వయసున్న వారి నుంచి యోగా ప్రారంభించవచ్చు. కానీ పిల్లలకు వేరే ఆసనాలు, పెద్దలకు వేరే ఆసనాలు ఉంటాయి. అనారోగ్యంతో బాధపడేవారికి ఇంకో రకమైన ఆసనాలుంటాయి.

☆ భంగిమను తప్పుగా వేస్తే మంచి ఫలితం కాకుండా, లేనిపోని ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. బీపీ, హెర్నియా ఉన్నవాళ్లు కపిల్‌బాతీ చేయకూడదు. ఇలాంటి విషయాలన్నీ తెలియాలంటే ట్రైనర్ అవసరం.



SthanikaCol_July15.indd 15 01/08/15 6:07 PM

*'ఇదేనా మన సంప్రదాయమిదేనా!*
*వరకట్నపు పిశాచాల దురంతాల కోరలలో*
*అన్నం పున్నెం ఎరుగని ఆడ బ్రతుకు బలియేనా...'*

ఇది ఈనాటిది కాదు. దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం వచ్చిన ఓ సందేశాత్మక చిత్రంలోని పాట. వరకట్న దురాచారానికి ఎంతమంది మహిళలు బలైపోతున్నారో విప్పి చెప్పే చిత్రమది. అలాంటి సందేశాత్మక చిత్రాలు చూచికూడా ఎవరిలోనూ పెద్దగా మార్పొచ్చినట్లు కనపడదు. సందేశాలకు, వాస్తవాలకూ పొత్తుకుదరని తేలిపోయింది. ఆ తర్వాత తర్వాత వరకట్నం ఏ మేరకు పెట్రేగిపోయిందో కూడా వివరంగా చెప్పుకోనక్కర్లేదు.

కొన్ని ఇళ్లల్లో అత్తల ఆరళ్లను భరించలేక ఆత్మహత్యకు పాల్పడి జీవితాన్ని అంతం చేసుకునే అబలల ఉదంతాలు వినిపిస్తూనే ఉన్నాయి. వచ్చిన కోడలు కట్నం తేలేదనో, నచ్చినట్లు నడచుకోలేదనో ఆదమరిచి ఉన్నప్పుడు అంటించి చంపేసిన ఉదంతాలు కోకొల్లలు... ఇలాంటివి తగ్గుముఖం పట్టాయనే ఎప్పటికప్పుడు అనుకుంటుంటాం. కానీ ఇటువంటి వాటికి ఎప్పటికయినా ఫుల్‌స్టాప్ పెట్టగలిగే పరిస్థితులుండవని కొన్ని సర్వేలు చెబుతున్నాయి.



# ఇది మన సాంప్రదాయమా!

వరకట్నం తేలేదని హింసించినా, మరికొంత కట్నపు సొమ్ము తీసుకురా అని కోడల్ని పుట్టింటికి పంపేసినా అది గృహహింస. ఇలాంటి దురాచారాలు ఇప్పటికే సజీవంగా ఉన్నాయి. భార్యాభర్తలిద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లయినా ఎవరి జీతం వారే దాచుకోవాలని ఆతృతపడినపుడు ఇలాంటి తగాదాలే తలెత్తి విడాకుల వరకూ దారితీస్తున్నాయి.

వివాహం తర్వాత అత్తగారి కుటుంబంలోకి ప్రవేశించిన అమ్మాయికి అత్తవారి ఆగడాలు భరించలేక ఏడుస్తూ కూర్చుంటే ఆమెను బలవంతంగా బంధించి అత్తింటివారే కిరోసిన్ పోసి అంటించారు. పైగా ఆత్మహత్యగా చిత్రీకరించారు. తమకు గల రాజకీయ పలుకుబడితో కేసు నుంచి గట్టెక్కేశారు. అబ్బాయి మళ్లీ మరో పెళ్లికి తయారు.

సమాజంలో వ్యక్తులు ఇలా ఆలోచిస్తున్నప్పుడు ఇలాంటి దురాచారాలు ఎందుకు కనుమరుగవుతాయి? అందుకే సమాజంలోని దురాచారాల విషయంలో మనమూ జాగ్రత్తగా ఉందాం. ఎవరికో ఏదో జరిగితే మనకేంటి అనుకుంటే మనకూ అలాంటి దుస్థితి ఎదురవదని గ్యారంటీ ఏమీలేదు. వరకట్న నిరోధక చట్టాలు భారతదేశంలోనే కాదు మరికొన్ని దేశాలలో, కొన్ని ప్రాంతాలలో, తండాలలో వరకట్న పద్ధతులు, లేదా కన్యాశుల్క పద్ధతులు ఉన్నాయి. అలా అని అన్నిచోట్లా వేధింపులు ఉన్నాయనికాదు.

మనదేశంలో ప్రతి గంటకూ ఒక మహిళ వరకట్న హత్యకు గురవుతోందని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో విడుదల చేసిన గణాంకాలు తెలుపుతున్నాయి.

వరకట్న నిషేధచట్టం 1916, వరకట్నాన్ని సంపూర్ణంగా నిషేధించి, కట్నం అడిగినవారూ, తీసుకున్నవారూ నేరస్థులేనని తేల్చిచెప్పింది. అయినా ఆడజాతిమీద ఆగడాలు ఆగలేదు. సమాజంలో అత్యున్నతస్థాయి కుటుంబాల్లో కూడా ఈ దురాచారం ఉందని ఆ గణాంకాలు తేల్చేసాయి. 2007 నుంచి 2011 మధ్య సేకరించిన సమాచారం మేరకు ప్రతి గంటకు ఓ మహిళ చావుకేక వినిపిస్తోంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 2012 సంవత్సరంలో మొత్తం 8,233 గృహ వేధింపు మరణాలు సంభవించాయి. లెక్కిస్తే సగటున గంటకొకరు మరణించినట్లు అంచనా.

2011లో ఇదే కేటగిరి కింద 8,618 మరణాలు జరిగాయి. అయితే ఇలాంటి కేసుల్లో 35.8 శాతం కేసుల్లో శిక్షలు పడ్డాయి. ఇటువంటి దురాగతాలు పెరుగుతున్నాయి తప్ప తగ్గడంలేదు. దీనిని అవగాహన లోపమందామా? అప్యాయతలు కరువైతే జరుగుతున్నాయనుకుందామా? ఎంత ఆధునికత పెరిగినా ఈ దురాచారాన్ని రూపుమాపగల పరిస్థితి లేకపోవడమే జరుగుతున్న అకృత్యాలకు కారణం.

2007లో 8,093 మరణాలు నమోదుకాగా 2008లో 8,172, 2009లో 8,383, 2010లో 8,391కి పెరిగాయి.

ఇక వరకట్న వేధింపుల కేసులో అతివల బలహీనతల కారణంగా రోడ్డెక్కలేరు. తీరా బయటకు వస్తే సమాజ మద్దతు లభించే అవకాశాలు తక్కువే. పైగా కోర్టుల వరకు వెళ్లాలంటే కట్టుబాట్లు అడ్డొస్తాయి. ఇవన్నీ దాటుకుని కోర్టులకెక్కితే కట్నం కోసం వేధించినట్లు సాక్ష్యాలు అవసరమొస్తాయి.

మహిళలను గౌరవించే నవ్య సమాజ కుటుంబాలు ఉంటే మహిళలకు మర్యాద, గౌరవం దక్కుతాయి. అలాంటి కుటుంబాలు ఉండాలని కోరుకుందాం.



SthanikaCol_July15.indd 16 01/08/15 6:07 PM

# ఆహార వ్యవహారం – అవగాహనతోనే ఆరోగ్యం

**ఆరోగ్యం,ఆహారం...ఒకదానికొకటి ముడిపడి వున్న అంశాలు. పౌష్టిక ఆహారం లేకుండా ఆరోగ్యం లేదు. ఆరోగ్యంగా ఉండడానికి సమతుల ఆహారాన్ని ఎంచుకోవాలి. అందుకే ఒకదాన్ని విడదీసి మరొకదాన్ని చూడలేం. ఈ రెండింటి ప్రత్యేకతలను గుర్తించిన ఐక్యరాజ్యసమితి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక రోజును కేటాయించింది.**

'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం'ను ఏప్రిల్ 7న నిర్వహిస్తే, ప్రపంచ ఆహార దినోత్సవం అక్టోబర్ 16న జరుపుకుంటారు. ఆహారం ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రతి సంవత్సరం నిర్వహించే ప్రపంచ ఆహార దినోత్సవానికి 1945లో 'ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఆఫ్ ది యునైటెడ్ నేషన్స్' (ఎఫ్ఏఒ) శ్రీకారం చుట్టింది.

అయితే 1981 నుంచి ప్రతి ఏడాది వ్యవసాయం, ఆరోగ్యంపై అనుబంధంగా ఉన్న ఆహారంపై ఒక అంశం తీసుకుని అట్టడుగు స్థాయి ప్రజల వద్దకు వెళుతుండడం ఆనవాయితీగా మారింది. ఈ ఏడాది 'ఆహార భద్రత, పోషణకు ఆహార విధానాల వెసులుబాటు' అంశాన్ని తీసుకుని కార్యక్రమాలను రూపొందించారు.

ఎటువంటి ఆహారం తీసుకుంటే భద్రత లభిస్తుంది. ఏ ఆహార పదార్థాలలో పోషకాలు ఉంటాయి. ఆహారం ఎలా వండుకుంటే భద్రత, పోషణ అందుతుంది. వీటిపై నిపుణులు అవగాహన కలిగించే రకరకాల కార్యక్రమాలను చేపడుతున్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజల ఆకలి అవసరాలను గుర్తించి ఆహార పదార్థాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఆరోగ్యాన్నిచ్చే ఆహార విషయాల సమాహారం...

ఆరోగ్యపరమైన చైతన్యం ఫలితంగా ప్రస్తుతకాలంలో 'ఆహారం' అనే పదం కొత్త అర్థాన్ని సంతరించుకుంది. ఇప్పటితరం ఆహారం తినే ముందు కేలరీల సంఖ్య గమనిస్తున్నారు. కేలరీల స్వీకారానికి–వాటి వ్యయానికి మధ్య సమతుల్యత కాపాడుకొంటున్నారు. ఒకే చోట కూర్చుని ఉండే జీవనసరళి, భోజన అలవాట్ల ఫలితంగా స్థూలకాయం వంటి సమస్యలకు అసంఖ్యాకులు లోనవుతున్న విషయం తెలిసిందే. అయినప్పటికీ పౌష్టికాహారం, సంక్లిష్ట



పిండి పదార్థాలు, పండ్లు, కూరగాయల ప్రాముఖ్యతను కొందరు గుర్తించారనే చెప్పాలి.

సాచ్యురేట్ కొవ్వు పదార్థాలు, కొలెస్ట్రాల్ అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలను ప్రజలు ఇప్పుడిప్పుడే గమనిస్తున్నారు. ఆరోగ్య సంబంధంగా ఆహారం గురించిన ఆలోచనలు తక్కువ మందిలో కలుగుతున్నా, ఇదొక మంచి పరిణామంగానే భావించాలి. ఈ అవగాహనను మరింత వేగపరిచి, దేశ వ్యాప్తంగా ఎక్కువ మందిలో చైతన్యం కలిగేటట్లు చూడడం ప్రస్తుత అవసరం.

'ఏది ఆరోగ్యకరమైన ఆహారం' అనే ప్రశ్నకు సమాధానం దొరకడం చాలా కష్టం. ఈ నేపథ్యంలో పోషకాహారంపై అవగాహన కల్పించడం మన ముందున్న సవాల్, అంతేకాదు. దేశ జనాభాలో అత్యధిక శాతం సంతృప్తికరంగా లేని ఆహారంతో మనుగడ సాగిస్తున్నారు. రైతులు, కార్మికులు, కాయకష్టం చేసేవారు. వీరికి పుష్టికరమైన ఎక్కువ కేలరీలున్న ఆహారం అవసరం. అయితే వీరంతా పోషకాహార లోపాలకు గురవుతున్నారు. రోజూ కడుపునిండా రెండు పూటల భోజనం కోసం అనేక పాట్లు పడుతున్నారు. మరోపక్క శారీరక శ్రమ లేకుండా అనారోగ్యకరమైన భోజనపు అలవాట్లతో కావలసిన దానికంటే ఎక్కువ ఆహారం తీసుకునే వాళ్ళు కనిపిస్తారు. ఆరోగ్యకరమైన ఆహారం విషయంలో అవగాహన రాహిత్యమే ఆటంకంగా పరిణమించింది.

## సమతుల ఆహారం..

మాంసకృత్తులు, పిండి పదార్థాలు, కొవ్వు పదార్థాలు, ఖనిజాలు, విటమిన్లు, మనిషికి కావలసిన ప్రధానమైన పోషకాలు. ఇవన్నీ సమపాళ్ళలో అందినప్పుడే ఆరోగ్యకరమైన ఆహారం అవుతుంది.

సమతుల ఆహారం పోషకాహార లోపం వల్ల వచ్చే వ్యాధులు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. శారీర ధారుఢ్యానికి తోడ్పడుతుంది. పేదరికం అధికంగా ఉన్న మన దేశంలో ఈ సమతులాహారం ఏ మేరకు అందుతుందనేది ప్రశ్నార్థకంగా మారింది.

వివిధ ఆచార సంప్రదాయాలు, భౌగోళిక స్థితిగతులు, వాతావరణ పరిస్థితులు, పంటల విధానాలు మన దేశంలో చోటుచేసుకున్నాయి. భోజనపు అలవాట్లు రకరకాలుగా ఉన్నాయి. పైగా మధ్యతరగతివారు విజ్ఞానవంతులవుతున్న క్రమంలో వీరి అలవాట్లు సక్రమంగా ఉండడం లేదు. వాంఛనీయంకాని ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకుంటున్నారు. దీనివల్ల వారి ఆరోగ్యం దెబ్బతింటోంది. ఈ క్రమంలో ఆహారం గురించి చేసే సూచనలు తేలికగా అర్థం కావాలి. సులభ సాధ్యం కావాలి. తేలికగా ఆచరణలో పెట్టగలగాలి. అప్పుడు భోజనపు అలవాట్లపై వాటి ప్రభావం తప్పక ఉంటుంది.

ఆదర్శప్రాయంగా ఉండే ఆహారం ఏది అనేదాన్ని నిర్వచించడం కష్టం. అందుచేత కచ్చితంగా ఫలానా వాటినే తినాలని చెప్పడం సమంజసంగా ఉండదు. ఆరోగ్యప్రదమైన ఆహారం ఒక్కొక్క వ్యక్తికి ఒక్కొక్క విధంగా ఉంటుంది. పసిబిడ్డలు, పిల్లలు, కౌమారదశలోని వారికి శరీర పెరుగుదల ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఆ అవసరాలకు తగిన పోషక



SthanikaCol_July15.indd 17 01/08/15 6:07 PM

విలువలున్న ఆహారం తీసుకోవాలి. అలాగే గర్భవతులకు, చంటిబిడ్డలకు, పాలిచ్చే తల్లులకు రోజువారిగా పోషకావసరాలు పెరుగుతాయి.

వృద్ధులకు సాదాగా సాత్వికంగా ఉండే ఆహారం అవసరమవుతుంది. అయితే ఆ ఆహారంలో పౌష్టికత ఉండాలి. శారీరక శ్రమ పోషకావసరాలను నిర్ణయిస్తుంది. ఒకే చోట కూర్చొని చేసే పని, ఓ మోస్తరు శ్రమ ఉన్న పని, అధిక శ్రమతో కూడిన పని.. ఇలా వేర్వేరు పనులు చేసేవారి పోషకావసరాలు వేర్వేరుగా ఉంటాయి.

ఈ అంశాలన్నీ సూచించే ఆహార ప్రమాణాలను (రికమెండెడ్ డయటరీ అలవెన్సెస్-అర్‌డిఎ) నిర్దేశిస్తాయి. పురుషుడికి 60 కిలోలు, స్త్రీలకు 50 కిలోలు ప్రామాణికమైన బరువుగా తీసుకుంటే వీరి ఎత్తునుబట్టి ఆర్‌డిఎ నిర్ణయిస్తారు. ఒకే వయస్సు, ఒకే విధమైన శారీరకమైన శ్రమ ఉన్నవారికి పోషకావసరాలు భిన్నంగా ఉండడానికి అవకాశముంటుంది. ఒక వ్యక్తి తాలూకు పోషక ఆహారం అంటూ చెప్పడం సాధారణంగా ఉండదు. కాబట్టి వ్యక్తులందరూ తగిన పరిణామాల్లో పోషకాలను తీసుకునేట్లు చూడడానికి ఆర్‌డిఎ దోహదపడ్తుంది.

పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో తక్కువ కొనుగోలు శక్తి ఉన్నవారు తీసుకునే పోషకాలు ఆర్‌డిఎ కంటే చాలా తక్కువగా ఉంటున్నాయి. ఆహారాన్ని పుష్టికరం చేయడం, అనుబంధ ఆహార పదార్థాలు తినడం ఇందుకు ప్రత్యామ్నాయ మార్గాలుగా ఉంటాయి. అయితే ఈ సందర్భంలో ఎదురయ్యే చిక్కులను జాగ్రత్తగా గమనించాలి. స్థూలకాయం పెద్ద సమస్యగా మారింది. దీనికి తగినట్లుగా ఆహార ప్రణాళిక వేసుకోవాలి.

సమస్యాత్మకంగా ఉండే పోషకాలను తగినంతగా తీసుకునేందుకు అనుబంధ ఆహారం ప్రత్యామ్నాయంగా ఉంటుంది. అయితే అనుబంధం తక్కువగా ఉండడం, ఈ ఆహారం గురించి తగిన పరిజ్ఞానం లేకపోవడం మొదలైన కారణాలున్నాయి.

## ఆహార పదార్థాల వాడుక...

సాధారణంగా ఎక్కువ శాతం మంది గింజధాన్యాలను వాడుతున్నారు. రోజువారిగా అవసరమయ్యే కేలరీలలో దాదాపు 80 శాతం వరకు వీటి ద్వారా లభిస్తాయి. ఈ ఆహారాన్ని మరింత సమతుల్యంగా చేయడం కోసం దీనికి అనుబంధంగా పప్పు దినుసులు, కూరగాయలు, పండ్లు, పాల ఉత్పత్తులను చేర్చాలి. కానీ ఇలా జరగడం లేదు. పేద ప్రజలు వీటిని అరుదుగా చేర్చినా చాలా తక్కువ పరిమాణంలో తీసుకుంటున్నారు.

దీంతో విటమిన్-ఎ, ఇనుము, రైబోఫ్లెవిన్ వంటి పోషకాలు అందకుండా పోతున్నాయి. ఫలితంగా పిల్లలు, గర్భవతులు, బాలింతలకు పోషకావసరాలు అందక జబ్బులకు గురవుతున్నారు. దీనికితోడు అపరిశుభ్రమైన వాతావరణంలో జీవనం సాగించడం వల్ల రకరకాల వ్యాధుల చుట్టుముడుతున్నాయి. మధ్యతరగతి ప్రజల్లో మాత్రం ఆహారం కొంత మేరకు సంతృప్తికరంగానే అందుతోందని చెప్పుకోవచ్చు.

## ఐదు ఆహార భాగాలు..

ఆరోగ్యంగా ఉండడానికి భోజనంలో కొత్త పదార్థాలను చేర్చడంగానీ, కొత్త మార్పులు చేసుకోవలసిన అవసరంగాని లేదు. తింటున్న వాటిలోనే కొద్దిపాటి మార్పులు చేసుకుంటే సరిపోతుంది. అందుకోసం సమతుల ఆహారాన్ని తీసుకోవడానికి ఆహారాన్ని అయిదు భాగాలుగా విభజించారు.



అవి...

1. గింజధాన్యాలు, 2 పప్పు దినుసులు 3. పాలు, పాల ఉత్పత్తులు, 4. పండ్లు, కూరగాయలు, 5. కొవ్వు పదార్థాలు మరియు చక్కెర. వీటిలో ప్రతివర్గం నుంచి తగిన వాటిని ప్రతిరోజూ తినే ఆహారంలో చేర్చినట్లయితే ఆర్‌డిఎ సూచించిన పోషకాలు అందుతాయి.

| ఆహార వర్గం | ప్రధానపోషకాలు |
|---|---|
| 1. ***గింజ ధాన్యాలు, ఉత్పత్తులు*** బియ్యం, గోధుమ, రాగులు, సజ్జలు, మొక్కజొన్న, జొన్నలు, బార్లి, అటుకులు, గోధుమపిండి. | శక్తి, మాంసకృత్తులు, కనిపించని కొవ్వు, పీచు, విటమిన్-బి, బి2, ఫోలిక్ యాసిడ్ |
| 2. ***పప్పుదినుసులు, కాయధాన్యం..*** శనగలు, మినుములు, పెసలు, కందులు, లెంటిల్ (పప్పుతో సహా) అలసందలు, బఠాణీలు, సోయా, చిక్కుళ్ళు తదితరమైనవి | శక్తి, మాంసకృత్తులు, కొవ్వు, విటమిన్- బి1 విటమిన్-బి2, ఫోలిక్ యాసిడ్, కాల్షియం, ఇనుము, పీచు |
| 3. ***పాలు, మాంసకృత్తులు*** పాలు, పెరుగు, వెన్న తీసిన పాలు, జున్ను | మాంసకృత్తులు, కొవ్వు, ఇనుము, బి.కాంప్లెక్స్, విటమిన్లు |
| 4. ***పండ్లు, కాయగూరలు*** మామిడి, జామ, టమాట, పండిన బొప్పాయి, నారింజ పుచ్చ, కొత్తమీర, మెంతికూర | కెరోటినాయిడ్లు, విటమిన్-సి పీచు, కనిపించని కొవ్వు, ఇనుము |
| 5. ***కొవ్వు, చక్కెర*** వెన్న, నూనెలు (వేరుశనగ, ఆవ, కొబ్బరి) చక్కెర, బెల్లం | శక్తి, కొవ్వు, ప్రధానమైన ఫ్యాటీయాసిడ్లు. |

సంప్రదాయం, ఆధునికత సహజీవనం చేస్తున్న ఈరోజుల్లో ఏం తినాలి, ఎంత తినాలి అనేది ఎంచుకోవడంలో చాలామంది తర్జనభర్జన పడుతున్నారు. చాలా మంది ఆహార పదార్థాలను ఎంపిక చేసుకోవడంలో ముందు చూపు ప్రదర్శించడంలేదు.

రుచికి ఇస్తున్న ప్రాధాన్యత, పోషక విలువలకు ఇవ్వడం లేదు. జీవనసరళిలో ఆహారపు అలవాట్లు అనూహ్యమైన మార్పులకు లోనవుతున్నాయి. ఈ మార్పులు ఆరోగ్యానికి హానికరంగా మారాయి. రిఫైన్డ్ చక్కెర, సాచ్యురేటేడ్ కొవ్వు, కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండి ఆహార పదార్థాల



SthanikaCol_July15.indd 18 01/08/15 6:07 PM

ను పరిమితికి మించి తీసుకుంటున్నారు. ఒకచోట కూర్చుని పనిచేసే సంస్కృతి బాగా పెరిగిపోయింది. ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయి. ఈ పరిస్థితులలో తీసుకుంటున్న ఆహారం అనారోగ్యానికి గురి చేస్తోంది. స్థూల కాయం, గుండె జబ్బులు, కొన్ని రకాల కేన్సర్లు, రక్తపోటు, మధుమేహం వంటివి దాడి చేస్తున్నాయి.

## వ్యాధులకు చెక్ పెట్టే పోషకాలు

ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రధానమైన పోషకాలను సమకూర్చుకోవాలి. ఆహారంలో అదనపు కేలరీలను సమకూర్చుకోవాలి. రోజూ వారీగా చేకూర్చుకునే శక్తి, వ్యయపరిచే శక్తికి సమంగా ఉండేలా చూసుకోవాలి. ఈ శక్తిని సమకూర్చుకోవడానికి కొవ్వు పదార్థాలు, పిండి పదార్థాలు, మాంసకృత్తులు ప్రధానంగా తోడ్పడుతాయి.

ముఖ్యంగా ఫ్యాటీయాసిడ్లు శరీరానికి అందాలంటే కనీస పరిమాణంలో (కేలరీల్లో సుమారు 10 శాతం) కొవ్వు కావలసి ఉంటుంది. అంటే ముఖ్యమైన ఎమైనొయాసిడ్లు సమకూరడం కోసం కనీస పరిమాణంలో (కేలరీలలో సుమారు 10 శాతం) మాంసకృత్తులు అవసరమవుతాయి. ఈ ప్రత్యేక అవసరాలు తీరిన తర్వాత శక్తి అవసరాలకు పిండి పదార్థాలు, కొవ్వులు, మాంసకృత్తులను పొందాలి.

ప్రధాన పోషకావసరాలు తీరడానికి రకరకాల ఆహార పదార్థాల ను తీసుకోవాలని, అలాగే వివిధ వనరుల ద్వారా కేలరీలలో 10 శాతం మాంసకృత్తులను, 10 శాతం కొవ్వు నుంచి సమకూర్చుకోవాలని పరిశోధనలు వెల్లడిచేశాయి. కేలరీలలో కనీసం 20 శాతం పిండి పదార్థాల నుంచి సమకూర్చుకోవాలి. పిండిపదార్థాలు శరీరం తనలోని మాంసకృత్తుల ను పిండి పదార్థాలుగా మార్చుకోవలసిన అవసరం లేకుండా చేస్తాయి. కెటోసిస్ రాకుండా కాపాడుతాయి.

కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నందువల్ల ఏర్పడే భౌతిక క్రియవల్ల కెటోసిస్ ఏర్పడే అవకాశముంది. ఇంకా 60 శాతం కేలరీలు మిగిలివుంటాయి. కేలరీలలో కొవ్వు ద్వారా లభించే శక్తి 20–25 శాతం మించకూడదు. దీనిలో కనీసం 1/4 నుంచి 1/3 భాగం పాలీ అన్ సాచ్యురేట్ ఫ్యాటీయాసిడ్ల నుంచి లభ్యం కావాలి.

కాబట్టి చంటి బిడ్డలు, పిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తక్కువ కొవ్వు, ఎక్కువ పిండి పదార్థాలు ఉండే ఆహారం తీసుకోవడం వల్ల పోషకాహారలోపం ఏర్పడే అవకాశముంది. ఒకచోట కూర్చునేవారికి ఎక్కువ కొవ్వు లేదా ఎక్కువ పిండి పదార్థాలు ఉండే ఆహారం వారికి ఎక్కువగా కెలోరీలు, తక్కువగా ప్రధాన పోషకాలు సమకురుస్తాయి. చురుగ్గా ఉండే పిల్లలు, క్రీడాకారులు, యువకులకు శక్తి ఎక్కువగా వినియోగమవుతుంది. వీరికి ఎక్కువ కేలరీలనిచ్చే ఆహారం అవసరమవుతుంది.



ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వ్యక్తులు ఎప్పటికప్పుడు తమ బరువును చెక్ చేసుకుంటూ ఉండాలి. అందుకు తగ్గట్టుగా ముఖ్యమైన పోషకాలు, శక్తి వనరులను తగినంతగా సమకూర్చే పుష్టికరమైన ఆహారంపై దృష్టి సారించాలి.

## పద్ధతిగా తింటే పండంటి ఆరోగ్యం

నాజూకుగా ఉండడానికి ప్రతి ఒక్కరూ తాపత్రయపడుతున్నారు. ఊబకాయానికి దూరంగా ఉండడానికి ప్రయత్నిస్తున్నారు. గ్రామీణ ప్రజల నుంచి నగర ప్రజల వరకు ప్రతివారు శరీర నగరాలలో సూర్యోదయానికి ముందే పార్కులు, బహిరంగ ప్రదేశాలన్నీ వాకర్స్‌తో కిటకిటలాడుతున్నాయి. ప్రతి ఒక్కరిలో ఆరోగ్య స్పృహ పెరిగింది. శారీరక వ్యాయామం చేసేవారి సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతోంది.

ఆధునిక వ్యాయామశాలలు (జిమ్‌లు) పుట్టుకొస్తున్నాయి. అధికులు యోగ, ధ్యానం పట్ల ఎక్కువ ఉత్సాహం చూపిస్తున్నారు. కానీ ఈ స్థాయిలో ఆహార పదార్థాలను ఆచితూచి ఎంపిక చేసుకోవలసిందే. ఆరోగ్యసూత్రాల ను కచ్చితంగా పాటించాల్సిందే.

## పండంటి ఆరోగ్యానికి పది సూత్రాలు..

- ★ శాకాహారం తీసుకోవడం ఉత్తమం. పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. మార్పు కోసం ఒక్కోసారి రొటీన్ భోజనం బదులు ఫ్రూట్ సలాడ్‌లు తీసుకోవడం మంచిది.
- ★ మాంసాహారం కింద వైట్‌మీట్, చికెన్, చేపలు తినవచ్చు. మాంసాహారం తిన్నవాళ్లు దాని దుష్ప్రభావాలు తగ్గించుకునేందుకు సలాడ్‌లు తినాలి. తెల్ల బ్రెడ్ బదులు బ్రౌన్ తినాలి.
- ★ వేపుడు పదార్థాలకు దూరంగా ఉండాలి. బాగా నూరిన, బేక్ చేసిన, ఉడకబెట్టిన లేదా ఆవిరిపై చేసిన లేదా తందూరి వంటకాలు తీసుకోవాలి.
- ★ తీపి పదార్థాలయిన జామ్‌లు, చాక్‌లేట్లు, కేకులు, స్వీట్లు, క్రీమ్‌తో తయారయ్యే పదార్థాలు వీలయినంత మేరకు తీసుకోకుండా ఉండడం మంచిది.
- ★ ధూమపానం, ఆల్కాహాల్‌కు దూరంగా ఉండాలి.
- ★ రోజూ తీసుకునే ఆహారంలో కొలెస్ట్రాల్ 300 మి.గ్రా. మించకుండా చూసుకోవాలి.
- ★ నిత్యం క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం అవసరం. నడకను మించిన వ్యాయామంలేదు. రోజూ ఓ గంట నడక అనేక రుగ్మతలను దూరం చేస్తుంది.
- ★ రక్తపోటు (బిపి), మధుమేహం (షుగర్) స్థాయిలను తరచుగా పరీక్షించుకోవాలి. వీటిని ఎప్పుడూ అదుపులో ఉంచుకోవాలి.
- ★ ఒత్తిడి నుంచి బయట పడేందుకు వారాంతంలో సకుటుంబంగా విహారయాత్రల్లో విశ్రాంతి పొందాలి. నిరంతర పని ఒత్తిడి కూడా వ్యాధులకు దారితీస్తుంది.
- ★ ఆహార నియమాలు పాటిస్తూ శరీరాన్ని అదుపులో ఉంచుకోవడం, మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడం ఎంతైనా అవసరం. ◆



SthanikaCol_July15.indd 19 01/08/15 6:07 PM


# జనాభా పెరుగుదలే అసలు సమస్య!

**ప్రపంచవ్యాప్తంగా పెరిగే జనాభా మానవ ఉనికిని అపఘాత వలయంలోకి నెడుతుందా అన్నట్లు ఉంది. ఐక్యరాజ్యసమితి ఇచ్చిన నివేదిక ప్రకారం 2100 ఏడాది కల్లా ప్రపంచ జనాభా 11 బిలియన్లపై పెచ్చుకి చేరనుంది. దీనిలో 10 శాతం మన దేశ జనాభా ఇప్పటికే ఉంది. అత్యధిక పెరుగుదల ఆఫ్రికాలో ఉండటం, ప్రస్తుతం ఉన్న 1 బిలియన్ జనాభా ఈ శతాబ్దం చివరికి నాలుగు బిలియన్లకు చేరుకోబోతుందట. దీనికి గల ముఖ్యకారణాలు నిర్లక్ష్యరాస్యత, నియంత్రణ పద్ధతులు పాటించకపోవడం వంటివి ఉన్నాయని ఐక్యరాజ్యసమితి పేర్కొంది.**

ఇక ఆసియాలో ప్రస్తుతం ఉన్న 4.4 బిలియన్ల జనాభా, 2050 సంవత్సరానికల్లా ఐదు బిలియన్లకి చేరుకోనుంది. ఇక ఉత్తర అమెరికా, ఐరోపా, లాటిన్ అమెరికాల్లో ఇంచుమించు ఒక బిలియన్ వరకు జనాభా ఉందని లెక్కలు చెపుతున్నాయి. ఇక మనదేశానికి వస్తే, ప్రతి 20 నుంచి 30 రోజులకి 10 లక్షల జనాభా పెరుగుతూ వచ్చిందని పోయిన సెన్సెక్స్ లెక్కల చూపాయి. దీనికి గల ముఖ్య కారణాలుగా సంతానోత్పత్తి శాతం మీద కుటుంబ నియంత్రణ మీద అవగాహన లేకపోవడం, నిరక్షరాస్యత ఎక్కువగా ఉండటం.

గత కొన్ని సంవత్సరాల నుండి పెరుగుతున్న స్త్రీ అక్షరాస్యతతో సంతానోత్పత్తి మనదేశంలో సగానికి పైగా తగ్గింది. 1996లో 5.7 శాతం ఉన్న సంతానోత్పత్తి 2009 సంవత్సరానికల్లా 2.7 శాతానికి చేరుకుందన్న నివేదికలు శుభసూచకాలుగా ఉన్నాయి.

2009లో ఆంధ్రప్రదేశ్, గోవా, తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, కేరళ, పంజాబ్, సిక్కింలలో జనాభా పెరుగుదల కనపడలేదు. కానీ బీహార్, ఉత్తరప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్లలో 3.5 శాతం పెరుగుదల ఉండటం



ఇది ముమ్మాటికీ నిరక్షరాస్యత వల్లే అని నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే ఆఫ్ ఇండియా పేర్కొంది.

మన జనాభా పెరుగుదల సింగపూర్, జపాన్, ఇరాన్‌ల జనాభా కంటే ఎక్కువని, పొరుగుదేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాల జనాభా కంటే తక్కువ అని తేలింది. ఏదేమైనా పెరిగే జనాభా మనదేశ ఆర్థికప్రగతికి భంగం కలిగించక మానదు అన్న విషయం ప్రస్ఫుటమవుతుంది. మన ఒక్కదేశమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పెరిగే జనాభాతోపాటు వ్యాధి బారిన పడే వారి సంఖ్య కూడా 2.3 బిలియన్లకు చేరుకుంది. ఈ సంఖ్య ప్రపంచ ఆర్థిక, వైద్య, సాంఘిక రంగాలను సంక్షోభంలో పడవేస్తుందన్న లాన్‌సెట్ మెడికల్ జర్నల్ నివేదికను ఐక్యరాజ్యసమితి జాగ్రత్తగా పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఈ రోజుల్లో ఏ విధంగా చూసినా ఎటువంటి లాభం చేకూర్చని జనాభా పెరుగుదలను అరికట్టే దిశగా ప్రభుత్వాలు ప్రజలు ఆలోచించాలి. కుటుంబ నియంత్రణ పద్ధతిపై అవగాహన పెంచుకోవాలి. ఇది స్త్రీ అక్షరాస్యత వల్లే సాధ్యం. ప్రభుత్వాలు స్త్రీ అక్షరాస్యతను పెంచే దిశగా ప్రజలను జనాభా నియంత్రణపై చైతన్యవంతులను చేసే దిశగా కదలాలి.

ఇక ఏ దేశ ప్రగతి అయినా ఆ దేశ సహజసంపద, వనరుల గరిష్ఠ ఉపయోగంపైన, ఆహార ఉత్పత్తి, మౌలికసదుపాయాల శక్తివంతమైన మానవవనరులపై ఆధారపడి జనాభా ఒక దేశ ఆర్థికాభివృద్ధి కేవలం భౌతికమైన సహజవనరులపైనేగాక మానవ వనరుల శ్రామికశక్తి, నైపుణ్యంమీద ఆధారపడుతుంది.

ప్రస్తుతం మనదేశ జనాభా పెరుగుదల చూస్తే 2035 నాటికి చైనా జనాభాను మించిపోతుందని విశ్లేషకుల అభిప్రాయపడుతున్నారు. ప్రపంచ జనాభాలో దాదాపు పద్దెనిమిది శాతం జనాభా కలిగిన భారతదేశంలో గడిచిన దశాబ్దపు రెండవ అర్ధభాగం నుండి నెమ్మది నెమ్మదిగానే ఉందనే చెప్పాలి. ప్రపంచ జనాభాకు ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 కోట్ల మంది పిల్లలు అదనంగా చేరిపోతున్నారు. ప్రస్తుతం జననాల రేటు ఇదేవిధంగా కొనసాగితే వచ్చే 2050 నాటికల్లా ప్రపంచ జనాభా 1000 కోట్లకు చేరుకుంటుందని అంచనా.

ప్రస్తుతం ప్రపంచ జనాభా సుమారుగా 665 కోట్లు జనాభా లెక్కల వార్తా సంస్థ నివేదికననుసరించి ప్రపంచ జనాభాలో చైనా మొదటిస్థానంలో, భారతదేశం రెండవస్థానం, అమెరికా మూడవస్థానం, ఇండోనేషియా, బ్రెజిల్,రష్యా, నాలుగు, ఐదు స్థానాలను ఆక్రమించుకొన్నాయి. జనాభారీత్యా భారతదేశం ప్రపంచంలోనే రెండవ అతిపెద్దదేశం. భారత జనాభా వివిధ జాతులతో సమ్మిళితమై ఉంది.

జనాభా పెరుగుదలకు రెండు హేతువులున్నాయి. అవి నికరంగా ఏర్పడే జనాభావృద్ధి, వలసలో నికరంగా ఏర్పడే వృద్ధికరమైన జననాల రేటు మరణాలరేటు కంటే అధికంగా ఉండడమే జనాభా వ్యవస్థకి మూలం. రోజురోజుకు జనాభా పెరగడం వలన అనేక సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి. సంతానం పరిమితమైతే సంతోషకరమేగాని విచారకరం కాదు. ఆడపిల్లపుట్టినా మగ పిల్లవాడు పుట్టినా సంతోషంగా



SthanikaCol_July15.indd 20 01/08/15 6:07 PM

# ప్రపంచ జనాభా పెరుగుదల

మనిషికి మనిషి తోడు అవసరం. మనిషి సుఖ జీవనానికి సంఘం ఎంతగానో తోడ్పడుతుంది. ఈ సృష్టిలోని ప్రతి వస్తువు మనిషి జీవితానికి ఉపయోగపడేదే. పుట్టినవాడు చావక తప్పదు. జీవమున్నవరకు జీవితాన్ని సంతోషంగా గడపాలి. మనం పోయాక ఏమి జరుగుతుందనే దానికంటే మనం - జీవించి ఉండగా ఏమైన చేశామా లేదా! మనం మనకు కూడా ఉపయోగపడకుండా పోయామా అనే మీమాంసా ప్రతి ఒక్కరికి వస్తుంది. అందుకే మనం కూడా తోటివారికి ఉపయోగపడగలగాలి.

నేడు జనాభా పెరుగుతూపోతుంది. ఇప్పటికే ఏడున్నర బిలియన్లకు చేరింది. భారతదేశ జనాభా కూడా 128.5 కోట్లకు చేరి, రెండోస్థానంలో నిలిచింది. మన తెలంగాణ రాష్ట్ర జనాభా కూడా పెరిగింది. గత ఏడాది కాలంలో వనరులు పెరగకపోయిన జనాభా పెరిగింది. నియంత్రించేందుకు ప్రయత్నం జరిగింది. జరుగుతూ ఉంది. దేశంలో జనాభా పెరిగేందుకు కారణాలు చాలా ఉన్నాయి. వాటిలో 1. నిరక్షరాస్యులు ఎక్కువగా ఉండడం 2. ప్యూబర్టి కాలం - 19 నుండి 59 వరకు పిల్లలను కనవచ్చును. 3. అవగాహనలేమి 4. పేదరికం 5. మరో మనిషి వలన ఆర్థిక స్థితిని పొందవచ్చునే ఆశ. ఇంకా ఎన్నో... 1947 లో 35.6 కోట్ల జనాభా నేడు 128.5 కోట్లకు చేరింది.

భారతదేశమే మొట్టమొదట జనాభా నియంత్రణ విధానాన్ని గూర్చి ఆలోచించింది. అయినా ఇంకా జనాభా పెరుగుతూనే ఉంది. అందుకు విశ్వాసం, మత స్వేచ్ఛా నినాదంతో ముందుకు నడుస్తున్నాం. తగినంత జనాభా కలిగి ఉండటం వలన నిలకడగాను అభివృద్ధిని సాధించవచ్చు.

తెలంగాణ రాష్ట్ర మొత్తం జనాభా 3.56 కోట్లు. వీరందరి జి.డి.పి. స్థాయిని పెంచాలి. ఆమోదయోగ్యమైన వసతులు కల్పించాలి. గ్రామీణులు దేశంలో అధికం. అరుణాచల్‌ప్రదేశ్‌లో 33 వేల కుటుంబాలు ఉండగా, యు.పి.లో 5,05,7805 కుటుంబాలు వ్యవసాయం మీద జీవిస్తున్నారు. పల్లెల్లో ఇంకా 75 శాతం కుటుంబాలున్నాయి. 30 శాతం కుటుంబాలు ఎస్.సి, ఎస్.టి.వే.

### తెలంగాణాలో జనాభా

మొత్తం 3,51,93,978. పురుషులు 1,77,04,078, మహిళలు 1,74,98,900 నిష్పత్తి 988:1000 జనసాంద్రతతో కి.మీ. 307 మంది. అక్షరాస్యులు (2011) 2,07,87,228. ఎక్కువ జనాభా కలిగిన జిల్లా : రంగారెడ్డి. తక్కువ జనాభా కలిగిన జిల్లా : నిజామాబాద్. గ్రామీణ జనాభా 215.85 లక్షలు. ఎక్కువ గ్రామీణ జనాభా జిల్లా : మహబూబ్‌నగర్. లోక్ సభ స్థానాలు - 17, రాజ్యసభ స్థానాలు -7, అసెంబ్లీ స్థానాలు - 119.

నివాస గ్రామాలు : 10,128, రెవెన్యూ గ్రామాలు : 10,761. నివాసంలేని గ్రామాలు: 633. గృహాలు 83.58 లక్షలు.

*- సి.ఎం.పి.*

పెంచి సత్ పౌరులుగా తీర్చిదిద్దటం ముఖ్యం. పిల్లలు ఎక్కువైనకొద్దీ కుటుంబం ఆదాయం కుదించుకొనిపోతుంది. బిడ్డలకు సరియైన పోషణ ఉండదు. పౌష్టికాహారం అందించలేరు.

మనదేశంలోని సాంఘిక పరిస్థితులు ఇంతవరకు పితృస్వామ్యంలోనే గత శతాబ్దాకాలంగా కొనసాగుతున్నది. నేషనల్ ఫ్యామిలి హెల్త్ సర్వే మేరకు దేశంలోని మొత్తం మహిళలలో సుమారు నాల్గవ వంతుమంది అమ్మాయిల కంటే ఎక్కువ మంది అబ్బాయిలే తమకు కావాలనే అభిప్రాయం వెల్లడించారు.

1970లోనే ఒక్కరు చాలు అన్న విధానాన్ని అమలుచేసి తద్వారా 1978-2008 మధ్యకాలంలో 40 శాతం తక్కువ పెరుగదల సాధించింది. ఇదే విధానాన్ని భారతదేశం కూడా కులమతాలకూ, మూఢనమ్మకాలకూ అతీతంగా ఆలోచించి ఇటు ప్రజలు, అటు ప్రభుత్వాల చిత్తశుద్ధితోపాటు ఉక్కుపాదంతో జనాభా నియంత్రణ పథకాలను విధానాలను అమలుపరిచితే జనస్థిరీకరణ తథ్యం.

ప్రపంచంలో అనేక దేశాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో జనాభా సమస్య అతిముఖ్యమైనది. చైనా పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని 25 సంవత్సరాల క్రితమే 'వన్ ఆర్ నన్' ఒక్కరు చాలు లేదా ఎవ్వరూ వద్దు అనే నినాదంతో నియంత్రణా చర్యలు చేపట్టింది. అధికమంది పిల్లల్ని కంటే ఆ భారం దేశానిదేనని వాదించి కఠినతరంగా జనాభాను అదుపుచేసింది.

అమెరికా దేశంలో కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించే వారందరికీ ఆ దేశం రాయితీలు ప్రకటించింది. సింగపూర్ ప్రభుత్వం ఫ్యామిలీప్లానింగ్ అంటే పాపులేషన్ బోర్డును ప్రారంభించి రాయితీలు ప్రకటించింది. ఈజిప్ట దేశంలో జాతీయ కుటుంబ నియంత్రణ పథకాన్ని అమలులోకి తెచ్చింది. ఒకరులేక ఇద్దరు చాలు అన్న అంశాన్ని ప్రపంచంలో అనేక దేశాలు విశేషంగా ప్రచారంలోకి తెచ్చి జనాభాను అదుపుచేసే పనిలోపడింది.

మనదేశంలో ప్రమాదకరస్థాయికి చేరుకున్న జనాభివృద్ధి రేటు అసాధారణ స్థాయిలో ఉన్న జనసంఖ్య, జన విస్ఫోటాన్ని అంతం చేయకపోతే ఆరోగ్యసంరక్షణ నాణ్యమైన ఆహారం, ఉన్నత ప్రమాణాల విద్య, నివాస ఆవాస భద్రత, మంచినీళ్ల పారిశుద్ధ్యం ఆరోగ్యకర పర్యావరణం భారత్‌కు సర్వతోముఖాభివృద్ధి అసాధ్యం అనే విషయం నిర్వివాదం. హద్దూ, అపూ లేకుండా పెరిగే జనాభా మనదేశానికి ఒక శాపంగా తయారైంది. పెరుగుదల ఇదే స్థాయిలో కొనసాగితే 2025 నాటికి చైనా జనాభాను అధిగమించి దాదాపు 148 కోట్ల జనాభాతో ప్రపంచంలోనే ప్రథమ స్థానాన్ని ఆక్రమిస్తుందని 2009లో అమెరికా విశ్లేషించింది.

ఈ నాటికీ ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రాల జనాభా అమెరికా జనాభా కంటే మరీ ఎక్కువ. మనదేశంలో సెన్సస్ కార్యక్రమాలను క్రమబద్ధంగా 10 ఏళ్లకొకసారి నిర్వహిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చేనాటి నుంచి ఈనాటి వరకు పరిశీలిస్తే ఆ రోజు భూమిపై ఆధారపడి జీవించే ప్రజలు ఈ రోజుకీ ఐదు రెట్లు పెరిగారు. జనాభా పెరుగుదల రేటును తగ్గించకపోతే. మనదేశంలోని జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు సమగ్రాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో వెనుకబడి ఉన్నాయి.

*- ఎన్.పి.ఆర్.*



SthanikaCol_July15.indd 21 01/08/15 6:07 PM



# పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రజల అవసరాలను తీర్చటానికి సమర్థవంతగా ఉపయోగించాల్సిన అవసరం

**నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం సమర్థవంతమైన ప్రణాళిక వికేంద్రీకరణ, గ్రామాభివృద్ధి, స్థానిక సంస్థలను బలోపేతంగా ప్రజల అవసరాలను తీర్చుటకు కృషి చేస్తుందని పంచాయతీరాజ్ గ్రామాభివృద్ధి శాఖ ఐటి శాఖల మంత్రి శ్రీ కె. తారక రామారావు అన్నారు. ఆయన జూన్ 28న పంచాయతీరాజ్ వ్యవస్థపై బ్రెయిన్ స్టార్మింగ్ (మేధో మధనం) సమావేశాన్ని ప్రారంభించి ప్రసంగించారు.**

నూతన రాష్ట్రమైన తెలంగాణలో వాటర్‌గ్రిడ్ ప్రణాళికల (మన ఊరు-మన ప్రణాళిక)తో సమర్థవంతంగా ముందుకు నడుస్తుందని శ్రీ రామారావు వివరించారు. క్రిందిస్థాయి గ్రామాలకు కావాలసిన ఆర్థిక సహాయం పెన్షన్స్‌కు 4000 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని, అంతేగాక గ్రామపంచాయతీలు 26% పన్నులు వసూలు చేయడం ద్వారా 264 కోట్ల రూపాయలు సేకరించిందని అన్నారు. గ్రామాలలో హరిత విప్లవం ద్వారా 230 కోట్ల మొక్కలను నాటడం జరుగుతుందని మంత్రి చెప్పారు.

తెలంగాణ రాష్ట్రంలో 4.20 లక్షల స్వయంసేవక్ సంఘాలు పనిచేస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయుచున్నవని పిఆర్ మంత్రి శ్రీ తారక రామారావు వివరించారు. పలు పథకాలు అమలు చేయటం ద్వారా స్థానిక సంస్థలను బలపరచడం జరుగుతుందని మంత్రి వివరించారు. ఈ-పంచాయతీ, తదితర పథకాలను విజయవంతంగా పనిచేస్తుందని కేటిఆర్ వివరించారు.

అంతకు ముందు తెలంగాణ పంచాయతీరాజ్ కార్యదర్శి శ్రీ రేమండ్ పీటర్, ఐఎఎస్ మాట్లాడుతూ, బ్రెయిన్ స్టార్మింగ్ సెషన్ రాష్ట్రంలో పంచాయతీ వ్యవస్థలను పటిష్టం చేయటానికి కృషి చేస్తున్నాయి. వాటిని అదే స్థాయిలో తీర్చేదిద్దేందుకు సూచనలు చేయటానికి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.

## పి.ఆర్.ఐపై మేధోమధనం

గ్రామీణాభివృద్ధి కమీషనర్ మరియు టిసిపార్డ్ కమీషనర్ శ్రీమతి అనిత రామచంద్రన్ ఐఎఎస్, తన పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌లో తెలంగాణ గ్రామీణాభివృద్ధి వాస్తవాలను వివరిస్తూ గ్రామ పంచాయతీలు పన్నులు వసూలు చేయడంలో ఎంతో ముందున్నాయని అన్నారు.

అంతకుముందు కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ, వికేంద్రీకరణ ద్వారా గ్రామ పంచాయతీలను ఆర్థికాభివృద్ధిలో బలపరచాలని 13వ ఆర్థిక ప్రణాళిక నిధులను ఖర్చు చేయడం జరుగుతుందని, నిధులను కేంద్రం అందిస్తుందని చెప్పారు.

పశ్చిమ బెంగాల్ మాజీ గ్రామీణాభివృద్ధి కార్యదర్శి ఎం.ఎన్.రాయ్ మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధిని వికేంద్రీకరణ ద్వారా సాధించడం జరిగిందని, సాధికారితను గ్రామాలకు కల్పించి సర్పంచులను పథకాలను అమలు చేయునట్లు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ సెక్రటరీ టి. రఘునందన్ ఐఎఎస్, (రిటైర్డ్) కేరళ ఎస్ఐఆర్‌డి డైరెక్టర్ మాట్లాడుతూ, కేరళ స్థానిక స్వపరిపాలన 1990లో ఎంతో సార్థకత పొందిందని అదేవిధంగా తెలంగాణ కూడా తమ నూతన గ్రామపంచాయతీ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలు పలువురు పంచాయతీరాజ్ శాఖలో నిపుణులు పంచాయతీ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను టి.ఎస్.ఐ.పి.ఎ.ఆర్.డి. సమన్వయం చేసింది.



SthanikaCol_July15.indd 22 01/08/15 6:07 PM

# పసిబిడ్డలు - పోషకాహారం




**'మన అవసరాల్లో ఎన్నింటినైనా వాయిదా వేసుకోవచ్చు. పిల్లలకు పోషకాహారం వంటి అత్యవసరాన్ని విస్మరించడం, వాయిదా వేయడం, జాప్యం చేయడం అంటే-అది నేరపూరిత నిర్లక్ష్యం, సామాజిక మహాపరాధం' అనేవారు 'నోబుల్' పురస్కార గ్రహీత, బాలల ఆరోగ్య పరిరక్షణోద్యమ ప్రచారకర్త మిస్ట్రాల్.**

లాటిన్ అమెరికాలోని చిలీకి చెందిన ఆ రచయిత్రి వ్యాఖ్యానించినట్లు- ఆరోగ్యవంతులైన బాలబాలికలే ఏ దేశానికైనా విలువైన సంపద. చేతికి అందింది నోటివరకు చేరకపోవడం, ఒక వేళ నోటికందినా ఆ ఆహారంలో పోషక విలువలు లోపించడమే పలు దేశాల చిరకాల చేదు అనుభవాలు!

శిశుసంరక్షణ విషయంలో అనేక వైకల్యాలు, వైఫల్యాలు పోగుపడిన ఇండియాలో పోషకాహారానికి సంబంధించిన జిల్లాస్థాయి పరిశీలన (సర్వే) జరిగి పుష్కరకాలం దాటింది! పొరుగుదేశాలైన బంగ్లాదేశ్, పాకిస్థాన్, నేపాల్ క్రమంతప్పక సర్వేలు నిర్వహిస్తూ తమ దేశాల్లోని స్థితిగతుల మెరుగుదలకు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నాయి.

భారత్‌లో ఏళ్ల తరబడి ఆ ఊసే లేకపోవడం ప్రభుత్వ నిష్క్రియకు ప్రబల నిదర్శనం. జాతీయ పోషణ మిషన్ (ఎన్ఎన్ఎం) ఎప్పుడో 2003లోనే ఏర్పాటైనా- దేశంలోని ఆరేళ్లలోపు బాలల్లో 42 శాతం మంది పోషణ లేమితో బాధపడుతున్నారని, ఇది ప్రపంచంలోనే అధికమని ఇటీవలే గుర్తించారు. ఈ వైఫల్యాల చరిత్రను తుడిపి, రాత మార్చి సరికొత్తగా లిఖించాలన్నదే నేడు నరేంద్ర మోదీ ప్రభుత్వ అభిమతం. ఈ కృషిలో భాగంగానే, పోషకాహారలేమితో తల్లడిల్లుతున్న పిల్లలు 30 శాతం, పరిస్థితి తీవ్రంగా ఉన్నవారికి 50 శాతం అదనంగా పోషకాలు అందించేందుకు మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ సిద్ధమవుతోందిప్పుడు!

## బాధాకర వాస్తవాలు

ప్రపంచబ్యాంకు కల్పించే 75 శాతం వాటాధనంతో, కేంద్రప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక ప్రాజెక్టు ఇది. సమీకృత శిశు అభివృద్ధి పథకం(ఐసీడీఎస్) ద్వారా అమలయ్యే ఈ వినూత్న కార్యక్రమంలో 'ఆశా' వంటి సామాజిక ఆరోగ్య కార్యకర్తల సేవలను పూర్తిగా వినియోగించుకుంటారు. దేశవ్యాప్తంగా ఎంపికచేసిన 162 జిల్లాల్లో నిర్వహించనున్న ఈ పథకం ఎన్నో ఆశలు రేకెత్తిస్తోంది. దీనితోపాటు, పోషకాహారం కొరవడిన పిల్లలందరి సమాచారాన్నీ 'ట్యాబ్' లలో నిక్షిప్తం చేయాలని కేంద్ర సర్కారు తాజాగా నిర్ణయించడం మరో కీలక పరిణామం.

బాధిత బాలల స్థితిని పర్యవేక్షించేందుకు ఇంతవరకు ఉన్న వ్యవస్థను మార్చడం, రూ.18 వేల కోట్లు వ్యయమయ్యే 'ఎన్ఎన్ఎం'లో భాగంగానే 23 లక్షల మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం ప్రధాన అంశాలు. రాతపూర్వక వివరాల నమోదులో లోటుపాట్ల నివారణకు అనువుగా, 'ట్యాబెట్లు'గా వ్యవహరించే 'అరచేతి కంప్యూటర్ల'ను ఇక వినియోగిస్తారన్న మాట!

రేపటి పౌరులైన నేటి బాలల వ్యధార్త జీవిత యధార్థ దృశ్యాలను పరికిస్తే-ప్రభుత్వాలు చేయాల్సింది ఇంకెంతో ఉందనడంలో మరో మాట లేదు. ఐక్యరాజ్యసమితికి అనుబంధ విభాగమైన 'యునిసెఫ్'తో కలిసి భారత్ 2013-14లో ఓ పరిశీలన నిర్వహించింది. అంతకుముందు ఎనిమిదేళ్లనాటి పరిస్థితితో పోలిస్తే బరువు తక్కువ పిల్లల సంఖ్య 45.1 శాతం నుంచి 30.1 శాతానికి తగ్గినట్లు ప్రకటించినా, వాస్తవాలు వేరు!

ప్రపంచబ్యాంకు అంచనాల ప్రకారం, బరువు తక్కువ పిల్లల సమస్య ఇతర ప్రపంచ దేశాలకన్నా భారత్‌లోనే అత్యధికం. చైనాలో అది అయిదు శాతం లోపు ఉంటే, ఇక్కడ దాదాపు 46 శాతం. మూడేళ్లలోపు పిల్లల్లో 47 శాతం మంది వయసుకు, ఎత్తుకు తగినంత బరువులేక అల్లాడుతున్నారు. పోషక విలువలున్న ఆహారం లభించనందువల్లనే పిల్లలు తక్కువ బరువుతో సతమతమవుతున్నారని స్వచ్ఛంద సంస్థలు చెబుతున్నాయి. ఇండియాలో సగానికిపైగా బాలల మరణాలకు అదే మూలకారణమని 'యునిసెఫ్' నివేదిక గతంలోనే హెచ్చరించింది. పట్టణప్రాంతాల్లోని పిల్లల్లో ఇంచుమించు సగంమంది - విటమిన్లు, ప్రొటీన్లు ఉన్న ఆహారానికి నోచుకోవడం లేదని 2010లో ఢిల్లీ వేదికగా ఏర్పాటైన 'బాలల ఆరోగ్య హక్కుల సంరక్షణ వేదిక' సదస్సు స్పష్టీకరించింది.

ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ పోషకాల లేమిని 'పోషకాహార లోపం'గా నిపుణులు నిర్వచిస్తున్నారు. ఈ లోపంతో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న శిశువుల్లో ప్రపంచంలో మూడోవంతు మంది భారత్‌లోనే ఉన్నారు. అంతేకాక మూడింట ఒక వంతు బాలలు దీర్ఘకాలిక పోషకాలు లోపించి గిడసబారిపోతున్నారు. అయిదేళ్లలోపు వారిలో 52 శాతం మరణాలు పౌష్టికాహార కొరత వల్లనే దాపురిస్తున్నాయి. రక్తహీనత వంటి బాధలు పెరిగి, వ్యాధినిరోధక శక్తి తరిగి పసివాళ్లు తలకిందులవుతున్న తీరు దేశ ఆరోగ్య వ్యవస్థ దురవస్థను బయటపెడుతోంది.

సంపూర్ణ పోషకాహారంగా భావించే తల్లిపాలు కేవలం 46 శాతం శిశువులకే దక్కుతుండటం మరెంతో విషాదకరం. సరైన తిండి లభించక రుగ్మతల బారినపడుతున్న ఏడేళ్ల లోపువారు దేశంలో 2.4 కోట్ల మందికి పైగా ఉన్నారు. 'ఐసీడీఎస్'కి సంబంధించి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అంగన్‌వాడీలు ప్రారంభమై నాలుగు దశాబ్దాలు కావస్తోంది. యూపీఏ




SthanikaCol_July15.indd 23 01/08/15 6:07 PM

గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ విధులను, అధికారాలను ప్రజలకు సేవలందించేందుకు ఉపయోగించి, ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చూడాలని టిసిపార్డ్ జాయింట్ డైరెక్టర్ కె.యాదయ్య అన్నారు.

ఆయన జూలై 13న తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శిక్షణ సంస్థలో 4వ బ్యాచ్ పంచాయతీ



# గ్రామపంచాయతీ కార్యదర్శులు చట్టం పరిధిలో పనిచేస్తూ ప్రజలకు సేవలనందించాలి !

కార్యదర్శుల శిక్షణను ప్రారంభించి మాట్లాడుతూ, ఈ ఫౌండేషన్ కోర్సులో పి.ఆర్ కార్యదర్శులు సేవలు ఏ విధంగా ప్రజలకు అందించాలి, వారి అధికారాలు విధులు మరియు వాటిని ఎదుర్కొనే సవాళ్ళన్నింటికి తగిన పరిష్కారాన్ని ఈ రెండు వారాల శిక్షణలో వివరించడం జరుగుతుందని వివరించారు. శిక్షణలో సామర్థ్యాన్ని పెంచటానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మాజీ పి.ఆర్. అడిషనల్ కమీషనర్ ఎ. శంకర్‌రెడ్డి తన మొదటి లెక్చర్ ప్రజాస్వామిక వికేంద్రీకరణ పంచాయతీరాజ్‌లో ఏ విధంగా ఉంది అనే అంశాన్ని గూర్చి వివరించారు. సిడిపిపి విభాగం ఇన్‌చార్జీ శ్రీ లింబగిరిస్వామి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

హయాంలో వాటి విస్తరణ చతికిలపడటాన్ని సర్వోన్నత న్యాయస్థానం లోగడే ప్రశ్నించింది. ఇప్పటికీ 62 శాతం అంగన్‌వాడీలకు సొంత భవనాలు, 40 శాతానికి పైగా కేంద్రాలకు వంట వసతులు లేవు. అమృత హస్తం, కిశోర్ శక్తి, మధ్యాహ్న భోజన పథకం, జవహర్ బాల ఆరోగ్య రక్ష, బాల స్వస్థ.. ఇలా పేర్లు అనేకం ఉన్నా అమలు తీరు అంతంతమాత్రమే!

విస్తృత ప్రయోజనాలు ఆశించి రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఏర్పాటు చేసిన 45 ప్రత్యేక కేంద్రాలను నేటికీ సిబ్బంది కొరత వేధిస్తోంది. ఈ సమస్యల పరిష్కారానికి స్త్రీ-శిశు అభివృద్ధిశాఖతో పాటు కుటుంబ సంక్షేమం, ఆరోగ్య, రక్షిత నీటిసరఫరా, ఇతర విభాగాల మధ్య సహకార సమన్వయాలు బహుముఖంగా విస్తరించాలి.

పోషకాహార రంగ నిపుణులు సూచిస్తున్న 'సూక్ష్మ స్థాయి ప్రణాళిక'ను ఆచరణకు తెస్తే, ఏలికలు ఆశించినవి క్షేత్రస్థాయి నుంచే నెరవేరతాయి. బాలల ఆహార భద్రత కోసం ప్రత్యేక యంత్రాంగాలను రూపొందించి, ముమ్మర పనులతో ఉరకలెత్తించాలి. గ్రామాలవారి సంఘాలను



ఏర్పాటు చేసి- ప్రజాప్రతినిధులతో పాటు ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు, సేవాసంస్థలవారికి భాగస్వామ్యం కల్పించడం ముఖ్యావసరం. ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ సేవాసంఘాల ఉమ్మడి కృషి బాలల భవితకు తిరుగులేని భరోసా అందిస్తుంది.

## పరిష్కారాలపై దృష్టి

తెలంగాణలో అమలవుతున్న 'జననీ శిశు సురక్ష' సమర్థ అమలుపైనే పోషకాహార కొరతను అధిగమించడం ఆధారపడి ఉంది. సమస్యకు పరిష్కారమెప్పుడో ఇంకా అంతుపట్టడం లేదన్న జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే సంస్థ వ్యాఖ్యను పూర్వపక్షం చేయాలంటే, రూపొందించుకున్న పదునైన వ్యూహాలతో ముందుకు కదలాల్సిందే!

ఇరుగుపొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కేరళలతోపాటు-సిక్కిం, మణిపూర్ ప్రభుత్వాలు తమదైన ముద్రతో పౌష్టికాహార సమస్యను ఎదుర్కొంటున్నాయి. వాటి స్ఫూర్తితో తెలంగాణలోని 18.2 లక్షల మంది బాలలకు 30,000 అంగన్‌వాడీల ద్వారా పోషకాహారం అందించే 'ఆరోగ్య లక్ష్మి' వంటి పథకాల అమలు ఊపందుకోవాలి.

మూడేళ్ల లోపు పసిబిడ్డలకు 'బాలామృతం' పేరిట పోషకాలు అందించాలని తెలంగాణ సర్కారు తాజాగా సంకల్పించింది. వ్యయభారాలకు వెనకాడకుండా గ్రామసీమల్లోని పేదపిల్లలకు పాలపొడి, గోధుమ వంటి పుష్టికర పదార్థాల పొట్లాలను సరఫరా చేసేందుకు ఇటీవల ప్రభుత్వం ముందుకొచ్చింది. సరైన ప్రణాళిక, సకాల ఆచరణ వల్లనే ఏ ప్రభుత్వ లక్ష్యసాధనైనా పరిపూర్ణమవుతుందన్నది 'అంతర్జాతీయ ఆహార విధాన పరిశోధన సంస్థ' దశాబ్దం కిందట భారత్‌కు చేసిన సూచన.

*- టి.సి.పార్డ్*



SthanikaCol_July15.indd 24 01/08/15 6:07 PM

# ప్రజా భాగస్వామ్య ప్రణాళిక

**ప్రజా భాగస్వామ్య జిల్లా ప్రణాళిక అమలుకు గాను విస్తృతంగా చేపట్టవలసిన సంస్కరణలను గురించి ప్రత్యేక బృందం (టాస్క్‌ఫోర్స్) నివేదిక వివరిస్తుంది. స్థానిక సంస్థలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు మొదలు జిల్లాస్థాయి అధికారులు, సాంకేతిక మద్ధతు సంస్థలు, పర్యవేక్షకులు, సాంకేతిక నైపుణ్యాన్ని అందించే వారితో సహా జిల్లా ప్రణాళికా ప్రక్రియలో భాగస్వాములైన వారందరికీ తెలుస్తుంది.**

మనం ప్రస్తుతం స్థానిక ప్రభుత్వాలను మరింత పటిష్టం చేసే దిశలో పథకాల అమలులో సంస్కరణల వల్ల ప్రజా భాగస్వామ్య జిల్లా ప్రణాళిక వికేంద్రీకరణ ఊపందుకుంటున్న కీలక స్థితిలో ఉన్నాం. దీనికి తోడు ఎంతో కాలంగా మనం చెప్పుకుంటున్న ప్రజా భాగస్వామ్య ప్రణాళిక దార్శనికత (విజన్)ను దేశమంతటా సమర్ధవంతంగా అమలు చేయడానికి సమాచార, వార్తాప్రసార సాంకేతిక నైపుణ్యంలో వస్తున్న వినూత్న మార్పులు ఎంతో వీలు కల్పిస్తున్నాయి.

స్థానిక ప్రభుత్వాల సారధ్యంతో కింది స్థాయి నుండి పై స్థాయి వరకు ప్రజా భాగస్వామ్య ప్రణాళిక అమలుకు, అందువల్ల వారు స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ఆయా ప్రాంతాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలను తయారు చేయడానికి ప్రస్తుత సమయం ఎంతో అనువుగా వుంది.

ఈ ప్రక్రియ ప్రజలలో ప్రబలమైన యాజమాన్య భావనను పెంపొందిస్తుంది. అందువల్ల ప్రణాళికల అమలు ద్వారా మరింత మెరుగైన ఫలితాలు చేకూరుతాయి. ఈ పుస్తకంలో సూచించిన పద్ధతులను అమలు చేయడం ద్వారా ప్రణాళిక ప్రక్రియలో ఆశిస్తున్న మార్పులు ఇవి:

- ★ పట్టణాలు, పల్లె ప్రాంతాలలో ప్రణాళికా విభాగాల వారీగా ప్రస్తుత పరిస్థితి విశ్లేషణ.
- ★ స్థానిక సంస్థలకు సంక్రమించిన అన్ని విభాగాల కార్యకలపాలను పరిగణనలోకి తీసుకుని, విభాగాల వారీ ప్రణాళికను స్థానిక ప్రభుత్వాల వారీ ప్రణాళికగా మార్పు చేయడం;
- ★ ప్రజారోగ్యం, పౌష్టికత, విద్య, పారిశుద్ధ్యం వంటి వాటిని మరింత మెరుగుపరచడం, మరింత మెరుగైన జీవన పరిస్థితులను కల్పించడం, జీవనోపాధి అవకాశాలను పెంపొందించడం, వ్యవసాయోత్పత్తి, ఉత్పాదకత వృద్ధి పొందేలా చూడటం, సామాజిక భద్రత కల్పన వంటి వాటితో సహా అభివృద్ధిలో కొన్ని ఉమ్మడి లక్ష్యాల సాధనకు సమన్వయ పూర్వక ప్రయత్నాలు చేయడం. వీటి గురించి ప్రణాళికా విభాగాలు పూర్తిగా అవగాహన చేసుకుని వాటిని ప్రాధాన్యీకరించడం; అంతేకాక,
- ★ జాతీయ, రాష్ట్ర ప్రణాళికలు, వాటి ప్రాధాన్యతలకు అనుగుణంగా మరింత పారదర్శకమైన అనుసంధాన్ని కలిగి ఉండటం.

ప్రజా భాగస్వామ్య జిల్లా ప్రణాళికలో పలు దృక్కోణాలున్న సంగతి అందరికీ తెలిసిందే. స్పష్టమైన చర్యల క్రమాన్ని పాటించడం వల్ల ఎన్నో మెరుగైన ఫలితాలుంటాయి. ప్రజా భాగస్వామ్య ప్రణాళికా క్రమాన్ని ఐదు ప్రధాన అంశాలు ప్రభావితం చేస్తున్నాయి.

- ★ రాజ్యాంగంలో నిర్దేశించిన విధంగా స్థానిక సంస్థలకు ఇప్పటికీ సాధికారత లభించలేదు. అందువల్ల వాటికీ, సంబంధిత ప్రభుత్వ శాఖలకు, స్థానిక సంస్థలు, సమాంతర సంస్థలకు మధ్య విధుల నిర్వహణ, అమలు విషయంలో ద్వంద్వత్వం లేదా, రెండు మూడు శాఖలు ఒకే పని చేయడం వంటివి కొనసాగుతున్నాయి. అలాంటి ప్రతి సంస్థా ప్రణాళికలో ముఖ్యపాత్ర పోషించవలసి వున్నందున అలాంటి ప్రతి సంస్థనూ మేము ప్రత్యేక ప్రణాళికా విభాగంగా పరగణిస్తున్నాము.
- ★ స్థానిక ప్రభుత్వాలలో పలు స్థాయిలున్నాయి. గ్రామీణ ప్రాంతాల విషయంలో అయితే జిల్లా, మధ్యస్థాయి, సంఘాలు,వార్డు స్థానిక సభల వంటి స్థాయిలున్నాయి.
- ★ ఆరోగ్యం, విద్య, పౌష్టికాహారం, పారిశుద్ధ్యం, జీవనోపాధులు, వాటర్‌షెడ్‌లు, అడవుల అభివృద్ధి వంటి ముఖ్యమైన అభివృద్ధి రంగాలలో ఎన్నో ప్రభుత్వ విభాగాలు, మరెన్నో సంస్థలు, బృందాలు వేటికవే స్వతంత్రంగా పనిచేస్తున్నాయి.
- ★ వివిధ పథకాలు కార్యక్రమాల అమలుకుగాను జిల్లాకు ప్రణాళిక, ప్రణాళికేతర నిధులు, కేంద్ర, రాష్ట్ర పథకాలకు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు స్థానిక నిధుల వంటి ఎన్నో మార్గాల ద్వారా నిధులు అందుతున్నాయి.
- ★ జిల్లా ప్రణాళిక ద్వారా తమ ఆశలు, ఆకాంక్షలు, సమస్యలు తీరాలని కోరుకునే ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు స్వయం సహాయక బృందాలు, సహకార సంఘాలు, యువజన, మహిళా సంఘాలు, అణగారిన దుర్బల వర్గాల సంఘాలు, బలహీన వర్గాల సంఘాలు విద్యావేత్తల వంటి బృందాలెన్నో వున్నాయి.

## వికేంద్రీకృత ప్రజాభాగస్వామ్య జిల్లా ప్రణాళిక


ప్రణాళిక అనేది సంబంధిత సమాచార, దత్తాంశాల సేకరణ, నిర్దేశించుకున్న ప్రాధాన్యతలతో ఆ సమాచారాన్ని విశ్లేషించడం, నిర్దేశిత ప్రాధాన్యతలు బడ్జెట్‌లో కేటాయించిన నిధులకు అనుగుణంగా, దీటుగా ఉండేలా చూడటం, అమలు ప్రక్రియలను నిర్ణయించడం, లక్ష్యాల నిర్దేశం, వాటి అమలు వంటి అనేక అంశాలతో కూడా ఉంది.

జిల్లా ప్రణాళిక వికేంద్రీకరణ అనేది జిల్లాల్లోని వివిధ ప్రణాళికా విభాగాలు సమిష్టి దృక్కోణంతో, బడ్జెట్‌ల నిర్వహణ, నైపుణ్యాల వినియోగం, చొరవతో ఎలాంటి సత్ఫలితాలు సాధించగలవనే అంశాలను కలిగివుంది. సాధారణంగా ఉత్తమమైన వికేంద్రీకృత జిల్లా ప్రణాళిక కసరత్తులో ప్రతి ప్రణాళికా విభాగం అంటే జిల్లా, మధ్యస్థాయి మరియు గ్రామస్థాయి



SthanikaBW_July15.indd 17 01/08/15 5:59 PM

# జిల్లా ప్రణాళికా క్రమం




పంచాయితీలు, పురపాలక సంఘాలు, సంబంధిత ప్రభుత్వశాఖలు, ప్రభుత్వ ఆధీన సంస్థలు విస్తృత చర్చల తర్వాత తమ అధికార బాధ్యతలు, పరిధులు, విధులకు లోబడి అమలు చేయడానికి వీలైన ప్రణాళికను రూపొందిస్తాయి.

ఒక్కో విభాగం తమ పరిధికి మించిన అంశాలలో పరస్పర సహకారం, సమన్వయంతో పరస్పరం సహకరించుకోవటం ద్వారా, ఆయా విభాగాలు కొన్ని ఉమ్మడి ప్రయోజనాలను సాధిస్తాయి. ప్రతి ప్రణాళికా విభాగం నిపుణులలోను, ప్రజా ప్రతినిధులతో సంబంధిత ప్రభుత్వ అమలు విభాగాలలో చర్చించి తమ తమ ప్రణాళికలను అమలుకు వీలుగా రూపొందిస్తాయి. ఈ విభాగాల ప్రణాళికలన్నింటినీ ఒక్కటిగా కూర్చి అభివృద్ధికి సంబంధించిన చొరవ, సమాలోచనల ప్రక్రియ ద్వారా తుది ప్రణాళికను రూపొందిస్తారు.

## ప్రణాళికా విభాగమంటే ఏమిటి?

'ప్రణాళిక విభాగం' అనే పదం ఈ పుస్తకంలో పదే పదే వాడటం జరిగింది. ప్రణాళిక రూపొందించడానికి బాధ్యత అప్పగించిన సంస్థనే 'ప్రణాళికా విభాగం'గా వ్యవహరిస్తారు. వివిధ ప్రణాళికా విభాగాల మధ్య సంబంధాలను, బాధ్యతలను స్పష్టంగా నిర్వచించడం అభిలషణీయం. మరొకరి పరిధిలోకి వెళ్ళకుండా చూడాలి.

సరైన రీతి సువ్యవస్థితంగా ఏర్పాటైన స్థానిక ప్రభుత్వ వ్యవస్థలో పంచాయితీలు, పురపాలక సంఘాలు సులువుగా గుర్తించదగిన విశిష్ట, స్వయంపోషక ప్రణాళికా విభాగాలు. అయితే వివిధ రాష్ట్రాలలో స్థానిక, ప్రభుత్వాల స్థితి, పరిధులలో ఎన్నో వ్యత్యాసాలున్నాయి.



SthanikaBW_July15.indd 18 01/08/15 5:59 PM

కొన్ని రాష్ట్రాలలో పంచాయతీలకు, పురపాలక సంఘాలకు విధులు, అధికారాలు, బాధ్యతలు సంపూర్ణంగా బదలీచేసే కర్తవ్యాన్ని అసంపూర్తిగా నెరవేర్చారు. ఈ రాష్ట్రాలలో పంచాయితీలు ఇప్పటికీ ప్రభుత్వ విభాగాల ప్రతినిధులుగా మాత్రమే వ్యవహరిస్తున్నాయి. ఇతర రాష్ట్రాలలో సాపేక్షంగా పంచాయితీలకు మెరుగైన అధికారాలు కల్పించారు. ప్రభుత్వ విభాగాలు పంచాయతీల అధికార పరిధిలోనే ప్రత్యేక, విశిష్ట విభాగాలుగా పనిచేస్తున్నాయి.

పంచాయతీలకు ఈ విభాగాలపై గణనీయమైన నియంత్రణ వుంది. అదేవిధంగా పట్టణ స్థానిక సంస్థలలో కూడా బడ్జెట్ ఆమోదం, ఇతర పరిపాలనా నియంత్రణలకు సంబంధించి క్రమానుగత అధికార పరంపర వుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలపై స్థానిక ప్రభుత్వాలు తమ అధికార విధుల నిర్వహణ పరిధిలోకి వచ్చే అంశాలకు సంబంధించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులను, దాతలిచ్చిన విరాళాలను ఖర్చు చేయడానికి తగిన అభివృద్ధి ప్రణాళికల తయారీ, అమలు కోసం వివిధ ప్రభుత్వ శాఖలు కొన్ని సంఘాలను లేదా బృందాలను ఏర్పాటు చేశాయి.

అలాంటి సంస్థలను సమానాంతరమైనవిగా భావిస్తున్నారు. ఎందుకంటే వనరుల కేటాయింపు, ప్రాజెక్టుల అమలుకు పంచాయితీలతో సంబంధం లేని విధంగా కూడా, సొంతంగా నిర్ణయాలు తీసుకునే అమలు జేసే వ్యవస్థను కలిగి, స్వతంత్రంగా వ్యవహరించేవిగా ఉన్నాయి.

ఈ సమానాంతర సంస్థలలో ప్రభుత్వ అధికారులు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు కూడా ఉండవచ్చు. అలాంటి సంఘాలకు గణనీయమైన స్వయం ప్రతి పత్తి, పట్టు విడుపులతో కూడిన నియమ నిబంధనలున్నాయి. అవి సొంతంగా తమ కార్యకలాపాలు సాగిస్తూ, నేరుగా రాష్ట్ర ప్రభుత్వాలకు, కొన్ని సందర్భాలలో కేంద్ర ప్రభుత్వానికి కూడా నివేదికలు పంపుతాయి.

ఇందువల్ల నిధుల పంపిణీలో నిలకడలతేని తత్వం లేదా అనిశ్చితి పెరిగింది. పొసగని ఈ పరిస్థితులు, రాష్ట్ర నిర్దిష్ట ఏర్పాట్లు చూస్తే ఈ కింద పేర్కొన్న విధంగా చేయడం మేలు.

- ★ జిల్లాలోని అన్ని ప్రణాళికా విభాగాల గురించి వివరాలు సేకరించండి. అవి స్థానిక సంస్థలు కానట్లయితే ఉదాహరణకు ప్రభుత్వ కార్యక్రమాల అమలు విభాగాల కార్యాలయాలు, ప్రత్యేక మిషన్ కార్యాలయాలు, వినియోగదార్ల బృందాలు, సంఘాలు వంటివైతే అవి ఏ స్థానిక ప్రభుత్వాల పరిధిలో పనిచేస్తున్నాయో స్పష్టంగా పేర్కొనాలి.
- ★ జిల్లాలో వివిధ ప్రణాళికా విభాగాల మధ్య సంబంధాలను, వాటి పాత్రను, బాధ్యతలను స్పష్టంగా నిర్వచిస్తూ (ఫ్లో చార్ట్) నిర్దేశిత పట్టికలను తయారు చేయాలి. బాక్స్-3లో అలాంటి పట్టిక నమూనా చూడవచ్చు.

ప్రణాళికా క్రమం రెండు దశలుగా వుంటుంది. అవి : 1. పంచవర్ష అభివృద్ధి ప్రణాళిక తయారీ 2. వార్షిక కార్యాచరణ ప్రణాళిక తయారీ.

- ★ జిల్లాలో పరిస్థితిపై నివేదిక తయారు చేసి, జిల్లా ప్రణాళికా కమిటీకి సమర్పించాలి. జిల్లా దార్శనిక నిర్మాణ కసరత్తుకు ఈ నివేదికే ప్రాతిపదిక
- ★ జిల్లా దార్శనిక నిర్మాణ కసరత్తు జాతీయ, రాష్ట్ర లక్ష్యాలకనుగుణంగా పరిస్థితి నివేదికలోని ప్రస్తుత ధోరణులకు అనుగుణంగా, బలాలు, బలహీనతలు, అవకాశాలు, ముప్పుల విశ్లేషణ ఆధారంగా జరగాలి.
- ★ జిల్లా 'దార్శనికత' గురించి, ప్రాధాన్యతల నిర్ధారణ గురించి, ఆయా స్థాయిలలో నిధుల కేటాయింపునకు సంబంధించిన సమాచారాన్ని ప్రతిప్రణాళికా విభాగానికి తెలియజేయాలి.
- ★ ప్రతి ప్రణాళికా విభాగానికి ప్రభుత్వం నుండి అందే నిధుల లభ్యత గురించి కూడా సమాచారం అందించాలి. ఇది రానున్న కాలంలో ఆయా ప్రణాళికా విభాగాలు అమలు చేయదలచిన కార్యక్రమాలపై అవగాహన ఏర్పడి, దార్శనిక ప్రక్రియకు తోడ్పడుతుంది.
- ★ దార్శనిక కసరత్తు ద్వారా, ప్రతి ప్రణాళికా విభాగం వారీగా ప్రాధాన్యతల తయారీ, విజన్ చట్రం పరిధికి లోబడి, ప్రజా భాగస్వామ్యంతో నిధులు వెచ్చించడంపై స్పష్టత వస్తుంది.
- ★ ప్రతి ప్రణాళికా విభాగంలో అందుబాటులో వున్న నిధులతో ఏ కార్యక్రమాలు అమలు చేయగలమో, ఏమి చేయలేమో గుర్తించాలి. ఇందువల్ల ఇతర మార్గాల ద్వారా నిధుల సేకరణకు గల అవకాశాలను అన్వేషించవచ్చు.
- ★ చిన్న ప్రణాళికా విభాగాల ప్రణాళికలను పై స్థాయిలో ఒక్కటిగా చేర్చి పరస్పర సంబంధం గల వాటిని గుర్తించాలి.
- ★ ఇదే సమయంలో ఈ ప్రణాళికలన్నింటినీ జిల్లా వికేంద్రీకృత ప్రణాళికలో చేర్చి జిల్లా ప్రణాళికా కమిటీ ఆమోదం పొందాలి.
- ★ పర్యవేక్షణ వ్యవస్థలను, సామాజిక లెక్కల తని యంత్రాంగాలను నెలకొల్పాలి.

## వార్షిక ప్రణాళికల తయారీ

- ★ గత సంవత్సర ప్రణాళిక అమలు గురించి వార్షిక సమీక్ష.
- ★ గత సంవత్సరం ప్రణాళిక అమలులో పురోగతి, లోటుపాట్లను పరిశీలించాక, పంచవర్ష దీర్ఘదర్శి ప్రణాళిక నుండి తీసుకుని ప్రజాభాగస్వామ్యంతో వర్తమాన సంవత్సరానికి ప్రాజెక్టుల జాబితా తయారీ.
- ★ ప్రాధాన్యీకరించిన ప్రాజెక్టుల అమలుకు సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాలను ఖరారు చేయటం

*– సిడిపిపి*



SthanikaBW_July15.indd 19 01/08/15 5:59 PM

**ప**రిపాలనా వికేంద్రీకరణలో భాగంగా- భారత రాజ్యాంగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కాకుండా జిల్లా, మండల, గ్రామ పంచాయితీ స్థాయిలలో పాలన వ్యవస్థలు ఏర్పాటు చేయడం జరిగింది. భారతదేశంలో గ్రామ పంచాయతీలకు వాటి పాలనకు చాలా ప్రాముఖ్యత ఉంది. పంచాయితీ నుండి పార్లమెంటు వరకు గల అధికారులలో క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండే కీలక అధికారి గ్రామపంచాయితీ కార్యదర్శి ఒక గ్రామపంచాయితీ సర్వతోముఖ అభివృద్ధి - సంక్షేమం గ్రామ కార్యదర్శితో ముడిపడి ఉన్నాయి అంటే అతిశయోక్తి కాదేమో! అటువంటి క్షేత్రస్థాయి కీలక అధికారి అధికారాలు-కర్తవ్యాలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.

### పంచాయితీ కార్యదర్శి అధికారాలు- కర్తవ్యాలు

1. పంచాయితీ పరిపాలనకు సంబంధించిన కర్తవ్యాలు 2. సాధారణ పరిపాలనా కర్తవ్యాలు 3. పోలీసు (శాంతిభద్రతల పరిరక్షణ కర్తవ్యాలు 4. సమాజ సంక్షేమం-అభివృద్ధికి సంబంధించిన కర్తవ్యాలు 5. సమన్వయ కర్తవ్యాలు.

### 2. సాధారణ పరిపాలన కర్తవ్యాలు

- గ్రామ పంచాయితీ తరుపున అతను పన్నులు వసూలు చేయాలి. గ్రామ రికార్డులను, గ్రామ లెక్కలను సకాలంలో ఖచ్చితంగా నిర్వహించాలి.
- గ్రామంలో వీధి దీపాల నిర్వహణ చేయాలి.
- పంచాయతీ కార్యదర్శి గ్రామంలో పారిశుద్ధ్యాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకోవాలి.
- గ్రామ పంచాయితీ విధుల నిర్వహణలో సహాయపడాలి.
- వరదలు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు మరియు ఇతర ప్రమాద శాఖలు ప్రభుత్వ అధికారులకు సహాయపడాలి.
- సహాయ, పునరావాస కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి.
- గ్రామపంచాయితీ పరిధిలో తన కార్యక్రమాల నిర్వహణలో భాగంగా అవసరమైతే రాష్ట్ర ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్‌కు పంచాయితీ కార్యదర్శి సహకరించాలి.
- 1948 కనీస వేతనాల, చట్టం క్రింద 'ఇన్స్‌పెక్టర్' గా వ్యవహరించాలి.

# పంచాయితీ కార్యదర్శి అధికారాలు-కర్తవ్యాలు

### 1. పంచాయతీ పరిపాలన సంబంధించిన కర్తవ్యాలు

- పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయితీ పరిధిలోనే నివసించాలి. పంచాయతీ పరిధిలో నివసించటానికి విఫలుడైలే అది క్రమ శిక్షణా చర్యకు గురి చేస్తుంది. అట్టి చర్య సర్వీసు నుండి తొలగింపు అంటే డిస్మిస్‌కు దారి తీస్తుంది.
- పంచాయితీ కార్యదర్శి గ్రామ పంచాయతీకి ఆధీనుడై ఉండాలి. గ్రామపంచాయతీ సర్పంచ్ నియంత్రణ క్రింద వ్యవహరించాలి.
- పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ ఆదేశించిన విధంగా గ్రామ పంచాయితీ సమవేశాలను ఏర్పాటు చేయాలి.
- పంచాయితీ కార్యదర్శి గ్రామపంచాయితీ తీర్మానాలను, కమిటీల తీర్మానాలను అమలు చేయాలి.
- పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయితీ లేదా ఏదైనా కమిటీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి.
- ప్రభుత్వ, పంచాయతీ ఆస్తులను, భూములను పరిరక్షించాలి.
- పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాన్ని గ్రామం అంతా నిర్వహించటానికి బాధ్యత వహించాలి.
- పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వ భూములు, పంచాయతీ భవనాలు, భూములు ఆక్రమణలను నిరోధించాలి
- అట్టి ఆక్రమణల నిరూపయోగాన్ని, వాటికి కలిగిన నష్టాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు, నివేదిక రూపంలో తెలియజేయాలి.
- గ్రామ పంచాయితీకి అవసరమైన అన్ని రకాల రిజిష్టర్లను నిర్వహించాలి. పంచాయితీ పన్నులు సకాలంలో ఖచ్చితంగా వసూలు చేయాలి.
- జనన-మరణముల రిజిష్టర్‌ను సంబంధిత చట్టం రూల్స్‌ను అనుసరించి నిర్వహించాలి.
- గ్రామ పంచాయితీస్థాయిలో వివాహ అధికారిగా బాధ్యతలను నిర్వర్తిస్తూ సంబంధిత చట్టం రూల్స్‌ను అనుసరించాలి.
- గ్రామ పంచాయితీస్థాయిలో వివాహ అధికారిగా బాధ్యతలను నిర్వర్తిస్తూ సంబంధిత చట్టం ప్రకారం వివాహాల రికార్డును నిర్వహించాలి.
- రెవెన్యూ రికవరీ చట్టం నిబంధనల క్రింద ప్రొసీడింగ్స్ జారీచేసేపుడు ఆస్తుల వివరాలను సేకరించటంలో సంబంధిత అధికారులకు పిఎస్ సహకరించాలి.
- చట్టపరమైన నోటీసులు, సమన్లు అందజేయటంలో ఆయా శాఖల అధికారులకు సహాయపడాలి.
- క్లెయిమ్ చేయబడని ఆస్తులను రాబట్టటంలో పంచాయితీ కార్యదర్శి పంచనామా నిర్వహించాలి.
- ప్రభుత్వంచే జప్తు చేయబడిన ఆస్తిని, సదరు పంచాయితీ కార్యదర్శి తన ఆధీనంలో ఉంచుకోవాలి.
- ఎన్నికల సమయంలో పంచాయితీ కార్యదర్శి ఎన్నికల సంఘం ఆదేశము మేరకు ఎన్నికల విధులను నిర్వహించాలి.
- ఋణాలను రాబట్టటంలో సహకరించాలి.
- వివిధ సంఘటనలను గురించి ప్రజలకు తెలియజేయుటకు పంచాయితీ కార్యదర్శి గ్రామమంతటా దండోరా వేయించాలి. లేదా ఇతర పద్ధతుల ద్వారా గ్రామస్తులకు తెలియజేయాలి.



SthanikaBW_July15.indd 20 01/08/15 5:59 PM

## 3. శాంతిభద్రతల పరిరక్షణ– పోలీసు కర్తవ్యాలు

★ గ్రామ పంచాయితీ పరిధిలో శాంతి భద్రతలను భంగపర్చే హత్యలు, ఆత్మహత్యలు, అసహజ మరణాలు మరియు ఇతర ముఖ్యమైన సంఘటనలను గురించి పంచాయతీ కార్యదర్శి పోలీసు శాఖకు సకాలంలో సమాచారం అందించాలి.

★ గ్రామ పంచాయితీ పరిధిలో సంచరించు అనుమానాస్పద మరియు కొత్త వ్యక్తుల గురించి పోలీస్ వారికి తెలియజేయాలి.

★ ఏదైనా ప్రమాదం జరిగితే దగ్గరలో గల పోలీస్ స్టేషన్‌కు పంచాయితీ కార్యదర్శి సమాచారం అందించాలి.

## 4. సమాజ సంక్షేమం – అభివృద్ధి

★ గ్రామ పంచాయితీ పరిధిలోని వివిధ రకాలైన (వృద్ధాప్యపు వికలాంగ, వితంతు, గీత కార్మికుల) పింఛన్లు పంపిణీకి సంబంధించి బాధ్యత వహిస్తూ, వారికి పింఛన్లు సకాలంలో అందేలా సహాయపడాలి.

★ గ్రామ పంచాయితీ పరిధిలో అర్హులైన వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు మంజూరు అయ్యేలా చూడాలి.

★ గ్రామంలో అంటు వ్యాధులు ప్రబలినపుడు సంబంధిత శాఖ అధికారులకు నివేదిక పంపాలి.

★ పిఎస్ గ్రామ పంచాయితీ అవసరాలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో గ్రామ ప్రణాళికను తయారు చేయటంలో సహాయపడాలి.

★ దారిద్ర్యరేఖకు దిగువన గల కుటుంబాల జాబితాను పిఎస్ తయారు చేయాలి. ఇట్టి జాబితాను అతి తక్కువ ఆదాయస్థాయిలో ప్రారంభించాలి.

★ పొదుపు అలవాటును ప్రోత్సాహించటంలో భాగంగా కొత్తగా స్వయం సహాయక గ్రూపులను ఏర్పాటు చేయటంలో గ్రామీణ మహిళను ప్రోత్సహించాలి.

★ మండల పరిషత్ అధ్యక్షులు, మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి నెలవారీ ఏర్పాటు చేయు సిబ్బంది సమావేశాలకు, జిల్లా అధికారులు ఏర్పాటు చేసే ఇతర సమావేశాలకు పిఎస్ హాజరు కావాలి.

★ వివిధ శాఖల ఉన్నతాధికారులకు పనిలో పంచాయితీ కార్యదర్శి సహాయపడాలి.

★ మహిళలు, బాలికలపై జరిగే అత్యాచారాలకు సంబంధిత అధికారులకు తక్షణం నివేదించాలి. 24 గంటలలో చర్యలు తీసుకొనేలాగా వ్యవహరించాలి.

★ గ్రామపంచాయితీ పరిధిలో మలేరియా, టైఫాయిడ్, మెదడువాపు కలరా, డెంగ్యూలాంటి వ్యాధులు ప్రబలినపుడు తక్షణం దగ్గరలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమాచారం అందించాలి.

★ గ్రామపంచాయితీ పరిధిలో మలేరియా ఇతర వ్యాధి నిరోధక మందును పంపిణీ చేయాలి. ముందు జాగ్రత్త చర్యగా దోమల మందు ఇతర మందులను స్ప్రే చేయించాలి.

★ సమగ్ర శిశు అభివృద్ధి పథకానికి సంబంధించిన వివిధ కార్యక్రమాల అమలులో ఆ శాఖ వారికి సహకరించాలి.

★ షెడ్యూల్డ్ కులాల మరియు తెగలపై జరిగే అత్యాచారాలకు సంబంధించిన కేసులను నివేదించాలి.

★ షెడ్యూల్డ్ కులాల మరియు తెగలవారికి దేవాలయంలో ప్రవేశం కల్పించటం, గ్రామంలో హోటళ్ళలోను ఇతరత్రా రెండు గ్లాసుల విధానం తొలగించటం, సార్వజనీక నీటివనరులు (బావులు, చెరువులు) లోనికి ప్రవేశం కల్పించటం ద్వారా పంచాయితీ కార్యదర్శి గ్రామంలో అస్పృశ్యత నివారణకు కృషి చేయాలి.

★ బలహీన వర్గాల ప్రజల గృహ నిర్మాణానికి సహకరించాలి.

★ విద్యార్థుల పాఠశాలలో చేర్పే ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ 'బడిబాట', 'బడి పిలుస్తోంది రా' వంటి కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలి.

★ అక్షరాస్యతా తరగతుల నిర్వహణలో సహకరించాలి.

★ సాక్షరభారత్ వంటి నిరక్షరాస్యులను అక్ష్యరాస్యులుగా మార్చే కార్యక్రమంలో పాలుపంచుకొని తద్వారా గ్రామంలో నిరక్షరాస్యతను రూపుమాపటానికి కృషి చేయాలి.

★ వ్యవసాయశాఖ కార్యక్రమాలను అమలు జరపటంలో విస్తరణ సమాచారాన్ని అందజేయటంలో ఆ శాఖకు పిఎస్ సహాయపడాలి.

★ వ్యవసాయ గణాంకాల నిర్వహించటంలో సమాచార బోర్డులను, బ్లాక్ బోర్డులను ఏర్పాటు చేయాలి.

★ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు బ్లాక్ మార్కెట్ ఉంటే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలి.

★ చేనేత కార్మికులకు సంబంధించి సహకార పరిధిలోపల మరియు వెలుపల సమాచారాన్ని వారి ఆర్థిక స్తోమతను నిర్వహణలోను సహాయపడాలి.

★ పిఎస్ చేనేత కార్మికులకు డిపెండెన్సీ సర్టిఫికేట్స్ జారీ చేయాలి.

## 5. సమస్వయ కర్తవ్యాలు

★ అన్ని శాఖల ఉద్యోగుల పనిని సమన్వయపర్చాలి.

★ గ్రామ పంచాయితీ కార్యదర్శి వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయ కర్తగా వ్యవహరించాలి.

★ పిఎస్ వివిధ పథకాల క్రింద లబ్ధిదారుల జాబితాను నిర్వహించాలి

★ ఉపాధ్యాయులతోను– ఇతర ప్రభుత్వ అధికారులతోను సమన్వయం సాధించాలి.

★ సామాజిక పనితీరును పరిశీలన కోసం గ్రామస్తుల సమావేశాలను గ్రామస్తుల మధ్య గ్రూప్ చర్చలను ఏర్పాటు చేయాలి

★ పచ్చదనం పరిశుభ్రత మరియు మొక్కల నాటుట మరియు పెంపకం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించటంలో పిఎస్ ప్రజలను ప్రోత్సహించాలి.

పై కర్తవ్యాలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న హరితహారం, అసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, స్వచ్ఛ భారత్, ఉపాధిహామీ వంటి పథకాల అమలులో కూడా పంచాయితీ కార్యదర్శుల పాత్ర కీలకమైనదే. దీనితోపాటు విద్య, ప్రజా ఆరోగ్యం త్రాగునీరు ఉపాధి, పచ్చదనం పరిశుభ్రత ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలులో పంచాయితీ కార్యదర్శుల పాత్ర ఎనలేనిది. మహాత్మా గాంధీజీ కలలు గన్న గ్రామస్వరాజ్యం నిర్మాణంలో గ్రామ పంచాయితీ కార్యదర్శులదే కీలక భూమిక అనడంలో ఎటువంటి సందేహం లేదు.

**– కోమట్ల త్రినాథ రెడ్డి,** *బి.ఎస్.పి,*
*స్టేట్ రిసోర్స్ పర్సన్, కనపర్తి 97049 97880*



SthanikaBW_July15.indd 21 01/08/15 5:59 PM

# యోగా ప్రపంచం

**ఒక సాంస్కృతిక జీవనంలోంచి పుట్టి పెరిగి విలసిల్లిన ఓ విధానానికి అంతర్జాతీయంగా ఆమోదం లభించడం ఇప్పుడున్న పరిస్థితుల్లో అబ్బురపరిచే విషయం. ఆధునిక జీవనంలో మనిషి ఎదుర్కొంటున్న సకల మానసిక, శారీరక సమస్యలకు యోగా ఒక అద్భుత చికిత్స అని, దీన్ని ప్రపంచ మానవాళి అంతా ఆచరించేలా చేయాలని భారత్ చేసిన ప్రతిపాదనకు గత ఏడాది సెప్టెంబర్‌లో ఐక్యరాజ్యసమితిలో మెజారిటీ దేశాలు ఆమోదం తెలిపాయి. ఒక దేశం చేసిన ప్రతిపాదనలో 177 దేశాలు సహభాగస్తులు కావడం ఐక్యరాజ్యసమితి చరిత్రలో ఇదే తొలిసారి.**

జూన్ 21 వరకు యోగాకు ప్రపంచ వ్యాప్తంగా 192 దేశాలు ఆమోద ముద్ర వేశాయి. ప్రపంచ వ్యాప్తంగా మతాలకతీతంగా, సంస్కృతులకతీతంగా కోట్లాది మంది యోగాసనాలతో శాంతి, స్వస్థత దిశగా అడుగులు వేయడం ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఇందులో ఆఫ్ఘనిస్తాన్, పాకిస్థాన్, టర్కీ, ఇరాన్, ఇండోనేషియా, ఖతార్; ఒమన్, అరేబియా, బ్రూనీ, లిబియా లాంటి 47 ఇస్లామిక్ దేశాలు ఉండటం విశేషం.

అలాగే క్రిష్టియన్, ఇంకా ఇతర మత సంస్కృతులున్న అమెరికా, ఇంగ్లండ్ మొదలు శ్రీలంక, నేపాల్, బూటాన్ దాకా యోగాను ఆచరించడానికి ముందుకు రావడం ఆధునిక సమాజంలో సాధించిన అద్భుత విజయం. మంచి ఎక్కడున్నా, ఏ ప్రాంతంలో ఏ రూపంలో ఉన్నా ఆదరించి, ఆచరించడానికి ఉపక్రమించడం సమకాలీన సమాజం సాధించిన ప్రగతి, పరిణతిగా చెప్పుకోవాలి.

తరతరాల భారతీయ జీవనవిధానంలో ఉద్భవించి మానవాళిని అమితంగా ప్రభావితం చేస్తున్న యోగాకు సుదీర్ఘ చరిత్ర ఉన్నది. రుషిపుంగవులచే ఆచరించబడుతూ అయిదు వేల ఏళ్ల నుంచి భారతీయ సంస్కృతిలో ఆచరణలో ఉన్నదిగా చాలామంది చెబుతున్నా..., క్రీస్తు పూర్వం 500 కాలంలో యోగా బాగా విలసిల్లింది. ఆ కాలం రమారమి బౌద్ధం ఉనికిలోకి వచ్చి ఉచ్ఛస్థితిలో ఉన్న కాలం.

ఆ తర్వాతి కాలంలో సామాజిక జీవనంపై హైందవం ఆధిపత్యం వహించి యోగాకు మతం రంగు పులమడంతో తీరని నష్టం జరిగింది. సకల జనుల జీవనంలో యోగా అనుసరణీయంగా అందుబాటులో లేకుండాపోయింది. ఫలితంగానే నేటికీ అదొక సంప్రదాయ వర్గాలకు చెందిన విద్యగా ప్రాచుర్యం పొంది ఉన్నది. అయినా ఆనాటి నుంచి నేటి దాకా యోగా కాలానుగుణంగా సమాజంతో పాటు మారుతూ, అభివృద్ధి చెందుతూ వస్తున్నది. ఆధునిక కాలంలో తిరుమలై కృష్ణమాచార్య మొదలు పట్టాభి జోయిస్, ఇంద్రాదేవి, బీకేఎస్ అయ్యంగార్ లాంటి వారు యోగాను ఆరోగ్యానికి అందరూ తప్పక ఆచరించాల్సిన శారీరక ప్రక్రియగా అభివృద్ధి చేశారు.





ముఖ్యంగా ఆధునిక జీవనానికి అనుగుణంగా ఆచరణాత్మక మార్పులతో అయ్యంగార్ యోగాకు చేసిన కృషి అమోఘం. ప్రపంచ వ్యాప్తంగా యాంత్రికాభివృద్ధి మనిషిని శారీరక శ్రమ నుంచి విముక్తి చేసింది. దీంతో మనిషి దేహం అనేకానేక రోగాలు, రొష్టులకు నిలయంగా మారుతున్నది. అలాగే ఆధునిక జీవనం తెచ్చిన యాంత్రికత ఫలితంగా ఏర్పడిన మానసిక వత్తిడి ఇవ్వాళ పెద్ద సమస్యగా మారింది. దీంతో మనిషి మునుపెన్నడూ లేనంతగా మానసిక, ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నాడు. ఇలాంటి పరిస్థితిలో శరీరానికి నియమబద్ధమైన కదలికలతో శరీరవయవాలకు కావలసిన ఉపశమనాన్ని, మనసుకు ప్రశాంతతను ప్రసాదించే వరంగా యోగా మారింది.

వేల ఏండ్ల చరిత్ర కలిగిన యోగాను భారతీయ జీవన విధానం అందించిన ప్రతి ఫలంగా గాకుండా మతంతో ముడివేసి చెప్పడం ఈ మధ్య ఎక్కువైంది. దీంతో యోగాకు మతం రంగు అంటుకున్నది. రాజకీయ రంగు కూడా పులుముతున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. యోగా ఆచరించని వాడు సరిహద్దులకు అవతలివాడని ఒకరంటే, యోగాతో ఓంకారాన్ని నినదించాలని మరొకరంటారు.

ఇలా ఒక జీవన విధాన ప్రక్రియకు మత రంగుపులిమే ప్రయత్నాలతో కొన్ని వర్గాలనుంచి తీవ్రమైన వ్యతిరేకత కూడా వ్యక్తమైంది. అయినా కాలం తెచ్చిన మార్పు, ఆధునిక జీవనంలో యోగాను అత్యవసరమైన ప్రక్రియగానే ప్రపంచమంతా చూసింది, చూస్తున్నది. ఇది భారతీయ జీవన విధానం ప్రపంచానికి అందించిన కానుకగానే చూడాలి తప్ప, ఏదో ఒక మత విషయంగా, విజయంగా చూడకూడదు. యోగా మానవాళికి ఇప్పటిదాకా అందించింది సర్వమానవ కల్యాణమే తప్ప కలహం కాదు. ఇదే యోగా ద్వారా భారత్ ప్రపంచ మానవాళికి ఇస్తున్న పిలుపు, అందిస్తున్న ఆరోగ్యం.

◆



SthanikaBW_July15.indd 22 01/08/15 5:59 PM

**ప్రతి ప్రణాళిక భవిష్యద్దృష్టితో లేదా దార్శనికతతో ప్రారంభమవుతుంది. మూల సమాచారాన్ని, గణాంకాలను కఠోరంగా సంకలనం చేసి, విశ్లేషించిన ఫలితాల ఆధారంగా వాస్తవిక దృష్టితో ఈ దార్శనిక పత్రాన్ని రూపొందించాలి. దీనిని కూడా ప్రణాళికా వ్యవస్థ వలె సంస్థాగతం, బలోపేతం చేయడం అవసరం. ఈ కసరత్తును జిల్లా 'పరిస్థితుల విశ్లేషణా' నివేదికగా పరిగణించి, అందులో ఏమేమి ఉండాలో సమాచార సేకరణ విస్తృత స్వరూపాన్ని, దాని వర్గీకరణకు సంబంధించిన సాధారణాంశాలను వివరిస్తుంది.**

ప్రాథమిక, మాధ్యమిక సమాచారం లోపించడమే మంచి అర్థవంతమైన ప్రణాళికా రూపకల్పనకు ప్రధాన అవరోధంగా వుంది. కొన్ని సందర్భాలలో సమాచారం లభ్యమైనా దానిని వర్గీకరించనందున అర్థవంతమైన విశ్లేషణకు అవకాశముండదు. స్థానిక సంస్థల ప్రణాళిక కోసం వినియోగించుకునే సముచిత స్థాయికి దానిని కూర్చలేదు. తరచుగా ఈ సమాచారం కాలం చెల్లినదిగా, పనికిరానిదిగా వుంటోంది. విశ్వసనీయ సమాచారం విధిగా అందించడానికి ఏ సంస్థనూ లేదా సంస్థలనూ ఆదేశించనందున, ప్రతి వినియోగ సంస్థా ప్రతీసారీ కొత్తగా సమాచారం సేకరించే ధోరణి వుంది. ఇది వ్యయం, అసమర్థతతో కూడినదే గాక అరకొర సమాచారం వల్ల కిందిస్థాయిలో సమస్యలకు దారితీస్తాయి.

లభించే సమాచారాన్ని సంకలనం చేసేటపుడు తొలుత కేంద్రీకృత పద్ధతినే పాటించాలని టాస్క్‌ఫోర్స్ సూచించింది. సమాచార సేకరణకు ఆదర్శవంతమైన స్థాయి ఏదో ఈ దశలో పట్టించుకోరాదని సూచించింది. వికేంద్రీకృత ప్రణాళికా వ్యవస్థ సంస్థాగతమైనపుడు నిర్ణీత కాలవ్యవధుల ను నిర్ణయించవచ్చు. ఆ సమయానికి సమాచార సేకరణ ఆదర్శస్థాయిలో జరగవచ్చు.

పంచాయితీలు, మున్సిపాలిటీలోను సమాచార సేకరణ ప్రక్రియను చేకూర్చే విలువను కేంద్ర, రాష్ట్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలు గుర్తించ వలసిన అవసరముంది. ప్రస్తుత మూలాల నుండి జరిగే కేంద్రీకృత సమాచార సంకలనం పూర్తయ్యాక, తదుపరి చర్యగా స్థానిక, ప్రాంతీయ ప్రణాళికకు ఈ సమాచార గణాంకాలు ఎంత ఉపయోగకరమో పంచాయతీలు, మున్సిపాలిటీలతో గుర్తింపజేయడం. ఇందువల్ల పంచాయతీలు, మున్సిపాలిటీలు తామే అవసరమైన సమాచారం సేకరిస్తామని ముందుకు రావచ్చు.

## మధ్యస్థాయి పంచాయతీ వనరుల కేంద్రం

కేంద్ర గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వశాఖ విధాన నిర్ణయానికై ఉపకరించే విశ్వసనీయ గణాంకాలతో కూడిన పథక స్వరూపాన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తోంది. ఈ కొత్త వైఖరిలో ముఖ్యాంశం సమాచారం, గణాంకాల సేకరణను పంచాయతీలలో లెక్క పెట్టడం. జిల్లా ప్రణాళికా కమిటీకి అనుబంధంగా పనిచేసే జిల్లా గణాంకాల భాగం ఏర్పాటు చేయాలని ఉద్దేశించారు. దీనికి తోడు స్థానిక ప్రభుత్వాలు మరియు అమలు విభాగాలు ఉపయోగం కోసం ఒక ఎంఎంఎస్‌ను అభివృద్ధి చేయవలసిన అవసరముంది.

పంచాయతీలకు సహాయకారిగా మధ్య పంచాయతీస్థాయిలో వనరుల కేంద్రాన్ని ఉమ్మడి మద్దతు వ్యవస్థను నెలకొల్పాలని వెనుకబడిన ప్రాంతాల గ్రాంట్ ఫండ్ కోసం పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ జారీచేసిన మార్గదర్శకాలతో ఇప్పటికే నిర్దేశించింది. కీలకమైన ఇతర మంత్రిత్వ శాఖ సమితి వనరు కేంద్రాలను తమ తమ రంగాల సమాచారం, గణాంకాల సేకరణకు సమన్వయ కేంద్రంగా వాడుకోవచ్చు. మరో మాటలో చెప్పాలంటే ఈ వనరు కేంద్రం ఇతర ప్రభుత్వ శాఖలకు, సమితి, ఉపసమితి స్థాయిలో పంచాయతీల ద్వారా సమాచారం సేకరించే సేవలందిస్తుంది.

ఆ సందర్భంలో వనరు కేంద్రాన్ని సమాచార సేకరణ, విశ్లేషణ, స్థానిక సంస్థల సిబ్బందికి సమాచార సేకరణ, వినియోగంపై శిక్షణ ఇవ్వడం వంటి ఇతర సేవలకు వీలుగా విస్తరించాలి. ఈ వనరు కేంద్రం ఇతర సహాయ సంస్థలు, ఎన్.జి.వోలు, సామాజిక కార్యకర్తలు, ఇతర వ్యక్తులు, విద్యాలయాలు, పరిశోధనా బృందాలు జరిపిన అధ్యయనాలను, బ్యాంకులు, ఆస్పత్రులు, పాఠశాలలు, ప్రభుత్వ సంస్థలు, ఇతర ప్రజాసేవా సంస్థల ద్వారా నేరుగా సమాచారాన్ని, గణాంకాలను సేకరించుకోవచ్చు.

# జిల్లా సమీకృత ప్రణాళిక సమాచార నిర్వహణ

సమాచార నిర్వహణకు ఒక క్రమపద్ధతిలో ఉంచాలంటే మొదటి చర్యగా దానిని వర్గీకరించాలి. అందువల్ల ఆ సమాచారాన్ని వినియోగించడం, తీసుకోవడం సులువవుతుంది.

వివిధ 'మీట'లు లేదా సమాచార శీర్షికలకు అనుగుణంగా సేకరించే సమాచారాన్ని ప్రతి అంశం వారీగా వర్గీకరిస్తే, దానిని సులువుగా నిర్వహించడానికి, నిల్వకు, యాజమాన్యానికి, సమాచారం తీసుకోవాడానికి, వినియోగించడానికి వీలవుతుంది. సమాచార సేకరణలో ప్రామాణికత సాధనకు, వివిధ పరిధుల నుండి తీసుకున్న వివరాలను పోల్చి చూడటానికి, సమాచార సమర్పణకు కూడా ఇది ఉపకరిస్తుంది.

సమాచార నిర్వహణకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ (సాంకేతిక విజ్ఞానం) రూపొందించేటపుడు ఈ వర్గీకరణను స్వీకరించవచ్చు. జిల్లా ప్రణాళికా ప్రక్రియలో పాల్గొనే వారందరూ దీనిని వాడుకోవచ్చు. కొన్ని సందర్భాలలో సమాచార వనరు అభిలషణీయ స్థాయిది కాకపోయినప్పటికీ, ప్రస్తుతానికి ఆచరణాత్మక స్థాయి. అవగాహన బాగా పెరగడం, మెరుగైన సాంకేతిక విజ్ఞానం కారణంగా సమాచారం సేకరించే మూలాలు మారిపోయే అవకాశముంది. అందువల్ల సమాచార సేకరణ సచేతనంగా ఉండాలి. స్థానిక సంస్థలు తమ గురించి మెరుగైన సమాచారం అందుబాటులో ఉండాల్సిన అవసరాన్ని గుర్తించినందున ప్రణాళికా వికేంద్రీకరణ వల్ల సహజంగానే మెరుగైన సమాచార సేకరణకు దారితీస్తుంది.

ప్రణాళికా సంఘం నిర్వచించిన పరిమితుల మేరకు ప్రస్తుతం



SthanikaBW_July15.indd 23 01/08/15 5:59 PM

| మీట | సంగ్రహవర్ణన | వ్యాఖ్యలు |
|---|---|---|
| 1 | ఎ. సమాచార మూలం | ఇవి 'మీట'లుగా గాక సమాచారానికి సంబంధించిన కొన్ని ముఖ్యాంశాలు వివరిస్తుంది. |
| | బి. సమాచార యాజమాని | |
| 2. | ఎ. సమాచార సేకరణ, నవీకరణ, కాలవ్యవధి<br>బి. సమాచారం సేకరించినపుడు | |
| | సి. సమాచారం చెల్లుబాటయ్యే కాలవ్యవధి | |
| 3. | సమాచారం ఎక్కడ సేకరించారు | ఏ స్థాయిలో సమాచారం సేకరించారో ఇందులో వివరిస్తారు |
| | ఎ. గ్రామసభ/ ఏరియా సభస్థాయి | |
| | బి. గ్రామపంచాయతీ/ వార్డు స్థాయి | |
| | సి. మధ్య పంచాయితీ స్థాయి | |
| | డి. మున్సిపాలిటీ స్థాయి | |
| | ఇ. జిల్లా పంచాయితీ స్థాయి | |
| | ఎఫ్. జిల్లా ప్రణాళికా కమిటీస్థాయి | |
| | జి. రాష్ట్ర ప్రభుత్వ స్థాయి | |
| | హెచ్. కేంద్ర ప్రభుత్వ స్థాయి | |
| 4. | స్థాయి విభజన మరియు విస్తరణ/ వ్యాప్తి | సమాచార సేకరణకు ఎంత ప్రాధాన్యముందో విస్తరణకు, వ్యాప్తికి అంతే ప్రాధాన్యముంది. |
| | ఎ. పల్లెప్రాంతాలలో గ్రామసభ/ గ్రామపంచాయతీ పట్టణ ప్రాంతాలలో ప్రాంతీయ సభ/ వార్డు స్థాయి | |
| | బి. మధ్యస్థాయి పంచాయతీ/ మున్సిపాలిటీ స్థాయి | |
| | సి. జిల్లా పంచాయతీ/ ప్రణాళికా కమిటీ స్థాయి | |
| 5. | ఎ. ప్రజల గురించి | ఈ మీట సమాచారానికి సంబంధించిన విషయాన్ని వివరించేది. ఉదాహరణకు బిపిఎల్ (దారిద్ర్యరేఖకు దిగువన గల) జాబితా ప్రజల గురించినది. నీటి సరఫరా సమాచారం సేవలకు సంబంధించినది ప్రాథమిక సౌకర్యాలు, కేటాయింపులు డబ్బుకు గురించినవి. |
| | బి. సర్వీసులు లేదా ప్రాథమిక సౌకర్యాలు గురించి | |
| | సి. పర్యావరణం, సహజవనరుల గురించి | |
| | డి. డబ్బు గురించి | |
| 6. | సమాచార సమర్పణ | ఈ మీట ఏ రూపంలో సమాచారాన్ని సమర్పిస్తారో వివరిస్తుంది. |
| | ఎ. ప్రదేశ సంబంధ/ జి.ఎస్.పటాలు | |
| | బి. పాఠరూపంలో వివరణ | |
| | సి. సంఖ్యలు | |
| 7. | ఎ. పూ ర్తిసమాచారం | ఇది అవసరమనుకున్న అన్ని విభాగాల నుండి సమాచారం అందిందో లేనిదో / నమూనాల ఆధారంగా అంచనాలు అనే అంశాన్ని వివరిస్తుంది. ఉదాహరణకు బిపిఎల్ జాబితాను తయారు చేసినపుడు ఆదాయాలకు సంబంధించి అసమగ్ర, అరకొర వివరాలే అయినా పూర్తిగా లభిస్తాయి దీనిని 7.ఎ.గా వర్గీకరించవచ్చు. జాతీయ నమూనా సర్వే నిర్వహించిన సర్వేల ఆధారంగా సేకరించిన జిల్లా ఆదాయ సమాచారాన్ని 7-బిగా వర్గీకరించవచ్చు. |
| 8. | ఎ. నిధుల కేటాయింపు సమాచారం | ఈ మీట సమాచార అంశం మార్పు స్వభావాన్ని వివరిస్తుంది. ఉదాహరణకు నిధుల కేటాయింపునకు సంబంధించిన దానిని 'ఫ్లోడేటా' గా వర్గీకరిస్తారు. |
| | బి. ఫ్లోడేటా | |



SthanikaBW_July15.indd 24 01/08/15 5:59 PM

## పట్టణ ప్రాంతీయ సమాచార వనరులు

ఇదే విధంగా జాతీయ పట్టణ సమాచార బ్యాంకు, పట్టణ స్థానిక సంస్థలలో ప్రణాళిక, అభివృద్ధి, నిర్వహణ కోసం 2005-06లో ఏర్పాటు చేసిన సమగ్ర సమాచార వ్యవస్థ తరహాలో ప్రతి పట్టణ విభాగం తన సొంత సమాచార కేంద్రాన్ని కలిగివుండాలి. ఈ పథకంలో రెండు అంశాలున్నాయి, 1. పట్టణ స్థానిక సమాచార వ్యవస్థ 2. నేషనల్ అర్బన్ డేటా బ్యాంక్ అండ్ ఇండికేటర్స్. ఇది పట్టణ వనరు కేంద్రానికి అనువైనది. పట్టణ ప్రణాళికలో వివిధ స్థాయిలో అభివృద్ధి పై స్థానిక సమాచారం, నిర్ణయాలకు సహాయకారిగా, ప్రయోగాత్మక పాతిప్రదికగా వినియోగానికి అనువైన పటాల తయారీ వంటివి వుంటాయి. ఈ పథకంలో భాగంగా 150 పట్టణాలు / నగరాలకు 1:10000 మరియు 1:2000 స్కేలు పై జిఐఎస్ సమాచార వనరులను అభివృద్ధి చేశారు.

## 2011 జనాభా లెక్కలను స్థానిక ప్రభుత్వాలతో అనుసంధానించడం

స్థానిక ప్రభుత్వాల (స్వపరిపాలనా సంస్థలు) వారీగా జనాభా లెక్కల సమాచారం అందుబాటులో వుంటే స్థానిక ప్రణాళికలో నాణ్యతను పెంపొందించి మెరుగైన సత్ఫలితాలు సాధించవచ్చు. అయితే పదేళ్ళకోసారి ప్రారంభమయ్యే జనాభా గణన రెవెన్యూ గ్రామాల వారీగా జరుగుతుంది. సౌలభ్యం కోసం ప్రతి రెవిన్యూ గ్రామాన్ని మళ్ళీ జనాభా గణనను పంచాయతీల వారీగా ప్రత్యేకంగా గణించే కార్యక్రమాన్ని 11 రాష్ట్రాలలో పూర్తి చేయగలిగారు. అయితే మిగతా రాష్ట్రాలలో రెవిన్యూ గ్రామాల పరిధిలోకి వచ్చే జనావాసాలను వివిధ పంచాయతీల కింద విభజించడం వల్ల పంచాయతీల వారీ జనాభా లెక్కల గణన వీలు కాలేదు. ఈ పరిస్థితిని అధిగమించాలంటే రెవిన్యూ గ్రామాలన్నింటినీ పూర్తిగా ఏదో ఒక పంచాయతీలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా భారత రిజిస్ట్రార్ జనరల్ జనాభా గణన కోసం ఏర్పాటు చేసిన గణన విభాగాలు, ప్రాంతాలు ఒకే పంచాయతీ పరిధిలో వుండేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రాలు ఈ పని పూర్తి చేయగలిగితే 2011లో జరిగే జనాభా లెక్కలను కిందిస్థాయి నుండే, స్థానిక ప్రభుత్వాల (స్వపరిపాలనా సంస్థలు) వారీగా గణించవచ్చు.

## జిల్లా ప్రాధాన్యతారంగం

అభివృద్ధిలో కొన్ని 'ప్రాధాన్యతా రంగాలను' గుర్తించడం జిల్లా ప్రణాళికా దార్శనిక ప్రక్రియ ప్రధాన లక్ష్యాలలో ఒకటి. తమ సొంత పరిస్థితులు - సౌకర్యాలలో ప్రతి జిల్లా దేనికదే విశిష్టమైంది. అందువల్ల ఆయా జిల్లాలో గల అవకాశాలను, వనరులను గుర్తించి అభివృద్ధిలో వాటిని గరిష్టంగా వినియోగించుకోవడానికి చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేయడం అవసరం. అన్ని జిల్లాలను ఒకే రీతిలో అభివృద్ధి చేయడానికి ప్రయత్నించడం వ్యర్థమే గాక, కొన్ని సందర్భాలలో ప్రతికూల ఫలితాలు కూడా రావచ్చు.

## దార్శనిక ప్రక్రియలో ప్రజాభాగస్వామ్యం

ప్రజలు భాగస్వాములుగా విస్తృతంగా, విరివిగా పాల్గొన్న చర్చల ద్వారానే దార్శనిక ప్రణాళికా పత్రాన్ని రూపొందించాలి. పరిమిత వనరులు, వివిధ రకాల భాగస్వాములు బహుళ సంఖ్యలో వుండటం, వారి కోర్కెలు కూడా అధికంగా వుండటం వల్ల వారి ప్రయోజనాలు పరస్పరం సంఘర్షించే పరిస్థితి అనివార్యం కావడం వల్ల విస్తృత చర్చ ద్వారానే 'విజన్' కు రూపకల్పన చేయడం అవసరం. భాగస్వాములతో సమాలోచనలు, సంప్రదింపులతో కూడిన సమర్థవ్యూహాన్ని అనుసరిస్తే ఇది సాధ్యమే. మహిళలు, ముఖ్యంగా అవకాశాలు లేని అణగారిన వర్గాలు ఈ చర్చలలో పాల్గొనేలా చూడటం ముఖ్యం. మహిళలు ఇలాంటి చర్చలు, సమాలోచనలలో తగినంత సంఖ్యలో పాల్గొనక పోవడం వల్ల పెక్కు ప్రధాన సమస్యలపై ప్రజలు వెలిబుచ్చే అభిప్రాయాలు పురుషుల ప్రయోజనాలను, సమస్యలను, వాటిపై నిర్వచనాలను, గుణదోషాలను స్వేచ్ఛగా వెల్లడించేలా వారిని ప్రోత్సహించాలి.

ఈ ప్రక్రియ వల్ల ఇంతవరకు పురుష ప్రాధాన్యంగా జరిగే సంప్రదాయక ప్రజాభిప్రాయ చర్చలు, చట్ట స్వరూపం మారిపోయే అవకాశముంది. ఇలా స్త్రీలు అధికారికంగా చర్చల క్రమంలో పాల్గొనడం వల్ల అది శక్తివంతమైన మహిళా సాధికారతకు, దారి తీయడమేగాక సమాజ అభివృద్ధిలో లింగవివక్షకు వీలులేని సమతులనా ప్రజాభిప్రాయ వెల్లడికి వీలు కలుగుతుంది. అందువల్ల జిల్లా స్థాయి దార్శనిక కమిటీ, విజన్ ప్రణాళికను ఖరారు చేసే ముందు తరుచుగా భాగస్వామ్య ప్రతినిధి వర్గాలను ఆహ్వానించి వారి అభిప్రాయాలు తెలుసుకోవాలి.

ఒక నిర్ణాయక స్థాయి నుండి మరో నిర్ణాయక స్థాయికి, దార్శనిక స్వరూపాన్ని పంపేటపుడు ఈ ప్రక్రియలో తీసుకొనవలసిన జాగ్రత్తలతో కూడిన సూచనలు, సలహాలు కూడా పంపవచ్చు. అనుభవపూర్వక (సమాచార ఆధారంగా) అంశాలతో కూడిన దార్శనిక కసరత్తు నిర్ణాయక ఆదేశ పూర్వకంగా వుండాలి. లేకుంటే అది బయటకు పొక్కవచ్చు. లేదా కీలకమైన సమాచారం కోల్పోవచ్చు. ఫలితంగా అదివక్రీకరణకు లేదా వక్ర చిత్రణకు దారి తీయవచ్చు. విజనింగ్‌లో వ్యాఖ్యాంశాలు లేదా అభిప్రాయాలు సూచన ప్రాయమైనవిగా వుండాలి. ఆ విధంగా ఆయా స్థాయిలలో వాస్తవ పరిస్థితుల గురించి చర్చలకు ఆస్కారం కల్గించాలి.

స్థానిక ప్రభుత్వాల ద్వారా విజనింగ్ (దార్శనిక) కసరత్తు జరిపేటపుడు ప్రధానాంశం ప్రాధాన్యత కోల్పోకుండా జాగ్రత్త తీసుకోవాలి. ఉదాహరణకు జిల్లా విజనింగ్ కసరత్తుతో సందర్భంగా కొన్ని ప్రాధాన్యరంగాలను గుర్తిస్తే కిందిస్థాయిలో జరిగే చర్చలు కూడా ఆయా రంగాలను గురించి మరింత విస్తృతంగా చర్చించాలేగాని పూర్తిగా భిన్నమైన ప్రాధాన్యతలు గుర్తించరాదు. తగు సమాచార గణాంక వివరాలతో మొదటి ముసాయిదా దార్శనిక పత్రం ఎంతో సహాయక అంశాలతో ఉంటుందో దానిపై ఆధారపడి విజన్ ఉమ్మడి సూత్రం వివిధ స్థాయిలలో కొనసాగుతుంది.

ఈ విజన్ ప్రకటన మౌలిక హక్కులకు ప్రతి స్థాయిలో అత్యంత ప్రాధాన్యత ఇచ్చేదిగా వుండాలి. మౌలిక హక్కు రంగాల (పౌష్టికత, టీకాలు-ప్రజారోగ్యం, ప్రాథమిక విద్య మొదలైన) ను ఆర్థిక ప్రాధాన్యతల (పరిశ్రమల, కళలు, చేతికళలు మొదలైన) పట్ల స్పష్టమైనా తేడా చూపాలి. ఈ అంశాలపై సంబంధిత స్థాయిలో చర్చకు ఆస్కారమివ్వాలి. ఇందువల్ల స్థానిక ప్రభుత్వాల మధ్య దార్శనిక కసరత్తు పై సజావుగా చర్చకు ఆస్కారం కలుగుతుంది.

## ప్రత్యేక అవసరాలు మరియు ప్రాధాన్యతల కోసం విజనింగ్ (దార్శనికత)

అభివృద్ధికి సంబంధించిన కొన్ని అంశాలు ఎంతో ప్రాధాన్యం కలవి. అయితే ఈ విషయాన్ని జిల్లాస్థాయి చర్చలలో తరుచుగా విస్మరిస్తున్నారు, అయితే ఈ ప్రాధాన్యతలకు విజనింగా చర్చలలో ప్రాముఖ్యం



SthanikaBW_July15.indd 25 01/08/15 5:59 PM

ఇవ్వాలనే అంశాన్ని స్థానికంగా గుర్తించకపోవడమే అందుకు కారణం కావచ్చు. ఉదాహరణకు హెచ్.ఐ.వి./ఎయిడ్స్, గృహహింస, వివక్షా పద్ధతుల నిరోధం, బాలకార్మిక పద్ధతి నిర్మూలన వంటి వాటి విషయంతో స్థానిక ప్రభుత్వాలు, పౌరసమాజం, స్వచ్ఛంద సంస్థలు, పోలీసుల వంటి ప్రభుత్వ విభాగాల జోక్యం అవసరం. కొన్ని సందర్భాలలో స్థానిక ప్రభుత్వమే ఈ జోక్యం చేసుకోవలసి వుంటుంది న్యాయ నిబంధనల ప్రకారం వికలాంగులు సులువుగా సంచరించడానికి ఎలాంటి అవరోధాలు లేని పరిస్థితి కల్పించ వలసి వుంటుంది. స్థానిక ప్రభుత్వాలు ముఖ్యంగా పట్టణ స్థానిక ప్రభుత్వాల 'విజన్'లో ఇది ముఖ్య కర్తవ్యం కావాలి.

## మధ్య పంచాయతీ, గ్రామ, వార్డు స్థాయిలలో సమాలోచన

విజనింగ్ కసరత్తు కిందిస్థాయికి వెళ్ళే కొద్దీ వాస్తవ ప్రజా ప్రణాళికా ప్రక్రియకు దగ్గరవుతూ వస్తుంది. ఈ స్థాయిలలో ప్రజల వ్యవహార సరళిని, ధోరణిని ఏమి చేయాలనే విషయమై ఆచరణాత్మక సూచనలను విజన్‌తో మేళవించి ప్రయోజనకారిగా ఉపయోగించుకోవాలి. మానవాభివృద్ధి లోటు పాట్లను, సేవా లోపాలపై మరింత శ్రద్ధ వహించాలి. కీలక సేవల పై సామర్థ్యంపై స్థానిక సాంఘిక, సంస్కృతులు చూపే ప్రభావం గురించి పూర్తిగా అవగాహన చేసుకోవడానికి సాధారణంగా జిల్లా అతిపెద్ద విభాగంగా వుంటుంది.

గ్రామ పంచాయతీ లేదా మధ్యస్థాయి పంచాయతీల వంటి స్థానిక ప్రభుత్వాలలో ఇలాంటి విషయాలను అవగాహన చేసుకోవడం సులువు. కిందిస్థాయి విజనింగ్‌తో (సమస్యల గుర్తింపు)లో స్థానికస్థాయి ప్రాధాన్యతల ను నిర్దిష్టంగా, ఆచరణాత్మక రీతిలో ప్రథమంగా ప్రస్తావించి వాటిని ఆ ప్రాధాన్యతలకు బాధ్యత వహించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలల వంటి వాటితో లెక్క పెట్టవచ్చు.

పట్టణ ప్రాంతాలలో స్థానిక పురపాలక సంస్థలు/ ప్రాంతీయ సభలు మరియు వార్డు స్థాయిలలో జరిగే విజనింగా కసరత్తు స్థానిక సమస్యల ను, ప్రాధాన్యతలను గాక సేవలలో లోటుపాట్లను కూడా గుర్తించవచ్చును. దీనిని మాస్టర్ ప్లాన్‌తో భాగంగా పట్టణ ప్రాంతాలకు ప్రాంతీయ మరియు ఆర్థికాభివృద్ధి ప్రణాళికను రూపొందించేటప్పుడు, ప్రాథమిక సదుపాయాల అభివృద్ధి మరియు భూమి, గృహనిర్మాణా కార్యక్రమాలతో లెక్క పెట్టాలి, కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ రూపొందించిన మార్గదర్శకాలను కూడా ఈ సందర్భంగా గమనంలోకి తీసుకోవాలి.

## 15 ఏళ్ల దార్శనిక (దీర్ఘ) ప్రణాళికను తయారు చేయడం

ప్రతి ప్రణాళికా కాలం ప్రారంభమైనపుడు జిల్లా ప్రణాళికను తయారు చేసేటపుడు రానున్న 10-15 ఏళ్ళ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని దార్శనిక ప్రణాళికను కూడా సిద్ధం చేయాలని అట్టడుగు స్థాయి ప్రణాళికపై నియమించిన నిపుణుల కమిటి సూచించింది. అలాంటి దూరదృష్టితో కూడిన ప్రణాళిక తయారీకి పథకాలు, కార్యక్రమాలు అవరోధం కావు అలాంటి దీర్ఘకాలిక ప్రణాళిక ఎంతో ఉపయోగకరం. ఎందుకంటే అట్టి ప్రణాళిక అమలు నాలుగుగోడలకే పరిమితం కాకుండా రానున్న కాలం అవసరాలను, సమస్యలను గుర్తించగల్గుతుంది.

నిజానికి సహేతుకమైన దార్శనిక ప్రణాళిక దీర్ఘకాలంలో వ్యయప్రాధాన్యతలను నిర్ణయించడంలో ఎంతో ముఖ్యమైన 'మార్గదర్శి'గా ఉపకరిస్తుంది. నిపుణుల బృందం నివేదికలో పేర్కొన్నట్లు ఈ దార్శనిక పత్రం లక్ష్యాలను, ఫలితాలను పేర్కొంటూ అభివృద్ధికి సంబంధించిన 3 అంశాలు : 1. మానవాభివృద్ధి సూచికలు 2. మౌలిక సదుపాయల అభివృద్ధి. 3. ఉత్పాదక రంగం అభివృద్ధి గురించి ప్రధానంగా ప్రస్తావిస్తుంది.

ప్రాథమికంగా మానవభివృద్ధి సూచికల కోసం 'విజన్'లో ఆరోగ్యం, విద్య, మహిళా శిశు సంక్షేమం, సాంఘిక న్యాయం, కనీస ప్రాథమిక సౌకర్యాల లభ్యత వంటి వాటి గురించి పేర్కొంటారు. మౌలిక సదుపాయాల 'విజన్' కు సంబంధించి జాతీయ, రాష్ట్రస్థాయిలో నిర్దేశించిన నియమాల ప్రకారం కనీస స్థాయిలను సాదించడమే మొదటిలక్ష్యం. ఉత్పాదక రంగం 'విజన్' ప్రాధాన్యతా రంగం 'విజన్'కు అనుగుణంగా వుండాలి.

ఎందుకంటే అది జిల్లా సహజవనరులు, మానవవనరుల వంటి శక్తి సామర్థ్యాలను అంచనా వేసి, ఎటువంటి దార్శనిక పత్రంలో తదుపరి సాధించ వలసిన స్థాయిపై దృష్టిని కేంద్రీకరిస్తారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, ఆర్థికాభివృద్ధికి, సాంప్రదాయక పరిశ్రమల ఆధునికీకరణ, ప్రజల నైపుణ్యాలలో సాంకేతికాభివృద్ధికి అధికంగా కృషిచేస్తారు.

పట్టణ ప్రాంతాలకు సంబంధించి, జనావాసాల ప్రాంతీయ మరియు ఆర్థికాభివృద్ధికి సంబంధించిన లక్ష్యాలు, విధానాలు, వ్యూహాలను స్థానిక సంస్థలు రూపొందించాలి. ఈ దార్శనిక ప్రణాళిక ఒక విధాన స్వరూపాన్ని రూపొందిస్తుంది. అది ఐదేళ్ళ ప్రణాళికను తయారు చేయడంలో స్థానిక సంస్థలకు మార్గదర్శిగా ఉపకరిస్తుంది. అది ప్రధాన రవాణా ప్రాంతాలు, నగరస్థాయి బహిరంగ ప్రదేశాలు, ప్రజోపయోగ ప్రాంతాలు, సాంస్కృతిక మరియు ప్రాచీన సాంస్కృతిక వైభవ ప్రాంతాలు, కార్యకలాపాల కేంద్రాలను, పేర్కొని, పట్టణ అభివృద్ధి మరియు వ్యాప్తికి దిశానిర్దేశం చేస్తుంది.

ఈ దార్శనిక ప్రణాళిక అభివృద్ధికి సంబంధించి దీర్ఘకాలిక విస్తృత స్వరూపంతో కూడినది నిర్దేశిత పట్టణాభివృద్ధి విధానాలకు అనుగుణంగా ఈ ప్రణాళికను జిల్లా ప్రణాళికా కమిటీ ఆమోదిస్తుంది, ప్రాంతీయ మరియు ఆర్థిక ప్రణాళికలను ఏకీకరించి జాతీయ, రాష్ట్ర పంచవర్ష ప్రణాళికలతో బాటు ప్రారంభించి అమలు చేయాలి.

దార్శనిక ప్రణాళికలను తయారు చేసేటపుడు పట్టణ స్థానిక సంస్థలు పట్టణ/ నగర స్థాయిలో వివిధ సంస్థలు రూపొందించిన రవాణా ప్రణాళిక, పర్యావరణ పరిరక్షణ ప్రణాళిక, ఆవాసాలు మరియు గృహప్రణాళిక, పారిశుద్ధ్య ప్రణాళిక మరియు మాస్టర్‌ప్లాన్ ప్రతిపాదనలను వాటితో సంధానించాలి. పట్టణాభివృద్ధి వల్ల పర్యావరణానికి హాని కలగకుండా ఈ చర్య అవసరం. జిల్లా దార్శనిక ప్రణాళిక, సేవలందించాల్సిన గ్రామం, సేవాకేంద్రం మరియు మార్కెట్ పట్టణాలను గుర్తించాలి. ప్రణాళిక చేర్చే అదనపు విధులు, సౌకర్యాల కోసం ఇది అవసరం.

ప్రతి స్థానిక ప్రభుత్వం దార్శనిక ప్రణాళికను రూపొందించడం అభిలాషణీయం. విజన్ లక్ష్యాల గురించి సంబంధీకులందరికీ ముందే తెలియజేస్తే అదేమంత కష్టం కాదు. నిర్ణీతకాల వ్యవధిలో ఆయా స్థాయిలలో నిర్ణీత లక్ష్యాలను ఏ మేరకు సాధించగలమో ప్రతి స్థానిక ప్రభుత్వం ప్రతిపాదనలు చేయవచ్చు. (ఉదా: రెండేళ్ళలో 90 శాతం అక్షరాస్యత, ఏడాదిలో నూరు శాతం టీకాల కార్యక్రమం అమలు, 90 శాతం నివాస ప్రాంతాలకు రక్షిత మంచి నీటి సరఫరా వంటివి). వీటికి సంబంధించి దశల వారీ అమలు పద్ధతినే అమలు చేయవచ్చు.

*– జిటిఐ*



SthanikaBW_July15.indd 26 01/08/15 5:59 PM



# పారిశ్రామిక విధానాలలో కార్మిక భద్రత ...

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్న నూతన పారిశ్రామిక విధానంలో కార్మికులకు భద్రత, సంక్షేమం, పూర్తిగా లోపించింది. పరిశ్రమలలో ఉత్పత్తిని సృష్టించే శ్రామిక వర్గానికి రక్షణలు కల్పిస్తున్న చట్టాలలో కేంద్ర ప్రభుత్వం అనేక సవరణలను పారిశ్రామికాధిపతులకు అనుకూలంగా మార్పులు తీసుకొచ్చింది. ఈ సవరణ మూలంగా కార్మికులు పారిశ్రామికాధిపతుల చెప్పుచేతుల్లో ఉండే పరిస్థితి, లేదంటే ఇంటికి సాగనంపే పరిస్థితులు రాబోతున్నాయి .**

దేశ ప్రధాని నరేంద్రమోడీ 'మేక్ ఇన్ ఇండియా' నినాదంతో విదేశీ బహుళ కార్పొరేట్ సంస్థలకు రెడ్‌కార్పెట్ పరుస్తూ ఆహ్వానిస్తున్నారు. ఇందులో భాగంగానే ఒక సంవత్సరం ఎన్డీయే పాలనలో అమెరికా, జపాన్, జర్మనీ,చైనా, రష్యా, కొరయా, సింగపూర్ తదితర దేశాలలో విస్తృతంగా పర్యటించి ఆదేశాలలోని కార్పొరేట్ దిగ్గజాలను భారతదేశానికి ఆహ్వానిస్తున్నారు. దేశాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకెళ్లడానికి నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రకటించారు. భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి కార్పొరేట్ శక్తులకు అనేక రాయితీలు ప్రకటించారు.



## కార్మిక చట్టాలలో మార్పులు

పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మికచట్టాలలో అనేక సవరణలు తీసుకొచ్చిన గత ఆరు దశాబ్దాలుగా కార్మికవర్గం పోరాడి సాధించుకున్న చట్టాలలో సవరణలు తీసుకొని వారి హక్కులపైన ముఖ్యంగా పారిశ్రామిక వివాదాల చట్టంలోని చాప్టర్-5బిని ఫ్యాక్టరీ చట్టంలోని సెక్షన్ 56ను సవరించడం, కనీస వేతనాలు చట్టాన్ని సవరించి 1956 నుండి దేశంలో అమలవుతున్న సూత్రానికి నీళ్లు వదిలారు.

300లోపు కార్మికులుంటే అనుమతి లేకుండా 'లే ఆఫ్'కు అనుమతి ఇచ్చారు. కొన్ని పరిశ్రమలకు రికార్డులు, రిటర్న్‌మెయింటనెన్స్ చేయకుండా మినహాయింపు ఇస్తూ కార్పొరేట్ల రుణం తీర్చుకునేందుకు ఈ చర్యలు చేపట్టారు. కార్మికులను తమ ఇష్టానుసారంగా ఎప్పుడైనా ఉద్యోగాల నుండి తొలగించడానికి వీలుగా హైర్ అండ్ ఫైర్ సిస్టంను కొనసాగింపునకు సానుకూలంగా నూతన పారిశ్రామిక పాలసీలలో అవకాశం కల్పించారు.

## తెలంగాణ ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు

తెలంగాణను పారిశ్రామికంగా సుసంపన్నం చేసే లక్ష్యంతో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తయారు చేసిన కొత్త పారిశ్రామిక విధానం టియస్ ఐపాస్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 12న ఆవిష్కరించారు. 'ఈజ్ టూడు బిజినెస్' ప్రాతిపదికగా మేక్ ఇన్ తెలంగాణను ప్రోత్సహించడం లక్ష్యంగా రూపొందించిన పారిశ్రామిక పాలసీ వల్ల వేలకోట్ల రూపాయల పెట్టుబడులు లక్షల సంఖ్యలో ఉద్యోగాలు కల్పించబడతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పాలసీ ప్రారంభ రోజునే ఎనిమిది వేల కోట్ల రూపాయలతో వివిధ ప్రాజెక్టులు నెలకొల్పుతున్నట్లు ఐటిసి ఛైర్మన్ వై.సి దేవేశ్వర్ ప్రకటించారు.



SthanikaBW_July15.indd 27 01/08/15 5:59 PM



తెలంగాణ రాష్ట్రం సత్వరం పురోగమించాలంటే పారిశ్రామిక విధానం కావాలి. ఖనిజ, సంపద, సహజ వనరులు పుష్కలంగా ఉన్న ఈ రాష్ట్రంలో సరైన మౌలిక సదుపాయాలుంటేనే పారిశ్రామికాభివృద్ధి సాధ్యం. తెలంగాణ పారిశ్రామికీకరణకు సమగ్రమైన నూతన పాలసీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. పారిశ్రామికీకరణకు మౌలిక సదుపాయాలమైన, భూమి, నీరు, విద్యుత్, రవాణా, ఖనిజ తదితర సౌకర్యాలు కల్పించడానికి అనుమతులు సింగిల్‌విండో విధానాన్ని రూపొందించి టియస్ ఐయస్ ప్రకటించింది.

ఈ నూతన పాలసీని దేశంలోనే లేదని, దీని మూలంగా కార్పొరేట్ పెట్టుబడుదారులు ముందుకు వస్తున్నారని రాష్ట్రప్రభుత్వం గొప్పగా ప్రకటించింది. కానీ రాష్ట్రంలో మూసివేసిన, మూతపడుతున్న 'లే ఆఫ్' లో ఉన్న పరిశ్రమలను పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలి. ఉపాధి కోల్పోయిన కార్మికులకు ఉపాధి కల్పనకు చర్యలు తీసుకోవాలి.

## గత తప్పిదాలు జరగకుండా చూడాలి

రాష్ట్రంలో వ్యవసాయం తర్వాత పారిశ్రామిక రంగానిదే కీలకపాత్ర, పెట్టుబడులు పెట్టి పరిశ్రమ స్థాపించడం ద్వారా ఉపాధి కల్పన ఎగుమతులు, దిగుమతులలో అనుబంధ రంగాల అభివృద్ధి ప్రభుత్వానికి పన్నులు చెల్లింపువల్లనే రాష్ట్ర ప్రగతి పురోగమిస్తుంది. గత ప్రభుత్వాల పాలనలో పారిశ్రామికరంగం దారి తప్పింది. పరిశ్రమల పేరిట భూముల వ్యాపారం సాగిస్తూ పారిశ్రామిక అవసరాలకు ఇవ్వాల్సిన భూములను స్థిరాస్తి, వ్యాపారులకు కట్టబెడుతూ, స్థానిక పారిశ్రామికవేత్తలను విస్మరించి బినామీ సంస్థలకు ఎర్రతివాచి పర్చారు.

వేల ఎకరాల భూములను కట్టబెట్టిన ప్రభుత్వ ఖజానాకు గండిగొట్టారు. ముఖ్యంగా రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ, జిల్లాల్లో వృధా కన్పించే వేల ఎకరాల భూములే పారిశ్రామిక వైఫల్యాలకు నిదర్శనాలు. పైరవీలు చేస్తేనే పరిశ్రమలు అన్నట్లు గల పాలకులు వ్యవహరించారు. రాష్ట్రంలో కీలక పరిశ్రమలు మూతపడి వాటి భూములు ప్రైవేటు వ్యక్తుల పాలయ్యాయి.

గతంలో యుపిఏ ప్రభుత్వం (2004-2014) కాలంలో ఎన్ఇజడ్‌ల పేరుతో వేల ఎకరాల భూములిచ్చి ఎగుమతి, దిగుమతులలో పన్నులు రాయితీలు ఇచ్చి పారిశ్రామిక కారిడార్‌లు ఏర్పాటు చేసినప్పటికీ పరిశ్రమలు రాకపోగా కేటాయించిన భూములతో రియల్ ఎస్టేట్‌తో బిల్డర్స్ వ్యాపారం చేస్తున్నారు. ప్రారంభమైన అతికొద్ది ఎస్ఇజడ్‌లలో కార్మికులు సంఘాలు పెట్టుకోనియకుండా నిర్ధాక్షిణ్యంగా అణచివేయబడిన దాఖలాలున్నాయి

## భూముల కేటాయింపులో జాగ్రత్తలు

పరిశ్రమలకు భూముల కేటాయింపులో వ్యవసాయేతర భూములు కేటాయించాలి. అవి దొరకని సందర్భంలో ఒక పంట భూములనే తీసుకోవాలి. పరిశ్రమలకు వాస్తవంగా అవసరమైన భూమిని మాత్రమే ఇవ్వాలి. ఒప్పందాల సమయంలోనూ అప్రమత్తత అవసరం. రాయితీలు ప్రోత్సాహకాలను పరిశ్రమలు ప్రారంభించాకే ఇవ్వాలి. పరిశ్రమల మాటున కాలుష్య సమస్య పెరిగే ప్రమాదం ఉన్నందున తగిన చర్యలు తీసుకోవాలి. పారిశ్రామిక పార్కులను ప్రభుత్వం పెద్దఎత్తున ప్రారంభించాలి.

కొత్త పారిశ్రామిక వేత్తలకు అందులో స్థలాలు ఇచ్చి రవాణా సౌకర్యాలను నూతన రోడ్లు, రైలుమార్గాల నిర్మాణం జరగాలి. సాంప్రదాయేతర ఇంధన వనరుల వాడకాన్ని మరింత ప్రోత్సాహకారాలు ఇవ్వాలి. త్వరగా అనుమతులు ఇవ్వడం, నీరు, స్థలం కేటాయింపులు, విద్యుత్ కోతలు లేకుండా చూడటం పరిశోధన అభివృద్ధి కార్యకలాపాలకు పెద్దపీట వేయడం ముఖ్యం. అన్నింటికీ మించి ఉత్పత్తిరంగం ముఖ్యమైనది. దాని ద్వారా ఎందరికో ఉద్యోగాలు లభిస్తాయి.

## కార్మికులకు భద్రత, సంక్షేమం

నూతన పారిశ్రామిక విధానంలో భాగంగా వేల ఎకరాల భూములను చౌకగా కట్టపెడుతూ పరిశ్రమలకు 15 రోజులలోనే అనుమతులు ఇస్తూ రోడ్డు, నీరు, విద్యుత్ తదితర సౌకర్యాలకు వేల కోట్లు ఖర్చుపెడుతూ రెడ్



కార్పెట్ పరుస్తున్న ముఖ్యమంత్రి పరిశ్రమలలో పనిచేయడానికి వస్తున్న లక్షలాది మంది ఉద్యోగ కార్మికులకు జీవనప్రమాణాలు పెంచేలా కనీస వేతనాలు, ఉద్యోగ భద్రతకు ఎలాంటి గ్యారంటీ ఇవ్వకపోవడం శోచనీయం.

ప్రభుత్వం 15 రోజులలోనే అనుమతి ఇస్తామని చెపుతున్న సర్కారు ఆ పరిశ్రమల్లో కార్మికచట్టాలను విధిగా అమలు చేయాలని చెప్పకపోవడం దారుణం. పారిశ్రామిక విధానంలో కార్మికులకు తగిన రక్షణతో పాటు సంక్షేమం కల్పించే విధంగా ఉండాలి.

పారిశ్రామిక పాలసీలో భాగంగా అందులో పనిచేసే కార్మికులకు తగిన మౌలిక సౌకర్యాలైన గృహవసతి, స్కూల్స్, హాస్పిటల్స్ తదితర వసతుల కల్పన, పనిచేస్తున్న కార్మికులకుకార్మిక చట్టాలు, కనీస వేతనాలు, పి.ఎఫ్, గ్రాట్యూటీ, ఇయస్ఐ,తదితర సంక్షేమ పథకాలు కల్పించాల్సి వుంది. అలాగే స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలి.

*-ఎన్‌పిఆర్*



SthanikaBW_July15.indd 28 01/08/15 5:59 PM

# నిజామాబాద్ జిల్లా

**నిజామాబాద్‌ను 8వ శతాబ్దములో రాష్ట్రకూట వంశానికి చెందిన ఇంద్రవల్లభ పాంత్యవర్మ ఇంద్ర సోముడనే రాజు పరిపాలించాడు. అతని పేరు పైననే ఈ ప్రాంతానికి ఇందూరు అని పేరు వచ్చినది. 20వ శతాబ్దం తొలినాళ్ళ వరకు కూడా ఈ ఊరు, జిల్లా ఇందూరుగానే పిలవబడింది. 1905వ సంవత్సరంలో ఈ ప్రాంతం నుండి (సికింద్రాబాద్ నుండి మన్మాడ్ వరకు) రైలు మార్గం ఏర్పాటు చేసినప్పుడు ఇక్కడి ప్రాంతానికి అప్పటి రాజు నిజాం-ఉల్‌ముల్క్ పేరు పెట్టి జిల్లా పేరును నిజామాబాదుగా మార్చడం జరిగింది**

రెవిన్యూ డివిజన్లు : 3 (బోధన్, నిజామాబాద్, కామారెడ్డి)




### రవాణా

జిల్లాలో బెంగళూరు నుండి నాగపూర్‌కు వెళ్ళే ఏడవ నంబరు జాతీయ రహదారి 169 కి.మీ ప్రయాణం చేస్తుంది. జిల్లాలో 1245 కి.మీ.రోడ్లు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్నాయి. జిల్లా గుండా సికింద్రాబాదు-నాందేడ్ మార్గం వెళ్ళుచుండగా, జానకంపేట్ నుంచి బోధన్ వరకు మరో మార్గం ఉంది.

| | | | | | |
|---|---|---|---|---|---|
| జిల్లా కేంద్రం | : | నిజామాబాద్ | ప్రాథమిక పాఠశాలల సంఖ్య | : | 2174 |
| వైశాల్యము | : | 7,956 చ.కి.మీ | సెకండరీ పాఠశాలల సంఖ్య | : | 452 |
| జనాభా (2011) | : | 25,52,073 | బ్యాంకులు | : | 135 |
| పురుషులు | : | 12,52,191 | వర్షపాతం | : | 780.1 మి.మీ |
| స్త్రీలు | : | 12,99,882 | అడవులు | : | 1.83 లక్షల హెక్టార్లు |
| జనసాంద్రత | : | 321 | ఆసుపత్రులు | : | 35 |
| జనాభా నిష్పత్తి | : | 1040:1000 | వైద్యుల సంఖ్య | : | 132 |
| జనాభా పెరుగుదల | : | 8.80%(2001-11) | ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు | : | 35 |
| అక్షరాస్యత | : | 62.25 శాతం | డిస్పెన్సరీలు | : | 32 |
| పట్టణప్రాంత అక్షరాస్యత | : | 59.05 శాతం | తపాలా ఆఫీసులు | : | 486 |
| గ్రామాల్లో అక్షరాస్యత | : | 27.90 శాతం | మండలాలు | : | 36 |
| పురుషులలో అక్షరాస్యత | : | 72.66 శాతం | జిల్లా పరిషత్ (జడ్పీటీసీ)లు | : | 36 |
| స్త్రీలలో అక్షరాస్యత | : | 52.33 శాతం | మండల పరిషత్ (ఎంపీటీసీ) | : | 479 |
| ఓటర్లు పురుషులు | : | 5,46,733 శాతం | ప్రధాన పట్టణాలు | : | 3 |
| ఓటర్లు స్త్రీలు | : | 5,89,164 | గ్రామాలు | : | 992 |
| షెడ్యూల్డ్ కులాలు (2011) | : | 3,71,074(1.79%) | గ్రామ పంచాయితీలు | : | 718 |
| షెడ్యూల్డ్ తెగలు(2011) | : | 1,92,941(3.26%) | చిన్న తరహా పరిశ్రమలు | : | 2991 |
| పార్లమెంటు స్థానాలు | : | 2 | భారీ తరహా పరిశ్రమలు | : | 12 |
| అసెంబ్లీ స్థానాలు | : | 9 | సాగుభూమి | : | 3.05 లక్షల హెక్టార్లు |
| మున్సిపాలిటీలు | : | 3 | | | |



SthanikaBW_July15.indd 29 01/08/15 5:59 PM

కరీంనగర్ నుంచి నిజామాబాద్‌కు కొత్తగా నిర్మిస్తున్న రైలుమార్గం పురోభివృద్ధిలో ఉంది. జిల్లా గుండా ఉత్తర-దక్షిణంగా 44వ నెంబరు జాతీయ రహదారి మరియు నిజామాబాద్-భూపాలపట్నం జాతీయ రహదారి వెళ్ళుచున్నాయి. కామారెడ్డి, డిచ్‌పల్లి, నిజామాబాద్, ఆర్మూర్ జాతీయరహదారిపై ఉన్న ప్రధాన పట్టణాలు.

## ముఖ్యనదులు

గోదావరి, మంజీర, పులాంగు, భౌగోళికంగా నిజామాబాద్ జిల్లా దక్కను పీఠభూమిలో ఉంది. దీనికి ఉత్తరభాగంలో గోదావరి, మంజీర నదులు ప్రవహిస్తున్నాయి. సముద్రమట్టానికి 1000-1650 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఈ రెండు నదుల వల్ల ప్రధానంగా నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులు ప్రజలకు జీవనాధారమయ్యాయి. ధాన్యాగారంగా పేరొందిన నిజామాబాద్ జిల్లాకు ఈ నదులు ఆయువుపట్టు అయ్యాయి. జిల్లాలో ప్రధానంగా సాగయ్యే వరి, చెరుకు, మొక్కజొన్న తదితర పంటలకు ఈ నీరే ఆధారమైంది.

విశేషమేమంటే మంజీరా ఉపనది జిల్లాలో అంతమవుతుండగా, మహారాష్ట్ర నుంచి వచ్చే గోదావరి అక్కడి నుంచే జిల్లాలోకి ప్రవేశిస్తుండడం. ఈ ప్రదేశంలో హరిద్రా, గోదావరి, మంజీర మూడు నదుల సంగమం త్రివేణి సంగమంగా ప్రసిద్ధి పొందింది. ఈ ప్రదేశం రెంజల్ మండల్ కందకుర్తి వద్ద ఉంది.

## ముఖ్య పంటలు

వ్యవసాయపరంగా నిజామాబాద్ జిల్లాకు అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ స్థానం ఉంది. ఇక్కడి నేలలు రాష్ట్రంలోనే సారవంతమైనవి. అందుకే పంటల ఉత్పాదకతలో ఈ జిల్లా ప్రథమ స్థానం వహిస్తుంది. సజ్జల ఉత్పత్తిలో ఈ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది. జిల్లాలో మొత్తం 36 మండలాలు, మూడు రెవెన్యూ డివిజన్‌లుండగా, వ్యవసాయశాఖకు వచ్చేసరికి 12 ఏడీఏ డివిజన్‌లు ఉన్నాయి. ఇక్కడ పండించే పంటలకు విదేశాల్లో మంచి డిమాండ్ ఉంది.

పంటలను పండించడంలో ఆర్మూర్ మండలం అంకాపూర్ జాతీయ స్థాయిలో ఆదర్శ గ్రామంగా ఎంపికైంది. జిల్లాలో హైబ్రిడ్ విత్తనోత్పత్తి ఇక్కడి నుంచే ప్రారంభమైంది. తెలంగాణ జిల్లాల్లోని అతిపెద్ద మార్కెట్ యార్డులో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డు ఒకటి. ఆదిలాబాద్, కరీంనగర్‌తో పాటు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఇక్కడి మార్కెట్‌కు పసుపు, ఆమ్‌చూర్ (మామిడిపొడి) విక్రయించడానికి తీసుకొని వస్తారు. కమ్మర్‌పల్లిలో పసుపు పరిశోధన కేంద్రం, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో సామాన్య సౌలభ్య పసుపు కేంద్రం వేల్పూర్ మండలంలో ఏర్పాటు చేశారు.

ఏటా ఖరీఫ్ సీజన్‌లో అన్ని పంటల సాధారణ విస్తీర్ణం 2,68,770 హెక్టార్లలో, రబీ సీజన్‌లో అన్ని పంటల సాధారణ విస్తీర్ణం 1, 46,533 హెక్టార్లలో ఉంటుంది. ప్రధానంగా వరి, సోయాబీన్, మొక్కజొన్న, వేరుశెనగ, పసుపు, పత్తి, చెరకు, పప్పు దినుసుల పంటలు సాగవుతాయి.

## ముఖ్య పరిశ్రమలు

చక్కెర, ఆల్కహాలు, బెల్లము దేశంలో అతి పెద్ద చక్కెర ఫ్యాక్టరీ నిజాం షుగర్స్ బోధన్‌లో ఉంది.

## నీటి పారుదల

రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లాకు అన్నపూర్ణ అన్న పేరుంది. జిల్లా జనాభాలో 70 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. మొత్తం భౌగోళిక వైశాల్యం 7.674 లక్షల హెక్టార్లు. ఇందులో నీటిపారుదల భూభాగం 1.683 లక్షల హెక్టార్లు. వ్యవసాయ భూభాగం 2.487 లక్షల హెక్టార్లు. ఇందులో తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ జిల్లా వరప్రదాయిని నిజాంసాగర్‌తోపాటు పలు చిన్న ప్రాజెక్టులు నిర్మించారు.

**జిల్లాలో వర్షపాతం** : జిల్లాలో ఎక్కువ వర్షపాతం రుతుపవనాల వల్ల కురుస్తుంది. జిల్లాలో సగటు వర్షపాతం 1081 మి.మీ.

## విద్యాసంస్థలు

నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు పెంపొందించేందుకు 2006లో నిజామాబాద్ జిల్లాలోని డిచ్‌పల్లి కేంద్రంగా తెలంగాణా విశ్వవిద్యాలయం ఏర్పడింది. ఇది వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఉన్న బిక్నూర్ పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రం 2011-12 విద్యా సంవత్సరం నుండి తెలంగాణా విశ్వవిద్యాలయం దక్షిణ క్యాంపసుగా మారింది.

**పార్లమెంటు నియోజక వర్గాలు 2 : 1. నిజామాబాద్, 2. జహీరాబాద్**

**శాసనసభ నియోజక వర్గాలు 9 : 1. ఆర్మూర్, 2. బోధన్, 3. నిజామాబాద్ (అర్బన్) 4. నిజామాబాద్ (రూరల్), 5. బాల్కొండ 6. బాన్సువాడ, 7. ఎల్లారెడ్డి 8. కామారెడ్డి 9. జుక్కల్ (ఎస్‌సి).**

## చూడదగ్గ ప్రదేశాలు

నిజాంసాగర్ ప్రాజెక్టు, బోధన్ (చక్కెర పరిశ్రమ), రుద్రూరు, మంచిపల్లి రిజర్వాయర్, నిజామాబాద్ కోట, అచ్చంపేట, దోమకొండ, నీలకంఠేశ్వరాలయం, సారంగపూర్ హనుమాన్ మందిరం, తిలక్ గార్డెన్, ఖిల్లా, తెలంగాణ విశ్వవిద్యాలయం, పోచారం, అలీసాగర్, నిజామాబాద్ కోట, డిచ్‌పల్లి రామాలయం, మల్లారం అడవి, అశోక్‌సాగర్, సారంగాపూర్, ఆర్మూర్ రోడ్డులోని శిలలు మొదలైనవి జిల్లాలోని కొన్ని పర్యాటక ఆకర్షణలు. నిజామాబాద్‌లోని జిల్లా పురాతత్వ ప్రదర్శనశాలలో పాతరాతియుగం నుండి విజయనగర సామ్రాజ్య కాలం వరకు మానవ నాగరికత పురోగతిని తెలియజేసే పురాతన వస్తువులు ఉన్నాయి. 2001 అక్టోబర్లో ప్రారంభమైన ఈ ప్రదర్శనశాలలో పురాతత్వ విభాగం, కాంస్య, అలంకరణ విభాగం అనే మూడు విభాగాలు ఉన్నాయి. బిద్రీ వస్తువులు మరియు అనేక రకాలైన ఆయుధాలు కూడా ప్రదర్శనలో ఉన్నాయి.

**జిల్లా సరిహద్దులు :** ఉత్తరం-ఆదిలాబాద్, దక్షిణం-మెదక్, తూర్పు-కరీంనగర్, పశ్చిమం-మహారాష్ట్ర.

**మండలాలు - 36 :** 1.బాల్కొండ 2. ఆర్మూర్ 3. జక్రాన్‌పల్లి 4. మోర్తాడ్ 5. కమ్మర్‌పల్లి 6. వైల్‌పూర్ 7. భీంగల్ 8. సిరికొండ 9. నందిపేట్ 10. నవీపేట్ 11. మాక్లూర్ 12. నిజామాబాద్ 13. డిచ్‌పల్లి 14. ధార్‌పల్లి 15. రెంజల్ 16. బోధన్ 17. కోటగిరి 18. వర్ని 19. మద్నూర్ 20. బిచ్కుంద 21. జుక్కల్ 22. బిర్కూర్ 23. బాన్సువాడ 24. నిజాంసాగర్ 25.పిట్లం 26. గాంధారి 27. లింగంపేట 28. ఎల్లారెడ్డి 29. నాగిరెడ్డిపేట్ 30. సదాశివనగర్ 31. తాడ్వాయి 32. కామారెడ్డి 33. మాచారెడ్డి 34. దోమకొండ 35.భిక్కునూర్ 36. ఎడపల్లి.

***- ఐ& పిఆర్***



SthanikaBW_July15.indd 30 01/08/15 5:59 PM

# విముక్తిపథంలో అవిశ్రాంత యోధుడు

**తొలితరం కమ్యూనిస్టు యోధుడు, ప్రజాకవి, కార్మిక సంఘ నాయకుడు మహ్మద్ మఖ్దూం మొహియుద్దీన్. ఈయన మెదక్ జిల్లా అందోల్‌లో 1908 ఫిబ్రవరి 4న జన్మించారు. వీరి పూర్వీకులు ఉత్తరప్రదేశ్‌లోని అజంగఢ్ ప్రాంతం నుంచి బతుకు తెరువు కోసం అందోల్‌కు వలస వచ్చారు. మఖ్దూం తండ్రి మహమ్మద్ గౌస్. ఆయన పరమభక్తుడు. నిజాం ప్రభుత్వంలో సూపరింటెండ్‌గా పనిచేసేవాడు.**

మఖ్దూం పసివాడుగా ఉండగానే తండ్రి కన్ను మూశాడు. తల్లి ఉమ్దా బేగం భర్త మరణానంతరం మరో వివాహం చేసుకుంది. మఖ్దూం, పినతండ్రి అయిన బషీరుద్దీన్ దగ్గర పెరిగాడు. అందోల్‌లో విద్యాభ్యాసం మొదలైంది. ఆ తర్వాత హైదరాబాద్‌లో గ్రాడ్యుయేషన్, పి.జి. చేశాడు. మఖ్దూంకు మొదట్నుంచీ పుస్తకపఠనం, రచనా వ్యాసంగం ఇష్టమైన అభిరుచులుగా ఉండేవి. కారల్ మార్క్స్ రచనలతో ప్రభావితుడై మార్క్సిజం వైపు మరలినాడు. సింగరేణి కార్మికోద్యమంలో మఖ్దూం చెరగని ముద్ర వేశాడు. వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమానికి ఎంతగానో శ్రమించాడు.



మఖ్దూంను మూడు రకాలుగా చూడవచ్చు. 1. అంతర్జాతీయ ఉర్దూ కవిగా. 2. కమ్యూనిస్టు నాయకుడిగా 3. కార్మిక సంఘ నాయకుడిగా.

మఖ్దూం ఆ రోజుల్లో అష్టకష్టాలు పడుతూ చదువుకున్నాడు. ఉద్యమ అవసరాల రీత్యా ఆయన ట్యూషన్లు చెప్పాడు. చిత్రపటాలను అమ్మాడు. వివిధ పత్రికలకు వ్యాసాలు రాశాడు. హైదరాబాద్‌లో రాష్ట్ర దఫ్తర్‌లో గుమాస్తాగా, అనంతరం హైదరాబాద్‌లోని సిటీ కళాశాలలో ఉపాధ్యాయునిగా పనిచేశాడు. ఆయన జీవితమంతా కష్టాల సుడిగుండంలో కొనసాగింది. అయితే ఎన్ని కష్టనష్టాలు ఎదురొచ్చినా తాను నమ్ముకున్న సిద్ధాంతాన్ని ఏనాడూ మరిచిపోలేదు. హైదరాబాద్‌లో కామ్రేడ్స్ అసోసియేషన్ పేరుతో నడిపిన చర్చావేదికలో మఖ్దూం మొహియుద్దీన్, డా. రాజబహదూర్ గౌర్ వంటి మహనీయులు కమ్యూనిస్టు పార్టీవైపు నిలిచారు.

మఖ్దూం మతోన్మాదానికి వ్యతిరేకంగా, లౌకికశక్తులను ఏకం చేశాడు. యువకులకు మార్క్సిజం, లెనినిజం ఆలోచనా విధానాలను నూరిపోశాడు. రాజకీయంగాదోపిడీకి వ్యతిరేకంగా జనాన్ని సమీకరించాడు. రైతాంగ ఉద్యమానికి శ్రీకారం చుట్టాడు. మఖ్దూం తన కార్యకలాపాలతో తెలంగాణా రాజకీయాల్లో గొప్ప మార్పులు తీసుకువచ్చాడు. మఖ్దూం వ్యక్తిగత జీవితం చాలా నిరాడంబరమైంది.

తెలంగాణా ప్రాంతానికి ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చిన మహనీయుడు మఖ్దూం. భూపోరాటం, కార్మికోద్యమాలలో చురుకైన పాత్ర పోషించారు. నిజాం నిరంకుశ రాచరిక పాలనకు వ్యతిరేకంగా తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటానికి పల్లె పల్లెలో విప్లవాగ్నులు రగిల్చారు. ఆనాటి అలుపెరుగని ప్రజా పోరాటంలో పుచ్చలపల్లి సుందరయ్య, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, ఆరుట్ల రాంచంద్రారెడ్డి, కట్టూరి రామచంద్రారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, మఖ్దూంలు నేటికీ ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయారు. వారు నాలుగు వేల గ్రామాలను విముక్తి పథంలో నడిపించారు.

దొరల, భూస్వాముల భూములను పేదలకు పంచారు. తెలంగాణా అంతటా ఎర్రజెండాలు ఎగురవేశారు. కులతత్వం, మతతత్వాలకు వ్యతిరేకంగా రాజీ ఎరుగని పోరాటాన్ని నడిపిన మహోన్నత నాయకుడు కామ్రేడ్ మఖ్దూం. మెదక్ జిల్లాలో కవల్ కిషన్‌తో కలిసి భూపోరాటాలు నిర్వహించారు. మెదక్ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమాలలో మఖ్దూం, కవల్‌కిషన్‌లు నడిపిన ఉద్యమం మైలురాయి వంటిది. సింగరేణి కార్మికోద్యమాలలో దవూరి శేషగిరిరావుతో కలిసి సింగరేణి కార్మిక హక్కుల సాధనలో ఎన్నో విజయాలను సాధించాడు మఖ్దూం. 68,000 కార్మికులను పనిలో పర్మినెంట్ చేయడం కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టి విజయాలు సాధించాడు.

మఖ్దూం 1941లో హైదరాబాద్ ఉర్దూ అభ్యుదయ రచయితల సంఘాన్ని స్థాపించాడు. 1944లో అఖిల భారత అభ్యుదయ రచయితల సమావేశాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనాడు. మహామేధావి, రాజకీయ విశ్లేషకుడు, అంతర్జాతీయ ఉర్దూకవి, షాయర్, ఇంక్విలాబ్, అభ్యుదయ కవి, విప్లవరచయిత బిరుదాంకితుడు. గొప్ప నాటకకర్త. ప్రజాగాయకుడు, నటుడు. మఖ్దూం రచించిన గజళ్లు పాఠ్యాంశాలలోను, సినిమాలలోను ఉపయోగించారు. ఫిర్ ఛిడీ, బాత్, బాత్ పూలోంకి అనే గజల్ సుప్రసిద్ధమైంది.

1944లో సుర్ఖ్ సవేరా (అరుణోదయం) 1961లో గుల్ ఎతర్, 1966లో బిసాత రక్సే పేరిట మూడు కవితా సంపుటాలను రచించాడు. 1944–51లో తెలంగాణ అనే కవిత రచించాడు. హుజూర్‌నగర్ నుంచి శాసనమండలి సభ్యుడిగా ఎన్నికయ్యాడు. ఫాసిజానికి వ్యతిరేకంగా, సమసమాజ స్థాపనకోసం పోరాడాడు.

అభ్యుదయభావాలతో పీడిత, తాడిత ప్రజల పక్షాన నిలిచి, కలంయోధుడిగా, కమ్యూనిస్టు కార్మిక నాయకుడిగా తెలంగాణా సాయుధ పోరాట యోధునిగా కష్టజీవులకు, తన జీవితాన్ని అంకితం చేసి అమరవీరుడైనాడు.

మఖ్దూం 1969లో ఆగస్టు 25న కన్నుమూశాడు. భౌతికంగా మఖ్దూం మన మధ్య లేకున్నా ఆయన ప్రజల హృదయాల్లో చిరంజీవిగానే ఉన్నారు. హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో ఉన్న సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం పేరిట కొనసాగుతోంది. కమ్యూనిస్టుల ఐక్యతే మఖ్దూంకు అసలైన నివాళి

*– ఎస్.పి.ఆర్.*



SthanikaBW_July15.indd 31 01/08/15 5:59 PM

# ప్రసంగం మరచిపోలేనిది

**పదవులు, అధికారం కంటే ప్రజల బతుకులే ముఖ్యమని తలచిననేత. ఇవాళ్ల ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమాన్ని ముందే కలగన్న మహనీయుడు కొండా వెంకటరంగారెడ్డి. ఈయన 1890 డిసెంబర్ 12న చేవేళ్ల తాలుకాలోని పెద్ద మంగళారం గ్రామంలో కొండా చెన్నారెడ్డి, బుచ్చమ్మ దంపతులకు జన్మించాడు.**

ఊర్లో సర్కారు బడి లేకపోవడం వల్ల  తండ్రి తన సొంత ఖర్చుతో ఊరిలో ఒక టీచర్‌ను పెట్టి వీధి బడిని నడిపించాడు. వ్యవసాయ కుటుంబమే అయినా కొడుకును హైదరాబాద్‌లో చదివించే స్తోమత లేక వీధి బడిలో



**కొండా వెంకటరంగారెడ్డి 45 వ వర్ధంతి - జూలై 14**

చదువుకోవాల్సి వచ్చింది. తర్వాత ఉన్నత విద్య కోసం హైదరాబాద్‌కు పంపారు. అక్కడ చదువుకుంటున్న సమయంలోనే మహిళలు, పేదలు, దళితుల  దయనీయ పరిస్థితుల గూర్చి రంగారెడ్డి ఆవేదన చెందేవారు. వాళ్ల దుస్థితిని రూపు మాపాలేమా? అని ఆలోచించేవారు.

నిజాం కాలంలోనే సంఘ సంస్కరణలపై దృష్టి సాధించిన మహానుభావుడు. అప్పటికే తిష్టవేసి ఉన్న అనేక దురాచారాలపై కొరడా ఝులిపించాడు. కులపీడన, సాంఘిక దురాచారాలపై రాజీ లేని పోరాటం జరిపాడు. దళితులు ఆ రోజుల్లో మంచినీటి బావుల దగ్గర బిందెలు పట్టుకుని దూరంగా నిలబడేవారు. ఎవరైనా దయతలచి ఇన్ని నీళ్లు పోస్తేనే త్రాగాలి. లేదా దూరంగా ఏదైనా బావి నుండి తెచ్చుకోవాలి. ఈ సామాజిక రుగ్మతను రూపుమాపాలి అని అనుకున్నాడు రంగారెడ్డి.

ఈ సామాజిక రుగ్మతలు ఎప్పుడు సమాజం నుండి దూరం అవుతాయో అని బాధపడేవాడు. చాలా రోజులు నిస్సహాయంగా ఉండిపోయానని దిగులు చెందాడు. తనకు అవకాశం వచ్చినప్పుడల్లా గళం విప్పి కులవ్యవస్థ నిర్మూలనకు కృషి చేశాడు. ఆరోజుల్లో దళితులకు సర్కారు ఉద్యోగాలు చివరకు పటేల్ పట్వారి, గుమస్తా ఉద్యోగం కూడా ఇవ్వకూడదు అని ప్రభుత్వం అంక్షలు, నిషేధం  ఉంది. ఇలాంటి పద్ధతిని నిర్మూలించాలని, దేవాలయాలలో హరిజనులకు ప్రవేశం కల్పించాలని తపన పడ్డాడు.

విద్యార్థి దశలో తన అనుభవాలు ఎవరూ ఎదుర్కోకూడదు అని రెడ్డి హాస్టల్, బాలుర పాఠశాల ఆంధ్రసరస్వతి బాలికల పాఠశాల ఆంధ్రా విద్యాలయం, వెంకటరావు మెమోరియల్ ఉన్నత పాఠశాల, ఎవి.కళాశాల మొదలైన వాటి స్థాపనకు విశేష కృషి చేశాడు.

తెలంగాణ సాయుధ పోరాట రోజుల్లోనే పల్లె పల్లెన ఉద్యమ మల్లెలను చల్లించాడు. కొండా రంగారెడ్డి 1936లో మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్ లో జరిగిన 5వ ఆంధ్రమహాసభకు అధ్యక్షత వహించాడు. ఆ తర్వాత కొనసాగిన తన రాజకీయ ప్రస్థానంలో ఏనాడు మడమ తిప్పింది లేదు. ప్రజల కోసం పట్టిన పట్టు వదలక ప్రజలకు నష్టం కలిగించే దేనినైనా వ్యతిరేకించే నైజం రంగారెడ్డి సొంతం.

తెలంగాణను ఆంధ్రాలో కలపాల? వద్దా? అనే విషయంపై ఆ రోజుల్లో కూడా కాంగ్రెస్ అదిష్టానం ప్రజాభిప్రాయాన్ని తెలుసుకునే ప్రయత్నం చేసింది. ఆ సమయంలో రంగారెడ్డి చూపిన తెగువ అసామాన్యమైనది.

తెలంగాణలో 95% మంది విలీనాన్ని వ్యతిరేకిస్తున్నారు అనే విషయాన్ని అప్పటి ప్రధాని నెహ్రూకు నిర్బంధంగా చెప్పిన నాయకుడు కొండా వెంకట రంగారెడ్డి. అందుకే అధిష్టానానికి రంగారెడ్డి అంటే వెన్నులో వణుకు. అంతెందుకు నాగార్జుసాగర్ శంకుస్థాపన సమయంలో అప్పటి ప్రధాని నెహ్రూ హైద్రాబాద్‌కు వచ్చినపుడు బేగంపేట విమానాశ్రయం దారిలో జనం తెలంగాణ రాష్ట్రాన్ని కోరుతూ ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సంగతి నెహ్రూకు భయపడకుండా వివరించాడు రంగారెడ్డి.

అయినప్పటికి ఆంధ్రానాయకుల లాబియింగ్‌కు ఢిల్లీ లొంగిపోవడంతో రంగారెడ్డి నిస్సాహుడు అయిపోయాడు. విలీనాన్ని అడ్డుకునేందుకు శత విధాల ప్రయత్నించిన అధిష్టానం ఒప్పుకోలేదు. నిజాం సంస్థానంతో పాటు హైదరాబాద్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించిన రంగారెడ్డి 1956 ఫిబ్రవరి 20న జరిగిన పెద్ద మనుషుల ఒప్పందంలో కీలక వ్యక్తి.

ఉమ్మడి రాష్ట్రంలో కె.వి రంగారెడ్డి 1959లో నీలం సంజీవరెడ్డి ప్రభుత్వంలో రెవిన్యూ శాఖ మంత్రిగా, ఆ తరువాత ఉపముఖ్యమంత్రిగా పనిచేశాడు. బూర్గుల రామకృష్ణరావు మంత్రివర్గంలో ఎక్సైజ్, కస్టమ్స్, అటవి, రెవిన్యూశాఖ మంత్రిగా ఉన్నాడు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మొట్టమొదటి ఉపముఖ్యమంత్రిగా పనిచేశాడు.

ప్రభుత్వంలో ఆంధ్రుల అధికార పెత్తనాన్ని, తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని భరించలేక ఉద్యమంలోకి రావడం జరిగింది. తెలంగాణ అనేది వారిచ్చే భిక్షం కాదని వారి దయాదాక్షిణ్యాల మీద ఆధార పడలేదని వివరించాడు. ఆనాడు సిద్దంబర్ బజార్‌లో కె.వి. చేసిన ప్రసంగం నేటికి బ్రతికి ఉన్నవారు ఎవరు మరచిపోరు. తెలంగాణ రాష్ట్ర కల సాకారం కాకుండానే 1970 జూలై 14న కొండా వెంకట రంగారెడ్డి తుది శ్వాస విడిచాడు.

కొండా వెంకటరంగారెడ్డి పేరు మీదుగా హైదరాబాద్ చుట్టు ఉన్న ప్రాంతాలను కలిపి ఆగస్టు 15, 1978న రంగారెడ్డి జిల్లాను ఏర్పాటు చేశారు.

**– దొడ్డి కుమార్,** *భారత్ నిర్మాణ్ వాలంటీర్,*
*జూకల్, శంషాబాద్, రంగారెడ్డి*



SthanikaBW_July15.indd 32 01/08/15 5:59 PM

# నాడు అన్నల (మావోయిస్టుల) గ్రామం- నేడు ఆదర్శ గ్రామంగా వీర్నపల్లి ప్రగతి పథంలో...

**"సమాజ సాధికారిత కోసం-తమ వంతు కృషి చేస్తున్న భారత్ నిర్మాణ్ వాలంటీర్లు." కరీంనగర్ జిల్లా కేంద్రానికి సుమారు 85 కి.మీ. దూరంలో గల ఎల్లారెడ్డిపేట్ మండలానికి 20 కి.మీ దూరంలో దారి పొడవున అడవి మార్గంలో చుట్టూ పచ్చని గుట్టల మధ్య 10 లంబాడి తండాలతో, ఒక హరిజన కాలనీతో మధ్యలో వీర్నపల్లి గ్రామం కలదు.**

నాడు అన్నల - (మావోయిస్టుల) ద్వారా నిత్యం సంఘర్షణలతో ఉండి సుమారు 14 మంది ఎన్‌కౌంటర్‌లో ఈ గ్రామం నుండి చనిపోవటం జరిగినది. త్రాగునీటి కష్టాలు, 10 లంబాడి తాండాలకు (ఎస్‌టి) సరైన దారి లేక నిరుపేద ధీన బ్రతుకులు వెళ్ళదీసేవారు. ఆధునిక వ్యవసాయ విధానాలు తెలియక సరైన ఉత్పత్తులు లేక వెనుకబడిన ప్రాంతం.

నేడు ఈ వీర్నపల్లి గ్రామం పార్లమెంటు (చట్టసభల) ఆదర్శ గ్రామ యోజనలో కరీంనగర్ ఎంపి శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్ సంసద్ ఆదర్శ గ్రామ యోజన ద్వారా దత్తత తీసుకోవటం జరిగినది. జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారి శ్రీ గౌతంరెడ్డి, జిల్లాస్థాయి అధికారులు, మండల, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు-ప్రజల భాగస్వామ్యంతో యువజన, మహిళ సంఘాలకు 'వారధిగా' భారత్ నిర్మాణ్ వాలంటీర్లు సమన్వయ సహకారాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వీర్నపల్లి గ్రామ ప్రగతికి తోడ్పడుతున్నారు.

భారత్ నిర్మాణ్ వాలంటీర్స్-ప్రజలందరి భాగస్వామ్యంతో ప్రజా ప్రతినిధుల, ప్రభుత్వ ఉద్యోగుల సమన్వయంతో ఈ క్రింది గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చేశారు.



- ★ వ్యక్తి అభివృద్ధి అయిన గ్రామ అభివృద్ధి అయిన ఒక క్రమబద్ధమైన ప్రణాళిక అవసరం. ఆదర్శ గ్రామ సాధనే లక్ష్యంతో మొదటగా పరిశుభ్రత, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు, బేస్‌లైన్ సర్వేలు, పిఆర్‌ఏ టూల్స్ (సామాజిక చిత్రపటాలు, వనరుల చిత్ర పటాలు, వెన్‌డయాగ్రామ్ మొదలలైనవి) ద్వారా పేదరిక వివరాలు, సామాజిక స్థితిగతులు, సహజ, వనరుల గుర్తింపు జరిపారు. ఈ కార్యక్రమాలలో స్వచ్ఛంద సంస్థలు తెలంగాణ మహిళ సమతా సొసైటీ వారి, 'వాసన్' ఎన్‌హెచ్‌ఓ వారి, యువజన, ఎస్‌హెచ్‌జిల బిఎన్‌విల సేవలు వినియోగించి గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారీ చేయటం జరిగింది.
- ★ గ్రామ పంచాయితీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులకు 8 రోజుల శిక్షణా, అట్లే బిఎన్‌విలకు రెండురోజుల శిక్షణ, సిబిఓ లకు 1 రోజు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించటం జరిగినది.
- ★ గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించి గ్రామ ప్రణాళికలు తయారీ, అమలు, పలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక చేసి గ్రామ సభలకు సామాన్య ప్రజలు వచ్చేలా నమ్మకం కల్గించారు.




- ★ మద్యపాన నిషేధానికి అందరూ బాధ్యత వహించి గ్రామంలో మద్యంషాపు లేకుండా చేశారు. లంబాడి తండాలలో గుడుంబా బట్టీలను లేకుండా చేశారు. (ఉదా. రాజు, గుగులోతు యాదమ్మ దంపతులు సారా తయారీకి స్వస్తి పలికి హోటల్ నిర్వహించుకుంటున్నారు.
- ★ త్రాగునీటి కోసం ఓవర్‌షెడ్ వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం, అక్షరాస్యత కోసం



SthanikaCol_July15.indd 25 01/08/15 6:07 PM

6 అంగన్‌వాడీ భవనాలు నిర్మాణం సాంక్షన్, హైస్కూల్, ఒక మోడల్ స్కూల్ నిర్మాణం జరిపి 'ప్రయివేట్ పాఠశాలలు' లేని గ్రామంగా 100 గురుకుల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు.

- వాసన్ సంస్థ, ఎన్‌హెచ్‌ఓ ల సహకారంతో వాతావరణ వివరాల రిపోర్ట్ కేంద్రం నెలకొల్పారు. విత్తన గ్రామంగా ఏర్పాటు చేసి పెసళ్లు, కోర్రలు, కందులు, జొన్నలు, సామలు, కూరగాయల విత్తనాలు, శ్రీవరి మొదలైనవి రైతులకు సమాకూర్చటం జరిగినది.
- ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్, వాటర్‌షెడ్స్ ద్వారా గ్రామంలో రూట్‌కెనాల్స్, చెరువుల మరమ్మత్తులు వంటివి నిర్మించారు.
- సామాజిక అడవుల పెంపకంతో పాటు గ్రామంలో హరితహారంలో భాగంగా ఎంపితో మొక్కల (పెంపకం) నాటే కార్యక్రమం, బిన్‌విలతో పాటు మహిళలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధుల భారీర్యాలీ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం జరిగినది.
- ఆరోగ్య శిబిరాల ఏర్పాటే నిరుపేదలకు వైద్యం మందులు, కంటి అద్దాలు పంపిణీ చేయటం జరిగింది.
- యువతకి, విద్యావంతుల కోసం 'పుస్తక నిక్షిప్త కేంద్రం' (బిడిసి) ద్వారా ఉపాధి, ఉద్యోగ సమాచారం, అవసరమైన పుస్తకాలు, పలు పత్రికలు కొనుగోలు చేసి అందుబాటులో ఉంచనున్నారు. యువత పెడదారులు పట్టకుండా వ్యాయామశాల, క్రీడా సామాగ్రి కొనుగోలు చేసి క్రీడలను ప్రోత్సహిస్తున్నారు.
- గ్రామంలో 20 రోజుల క్రితమే 'దక్కన్ గ్రామీణ' బ్యాంక్ బ్రాంచి ఏర్పాటు చేసి సకాలంలో ఋణాలు మంజూరు చేస్తున్నారు.
- ప్రజలందరూ ఒకే చోట సమావేశం కావటానికి సమావేశ మందిరానికి జిల్లా కలెక్టర్ హామీ ఇవ్వటం జరిగింది.
- జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా పాడిపరిశ్రమ అభివృద్ధిలో భాగంగా కోళ్ళపెంపకం (గిరిరాజ, వనరాజ రకం) సుమారు 30 కుటుంబాలు లబ్ధిపొందారు. గ్రామంలో సంఘాలకు టిఎఫ్ఐ ద్వారా ఎస్‌హెచ్‌జి కి 5 లక్షల ఋణాలు మంజూరీ చేసి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతు పలు జీవనోపాధులు కల్పిస్తున్నారు.
- ఎస్‌సి-సబ్ ప్లాన్‌లో భాగంగా హరిజనుల భూముల అభివృద్ధి, సాగునీరు పెంపొందిస్తూ వ్యవసాయంలో ఆధునిక పనిముట్లు పంపిణీ (డ్రిప్, స్ప్రింక్లర్స్, స్ప్రేలు) పళ్ళతోటల పెంపకం, కూరగాయల పెంపకం సీతాఫలాల ఉత్పత్తి కేంద్రంగా వీర్నపల్లిని చేసి ఉపాధులు పెంపొందించటానికి కృషి చేస్తున్నారు.




- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖమాత్యులు లంబాడి తండాలను కలుపు రింగ్ రోడ్డు మంజూరీ చేయటం గిరిజన, లంబాడి తండాల రవాణా సౌకర్యం ఏర్పాటు జరుగుతుంది.
- మహిళల ఆత్మగౌరవం పెంపొందించాలి. వ్యక్తిగత మరుగుదొడ్లు మహిళ సంఘాల ద్వారా పాఠశాలలో బాలికలకు ఎన్‌పిసి వారి చేయూతతో, పలు డంప్ యార్డులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారు. మహిళామణులే కీలక పదవుల్లో జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు తుల ఉమ, ఎంపిపి-ఎ.సుజాత గ్రామ ఎంపిటిసి లక్ష్మి, సర్పంచ్ సంజీవలహ సమిష్టి కృషితో జిల్లా మహిళ అధికారులైన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్స్ మరియు అందరి సమన్వయంతో ఆదర్శ గ్రామం సాధించటానికి కృషి చేస్తున్నారు.

ఆదర్శ గ్రామాల స్ఫూర్తితో ప్రతి గ్రామంలో యువత (బిఎన్‌వి) ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా తమ విశ్రాంతి సమయం గ్రామంలో వ్యక్తిత్వ అభివృద్ధికి, ఊరికి ఉపయోగపడే మంచి పనులు వినియోగించేలా ప్రవర్తనలో మార్పులు, వ్యక్తిగత విలువలు పెరిగేలా సామాజిక అభివృద్ధికై స్వచ్ఛంద సేవకులుగా- 'అభివృద్ధి'లో అందరూ భాగస్వాములు అయ్యేందుకు ప్రోత్సహిస్తూ, హింస, నేర ప్రవృత్తి నిరోధ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు నడుం బిగిస్తే పౌరులు, యువజన, మహిళ సంఘాలు మొదలైనవారు మన అందరి బాధ్యతగా స్వీకరిస్తే సామాజిక సమస్యలు క్రమంగా అంతరిస్తాయి.



జాతిపిత మహాత్మాగాంధీ కలలు గన్న 'స్వరాజ్య' సురాజ్య సాధనకై దేశంలో ఉన్న యువతి, యువకులు, పౌరులు ఆలోచనాపరులు, విద్యావేత్తలు అందరు - మన అందరి బాధ్యత స్వీకరిస్తూ ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా, వ్యక్తిగతంగా, నైపుణ్యాలు పెంపొందించుకొని నాణ్యత, నైతిక విలువలతో కూడిన నాయకత్వంతో దేశంలోని అన్ని గ్రామాలు ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చెందాలని ఆశిద్దాం.

***– కోట సురేందర్,*** *డి.టి.ఎం.,*
*జిల్లా ప్రజాపరిషత్, కరీంనగర్ జిల్లా*



SthanikaCol_July15.indd 26 01/08/15 6:07 PM



# పుష్కరాలు





**మహారాష్ట్రలోని త్రయంబకేశ్వరంలో జన్మించి, రాష్ట్రం మీదుగా 600 కిలోమీటర్లు పయనించి, రాజమండ్రి సమీపంలో బంగాళాఖాతంలో కలిసే గోదావరి నది, తెలంగాణ పాలిట వరప్రదాయని. ఈ జీవనధారే రాష్ట్రంలోని కోట్లాది ప్రజలకు జీవనాధారమవుతోంది. తాగునీరై ప్రాణికోటి దాహం తీర్చడమే గాక, సాగునీరై ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తోంది. లోయంతా 'సింగరేణి' నల్ల బంగారమై సిరులు కురిపిస్తోంది. తీరం పొడవునా పుణ్యక్షేత్రాలతో ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతోంది. అలాంటి తల్లి సేవలను తనివితీరా తలచుకుంటూ, పుణ్యస్నానంతో తరించేందుకు ప్రజానీకం ఉవ్విళ్లూరుతుండగా, జూలై 14 నుంచి 25 వరకు గోదావరి తీరాల్లో 'పుష్కర' సందడి నెలకుంది.**

## త్రయంబకంలో పుట్టి...

గోదావరి దేశంలోనే రెండో అతి పెద్ద నది. అరేబియా సముద్రానికి 80 కిలోమీటర్ల దూరంలోని పడమటి కనుమల్లో, మహారాష్ట్ర నాసిక్ జిల్లా త్రయంబకేశ్వర్ క్షేత్రం వద్ద సముద్రమట్టానికి 3,500 అడుగుల ఎత్తులో, బ్రహ్మగిరి శిఖరంపై గోదావరి మొదలవుతుంది. అక్కడి నుంచి ఆగ్నేయ దిశగా మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా 1,465 కిలోమీటర్లు ప్రవహించి.. రాజమండ్రికి 96 కిలోమీటర్ల దూరంలో బంగాళాఖాతంలో కలుస్తుంది. మొత్తంగా 3 లక్షల 12వేల 812 చదరపు కిలోమీటర్ల గోదావరి నదీ పరీవాహక ప్రాంతమంతా పర్వతశ్రేణులు, గుట్టలు, లోయలు, ఎత్తుపల్లాలతో నిండి ఉంటుంది. దీనిని 12 సబ్ బేసిన్లుగా విభజించగా, 'మధ్య గోదావరి' సబ్ బేసిన్‌లో తెలంగాణ రాష్ట్రం ఉంది. నదిలో సరాసరి 4,509.9 టీఎంసీల నీటి లభ్యత ఉండగా, నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద 75 శాతం ప్రతిపాదికన 153.6 టీఎంసీల నీరు లభిస్తుంది. ప్రాజెక్టు దిగువ మధ్య గోదావరిలో మరో 4,101.6 టీఎంసీల నీటి లభ్యత ఉంది.

## 84 ఉపనదులు..

నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి వద్ద మన రాష్ట్రంలో ప్రవేశించే గోదావరికి 84 దాకా ఉపనదులు, వాటి ఉపనదులు ఉన్నాయి. ఇందులో మంజీరా (మెదక్, నిజామాబాద్ జిల్లాలు), హరిద్ర (నిజామాబాద్ జిల్లా) కడెం, ప్రాణహిత వేలాది ఎకరాలు సాగవుతోంది. నిజామాబాద్ జిల్లా పోచంపాడు వద్ద నిర్మించిన ఒక్క శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కిందే నిజామాబాద్,ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో సుమారు 6 లక్షల ఎకరాలకు సాగు నీరందుతోంది. గోదావరి నది పరీవాహక ప్రాంతాల్లోనూ అదనంగా లక్షకు పైగా ఎకరాలను సస్యశ్యామలం చేస్తున్నది. ప్రతిపాదిత శ్రీపాద, ప్రాణహిత-చేవెళ్ల పూర్తయితే తెలంగాణ, దేశానికే అన్నపూర్ణగా మారనుంది. ఇక మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, నల్గొండ జిల్లాలకు తప్ప దాదాపు అన్ని జిల్లాల తాగునీటి అవసరాలకు గోదావరి నీరే ఆధారమవుతుంది. రాజధానికి కూడా ఈ నీటిని తరలించేందుకు మౌలానా అబ్దుల్ కలాం సుజల స్రవంతి పథకం దాదాపు పూర్తికావచ్చింది.

## కడుపులో బంగారు..

గోదావరి నదీ లోయ విస్తరించిన ఆదిలాబాద్, కరీంనగర్ వరంగల్, ఖమ్మం జిల్లాల్లో (17 వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో) 10.8 బిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉన్నాయి. దేశంలో 5.6 శాతం బొగ్గు ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతుంది. గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇనుము, బాక్సైట్ ఇతరత్రా లోహాలు విరివిగా దొరుకుతున్నాయి. తద్వారా ఈ ప్రాంతంలో విద్యుత్, సిమెంట్ పరిశ్రమలు వెలిశాయి. అత్యంత విలువైన టేకు కలపకు కూడా గోదావరి తీర అరణ్యాలు ప్రసిద్ధిగాంచాయి.

## ఆధ్యాత్మిక పరిమళాలు..

ఆది నుంచీ గోదావరి నది ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లుతోంది. తీరం వెంట ఉన్న బాసర, ధర్మపురి, గూడెం, కోటిలింగాల, కాళేశ్వరం, భద్రాచలం దక్షిణ భారతదేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాలుగా ప్రసిద్ధిగాంచాయి. కరీంనగర్ వెల్గటూర్ మండలంలోని కోటి లింగాల ఆంధ్ర శాతవాహనుల అతి ప్రాచీన రాజధాని (క్రీస్తుపూర్వం 4 వ శతాబ్దం)గా వర్ధిల్లింది. పుష్కరాల సందర్భంగా ఈనెల 14 నుంచి ఆయా దేశస్థానాలన్నీ కోట్లాది భక్తులతో కిటకిటలాడనుండగా, ఆ మేరకు రాష్ట్ర సర్కారు ఘాట్ల నిర్మాణంతో సహా అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది.

*- ఎస్.పి.ఆర్.*




SthanikaCol_July15.indd 27 01/08/15 6:07 PM



# సమగ్ర వాటర్‌షెడ్ యాజమాన్య కార్యక్రమం

**సామర్థ్యం మేరకు దిగుబడి ఇవ్వని భూముల ఉత్పాదకతను, భూసార సంరక్షణ, నీటి సంరక్షణ, పచ్చదనం అభివృద్ధి వంటి సమగ్ర చర్యలను వాటర్‌షెడ్ కార్యక్రమంలో చేపడతారు. భూమి లేని భూమిపై ఆధారపడి వనరులు లేని పేదప్రజల జీవనోపాధులను పెంపొందించాలని లక్ష్యంతో వాటర్‌షెడ్లు అమలు అవుతున్నవి.**




వాటర్‌షెడ్ నీటి పరివాహక ప్రాంతం, ఎత్తైన ప్రదేశంలో పడిన వర్షపునీరు చిన్నచిన్న వాగులు, వంకల ద్వారా పల్లానికి ప్రవహిస్తూ ఒకే మార్గం ద్వారా బయటికి వెళ్ళే ప్రాంతాలన్నింటిని కలిపి వాటర్‌షెడ్ అంటారు.

## వాటర్‌షెడ్ ముఖ్య ఆవశ్యకత

పేదరికం, నీటికొరత, భూగర్భ జలమట్టాలు వేగంగా అంతరించిపోవటం, క్షీణ స్థితిలో ఉన్న జీవావరణ వ్యవస్థలు, గాలి, నీరు ద్వారా నేలకోత జరుగుతూ, భూమి క్షీణతకు గురి కాకుండా, వర్షపాతాన్ని చాలా తక్కువ సామర్థ్యంలో వినియోగించుకోవడం, అధిక జనాభా వత్తిడి, పశుగ్రాసం కొరత తీవ్రంగా ఉండటం, పశుజీవాల ఉత్పాదకత చాలా తక్కువగా ఉండటం, నీటి వినియోగ సామర్థ్యంలో అవసరమైనంత పెట్టుబడులు పెట్టకపోవడం, ఆధారపడదగిన లాభసాటి అయిన మార్కెటింగ్ అవకాశం లేకపోవటం, మౌలిక సదుపాయాలు తగినంతగా లేకపోవటం వంటి సమస్యలను అధిగమించటానికి వాటర్‌షెడ్ కార్యక్రమం ఎంతో అవసరం.

నేల, నీరు, వృక్ష సంపద సంరక్షణ మరియు అభివృద్ధి పరచటానికి, వివిధ పనులు చేపట్టడంతో పాటు, పేద-నిరుపేదలకు సుస్థిరమైన జీవనోపాధి అవకాశాలను కల్పించటం ద్వారా పర్యావరణ సమతుల్యతను మరియు ప్రజల ఆర్థిక సామాజిక స్థితిగతులను పెంపొందించే లక్ష్యంగా సమగ్ర వాటర్‌షెడ్ యాజమాన్య కార్యక్రమం (ఐ.డబ్ల్యూ.ఎం.పి) రూపొందించబడినది.



SthanikaCol_July15.indd 28 01/08/15 6:07 PM

## వాటర్‌షెడ్ ఉద్దేశ్యాలు

- నేల, నీరు, వృక్ష సంపదలను సక్రమంగా వినియోగించటం.
- తమ సమస్యలు తాము తీర్చుకోవటంలో ప్రజల సామర్థ్యాన్ని పెంపొందించటం.
- పేదల వ్యక్తిగత భూములు, పశువులు, పండ్లతోటలు, చేపల పెంపకం వంటి వాటిలో ఉత్పాదకత పెంపొందించటం.
- పేదల ప్రస్తుత జీవనోపాదులను మెరుగు పర్చుకోవటం, కొత్త జీవనోపాధి అవకాశాలను సృష్టించి వారి సామాజిక, ఆర్థిక, స్థితిగతులను మెరుగుపర్చటం.
- పనులు, ఆస్తుల నిర్వహణ, మరమ్మత్తులకు ప్రజలే పూర్తి బాధ్యత వహించేలా ప్రోత్సహించటం.
- స్థానిక సాంప్రదాయ విజ్ఞానానికి ప్రోత్సహం.

## కీలక అంశాలు

- సగటున 1000-5000 హెక్టార్లు విస్తీర్ణం కలిగిన కొన్ని గ్రామాల సముదాయాన్ని ఒక యూనిట్‌గా ప్రాజెక్టు చేపడతారు.
- పథకం అమలు, పర్యవేక్షణ అధికారాలు రాష్ట్రస్థాయి నోడల్ ఏజెన్సీకి ఉంటాయి.
- రాష్ట్ర, జిల్లా స్థాయిలలో పలు రంగాల సాంకేతికత నిపుణులతో కూడిన ప్రత్యేక సంస్థల ఏర్పాటు.
- ప్రాజెక్టు కాలవ్యవధి 4 నుండి 7 సంవత్సరాల వరకు.
- వ్యవసాయాధారిత జీవనోపాధుల దృక్పథం.
- శాస్త్రీయ పద్ధతిలో ప్రణాళికల తయారీ.
- ప్రగతి సాధించని ప్రాజెక్టులను ముందుగా మూసివేసే సౌకర్యం.
- పథకం అమలుతో సంబంధం ఉన్న లబ్ధిదారులు, సంస్థలు సిబ్బందికి శిక్షణా సామర్థ్యం పెంపుదల చేపట్టడం.
- పథకం క్రింద ఉన్న ప్రాంతం ఆధారపడదగిన సాగునీటి వనరుల క్రింద ఉండకపోవటం
- భూమి ఉత్పాదకత శక్తి.
- షెడ్యూల్డు కులాలు/తెగల నిష్పత్తి.
- పేదల నిష్పత్తి

### నిధుల కేటాయింపు


| క్ర.సంఖ్య | అంశము | శాతం |
|---|---|---|
| 1. | పరిపాలన | 10 |
| 2. | పర్యవేక్షణ | 1 |
| 3. | మూల్యాంకనం | 1 |
| 4. | ఎంట్రిపాయింట్ ప్రవేశ కార్యక్రమాలు | 4 |
| 5. | సంస్థాగత నిర్మాణం, సామర్థ్యం పెంపుదల | 5 |
| 6. | వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డి.పి.ఆర్) | 1 |
| 7. | వాటర్‌షెడ్ అభివృద్ధి పనులు (ఎన్.ఆర్.ఎం) | 56 |
| 8. | ఆస్తులు లేని వ్యక్తులకు జీవనోపాధి కార్యక్రమాలు | 9 |
| 9. | ఉత్పాదకత పెంపుదల | 10 |
| 10. | కన్సాలిడేషన్ (క్రోడీకరణ) | 3 |
| | **మొత్తం** | **100** |





SthanikaCol_July15.indd 29 01/08/15 6:08 PM

## సంస్థాగత ఏర్పాట్లు




## వాటర్‌షెడ్ అమలు దశలు

### తయారీదశ (1-2 సంవత్సరాల మధ్య)

- వాటర్‌షెడ్‌పై అవగాహన కార్యక్రమాలైన కళాజాత, గ్రామసభలు, సంఘుసమావేశాల ద్వారా అవగాహన కల్పించటం.
- లబ్ధిదారులను గుర్తించటం.
- వినియోగదారుల బృందాలు, స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి, సమావేశాలు నిర్వహించటం.
- వాటర్‌షెడ్ కమిటీ ఏర్పాటు మరియు నిర్వహణ.
- ప్రాజెక్టు సిబ్బంది మరియు వాటర్‌షెడ్ సంబంధిత వివిధ సంస్థల సభ్యులకు లబ్ధిదారులకు శిక్షణ మరియు క్షేత్ర సందర్శనలు.
- వాటర్‌షెడ్ సిబ్బంది నియామకం.
- వివరణాత్మక ప్రాజెక్టు నివేదికను తయారుచేయటం.



### పనుల దశ (2-3 సంవత్సరాల మధ్య)

- ఎత్తు నుండి పల్లపు ప్రాంతాలకు సహజవనరుల సంరక్షణ పనులను చేపట్టడం.
- భూసార సంరక్షణ పనులను చేపట్టడం.
- నీటి సంరక్షణ పనులు చేపట్టడం
- వ్యవసాయ, పశుపోషణ సంబంధిత ఉత్పాదకత పెంపుదల కార్యక్రమాలు చేపట్టడం.
- పశుగ్రాసం, పండ్లతోటల పచ్చదనం తదితర కార్యక్రమాలు చేపట్టడం.
- భూమిలేని నిరుపేదలకు జీవనోపాధులు కల్పించటం.

### క్రోడీకరణదశ (1-2 సంవత్సరాల మధ్య)

- పూర్తి చేసిన పనులు క్రోడీకరించటం.
- ప్రాజెక్టు అనంతరం ఆస్తుల నిర్వహణపై వినియోగదారుల బృందాలు, స్వయం సహాయక బృందాలు, వాటర్‌షెడ్ కమిటీ మొదలగు సంస్థల సామర్థ్యం, పెంపుదల కార్యక్రమం చేపట్టడం.
- విజయవంతమైన వాటర్‌షెడ్ కార్యక్రమాలను కొనసాగించటం. వాటర్‌షెడ్‌లో చేపట్టే వివిధ కార్యక్రమాలు సంస్థాగత నిర్మాణం, సామర్థ్యం పెంపుదల.

## వాటర్‌షెడ్‌లో చేపట్టే వివిధ కార్యక్రమాలు

### సంస్థాగత నిర్మాణం- సామర్థ్యం పెంపుదల

వాటర్‌షెడ్లను ప్రజల సౌభాగ్యంతో సక్రమంగా అమలు చేయటానికి వివిధ స్థాయిలలో సుస్థిరమైనటువంటి సంస్థలు ఏర్పాటు చేయబడుతాయి. సంస్థలలోని సిబ్బంది/లబ్ధిదారులకు కార్యక్రమ లక్ష్యాలు మరియు అమలు విధానాలపై అవగాహన పొంది వాటర్‌షెడ్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయటానికి తగిన సామర్థ్యం పెంపుదల కార్యక్రమాలు శిక్షణలు - సమావేశాలు-క్షేత్ర సందర్శనలు నిర్వహించబడతాయి. ఇందుకు గాను 5 శాతం నిధులు సమగ్ర వాటర్‌షెడ్ పథకం క్రింద కేటాయించబడ్డాయి.

### చేయవలసిన కార్యక్రమాలు

- వివిధ స్థాయిలో సిబ్బంది నియామకం.
- శిక్షణలు నిర్వహించటం.
- ప్రాజెక్టు అమలు సంస్థతో ఒప్పందం.
- సామాజిక చైతన్య కార్యక్రమాలు-కళాజాత ర్యాలీలు నిర్వహించటం.
- వివిధ భాగస్వామ్య పద్ధతుల ద్వారా లబ్ధిదారులను గుర్తించటం.
- భూమి కలిగిన రైతులందరికి ప్రాంతాల వారీగా వినియోగదారుల బృందాలలో చేర్చడం.
- భూమి లేని పేద/ నిరుపేదలను గుర్తించి స్వయం సహాయక సంస్థలలో చేర్చటం.
- ఏర్పడిన సంఘాలకు బ్యాంకులో ఖాతాలు తెరచి, పుస్తకాలు నిర్వహించటం.
- వినియోగదారుల బృందాలు/ స్వయం సహాయక సంఘాలలో సక్రమ పొదుపు, అప్పుల నిర్వహణ.
- గ్రామస్థాయిలో వాటర్‌షెడ్ కమిటీ ఏర్పాటు, క్రమం వారీ సమావేశాల నిర్వహణ.
- వాటర్‌షెడ్ అసిస్టెంట్ నియామకం.
- శిక్షణ అవసరాలను గురించి సిబ్బంది/ లబ్ధిదారులకు జిల్లా /క్లస్టర్ స్థాయి



SthanikaCol_July15.indd 30 01/08/15 6:08 PM

జీవనోపాదులు వనరుల కేంద్రాలలో ఇతర సంస్థల సహకారంతో / క్షేత్ర సందర్శన ద్వారా అవగాహన/ నైపుణ్యాలను పెంపొందించటం.

- ★ గ్రామ సభ నిర్వహించి వాటర్‌షెడ్ మంజూరు గురించి తెలియజేయటం.
- ★ మన టి.వి. ద్వారా రాష్ట్రస్థాయి సాంకేతిక నిపుణులు ప్రతినెలా ప్రాజెక్టు సిబ్బంది మరియు లబ్ధిదారులకు కార్యక్రమ విషయాలపై తెలియ జెప్పటం, సమస్యలను చర్చించటం.

## వాటర్‌షెడ్ రిసోర్సు పర్సన్ వ్యూహం

ప్రజల భాగస్వామ్యంతో వాటర్‌షెడ్ అమలులో భాగంగా గ్రామరైతుల ను మరియు గ్రామస్థాయి సంఘాలలోని సభ్యులను చైతన్య పరచటానికి, గ్రామ ప్రజలకు ఆసక్తి కలిగించేందుకు ప్రతి మైక్రో వాటర్‌షెడ్ గ్రామానికి ఇద్దరు చొప్పున ఉత్సాహవంతమైన రైతులను వాటర్‌షెడ్ అసిస్టెంట్ మరియు వాటర్‌షెడ్ రిసోర్సుపర్సన్లు కలిసి ఎన్నుకుంటారు. వీరు ప్రధానంగా సహజవనరులు యాజమాన్య పనులు, వాటి నాణ్యత ఉత్పాదకత పెంపుదల, జీవనోపాదుల అభివృద్ధి, మొదలగు కార్యక్రమాల పై అవగాహన కల్గి ఉండి గ్రామ ప్రజలకు, వాటర్‌షెడ్ కార్యక్రమాన్ని సందర్శించే వ్యక్తులకు చెప్పగలగాలి, వీరు గ్రామంలో శిక్షణలు, సమావేశాలు, పనుల నిర్వహణలో గ్రామస్తులు పాల్గొనేలా చూడాలి. వీరిని ప్రధానంగా వినియోగదారుల సంఘాలు మరియు పొదుపు సంఘాల నుండి పురుషులను మరియు మహిళలను ఎన్నుకుంటారు.

## వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)

వాటర్‌షెడ్ లక్ష్యాలు మరియు అంతిమ ఫలితాలను సాధించాలంటే వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్) తయారీ చాలా కీలక ప్రక్రియ. ఈ నివేదిక వాటర్‌షెడ్ మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా ప్రజల భాగస్వామ్యంతో తయారు చేయబడుతుంది. దీనిలో ప్రాజెక్టు వివరాలు బేస్‌లైన్ సమాచారం చేపట్టే వివిధ కార్యక్రమాలకు సంబంధించి ప్రణాళిక (పూర్తి ప్రాజెక్టు కాలపరిమితి) మ్యాపులు, సంస్థ వివరాల ఆశించిన ఫలితాలు పొందుపర్చబడతాయి. ఈ నివేదిక, వాటర్‌షెడ్ స్థితిగతులు సక్రమ అమలుకు డాక్యుమెంటేషన్ మరియు పర్యవేక్షణ దోహదపడుతుంది. అందుకుగాను ప్రాజెక్టులో ఒక శాతం నిధుల కేటాయించబడ్డాయి.

## నివేదిక తయారీవిధానం

- ★ లబ్ధిదారుల నుంచి వాటర్‌షెడ్ ప్రాథమిక సమాచార సేకరణ మరియు సంబంధిత శాఖల నుంచి ద్వితీయ సమాచార సేకరణ.
- ★ గ్రామస్థాయి సమావేశాలను ఏర్పాటు చేసి ప్రజల భాగస్వామ్యంతో వనరులు మరియు గ్రామ స్థితిగతులను గుర్తించి సమాచారం సేకరించటం.
- ★ వినియోగదారులు/ స్వయం సహాయక బృందాలకు సమావేశం ఏర్పాటు చేసి ప్రాజెక్టు గురించి భాగస్వామ్యంతో సహజవనరుల, ఉత్పాదక పెంపుదల, జీవనోపాధి ప్రణాళికలను తయారు చేయటం.
- ★ కుటుంబం వారీగా సామాజిక, ఆర్థిక వివరాలను సర్వే ద్వారా సేకరించి క్రోడీకరించడం
- ★ రైతుల వారీగా వారి భూములలో వ్యక్తిగత పనులలో నెట్‌ప్లానింగ్ ద్వారా గుర్తించడం మరియు ఉమ్మడి వనరులలో ప్రజల భాగస్వామ్యంతో పనులను గుర్తించటం.



- ★ మట్టి మరియు నీటి నమూనాలను సేకరించి ల్యాబ్‌లో పరీక్షలు చేయటం.
- ★ ప్రజల భాగస్వామ్యంతో గుర్తించిన వివిధ కార్యక్రమాలు/ పనులను క్రోడీకరించటం.
- ★ ఆమోదం పొందిన నివేదికలను ఐ.డబ్ల్యు.ఎ.పి. వెబ్‌సైట్ నందు పొందుపర్చటం.

## ఎంట్రీపాయింట్ కార్యక్రమాలు

- ★ ప్రజలకు పథకంపై నమ్మకం కలిగించటానికి, సత్సంబంధాల ఏర్పరచటానికి మరియు వాటర్‌షెడ్‌పై అవగాహన కల్పించటానికి వాటర్‌షెడ్ గ్రామంలో అందరికీ ఉపయోగపడేలా చేపట్టే కార్యక్రమాన్ని ఎంట్రీపాయింట్ కార్యక్రమం అంటారు. దీని కోసం వాటర్‌షెడ్ నిధులలో 4 శాతం కేటాయించబడతాయి.

## ప్రవేశ కార్యక్రమంలో రాజీలేని అంశాలు

- ★ తయారీదశ (1-2 సంవత్సరాలలో) మాత్రమే ఈ కార్యక్రమం చేపట్టాలి.
- ★ సిమెంటు సంబంధిత పనులు చేయరాదు.
- ★ వ్యక్తిగత లబ్ధి చేకూర్చే పనులు చేయరాదు.
- ★ ఇతర శాఖల ద్వారా చేసే పనులను దీనిలో అమలు చేయరాదు.
- ★ గ్రామంలోని ప్రజలందరికీ ఉపయోగపడే పనులను మాత్రమే చేపట్టాలి.

## ఈ కార్యక్రమంలో చేయదగిన పనులు

- ★ పశు ఆరోగ్య శిబిరాలు
- ★ వెనుకబడిన గ్రామాలలో సోలార్ వీధిదీపాలు
- ★ పశువుల, గొర్రెల నీటితొట్టెలు, బోనులు
- ★ ఫ్లోరైడు పీడిత ప్రాంతాలలో మంచినీటి శుద్ధి ప్లాంట్లు

*– టి. యం. కె. గాంధీ, ఫ్యాకల్టీ*
*సి. యన్. ఆర్. యం.*



SthanikaCol_July15.indd 31 01/08/15 6:08 PM

**ఆధునిక సమాజాల్లోనివారిని, ఆధ్యాత్మిక ప్రపంచంలో విహరించే వారిని రెండే రెండు ప్రశ్నలు వెంటాడుతుంటాయి. భగవానుడి చిరునామా ఎక్కడ, ఆయన ఏ రూపంలో ఉంటాడు అని! ఈ రెంటికోసం శోధన, సాధన చేస్తుంటారు.**



పురాణేతిహాసాలు ఏ విషయమైనా స్పష్టంగా, సూటిగా చెబుతాయి. మనం అర్థం చేసుకోవడంలోనే తేడా ఉంటుంది. వాటిని కట్టు కథలుగా పుక్కింటి పురాణాలుగా కొట్టిపారేస్తుంటారు కొంతమంది. నిజానికి అవి మానవ జీవితాన్ని నిర్దేశించే ధర్మపథాలు, ధర్మ నిఘంటువులు! మహావిష్ణువు అవతారగాథలను తెలిపేదే భాగవతం. భక్తి, జ్ఞాన, వైరాగతత్వ, ముముక్షత్వాలను కలిగించి తరింపజేసే ఇతిహాసం.

మానవ జీవితానికి అన్వయింపజేస్తూ భాగవత ధర్మాలను విశదీకరించారు. అనుష్ఠించేవారిని భాగవతోత్తములుగా కొనియాడతారు. మానవుడు మాధవుడిగా ఎదగాలి. నివసించే భువిని స్వర్గం చేసుకోవాలి.

ధర్మానుష్ఠానం గొప్ప తపస్సుతో సమానమైంది. మంచి చెడుల వివేకంతో మానవుడు మాధవత్వం వైపు అడుగులు వెయ్యాలి. భాగవత ధర్మాలు తేలికగా అర్థం చేసుకోగలిగేవే. ఆచరింప దుస్సాధ్యమైనవి కావు. భూతదయ, ఏకపత్నీ వ్రతం, సజ్జనులతో స్నేహం, వినయ సంపద,

# మాధవతత్వం

క్షమాగుణం, మౌనవ్రతం, నిరాండబరత్వం, లభించినదానితో సంతృప్తి చెందడం, జిజ్ఞాస తదితరాలను భాగవత ధర్మాలుగా చెబుతారు.

ఈ ధర్మాలు ఉన్నవారు భగవత్ స్వరూపులు. శ్రీ కృష్ణుడి అవతార పరిసమాప్తి సందర్భంలో వ్యాకులచిత్తుడైన ఉద్ధవుడు అడుగుతాడు. 'దేవా! ఇక నీ రూపాన్ని ఎలా చూడగలం? ఏమిటి మాకు దారి?' అని!

అందుకు శ్రీకృష్ణుడు 'సకల భూతాల్లో ఆధార భూతం, దుర్జయమైన వాటిలో మనసు, దేవతల్లో బ్రహ్మ, వసువులందు అగ్ని, ఆదిత్యుల్లో విష్ణువు, బ్రహ్మలందు భృగువు, ఋషులందు నారదుడు, ధేనువులందు కామధేనువు, సిద్ధుల్లో కపిలుడు, దైత్యుల్లో ప్రహ్లాదుడు, గ్రహాల్లో చంద్రుడు, ఏనుగుల్లో ఐరావతం, గుర్రాల్లో ఉచ్చైశ్రవం, నాగుల్లో వాసుకి, మృగాల్లో సింహం, ఆశ్రమాల్లో గృహస్థాశ్రమం, వర్ణాలందు ఓంకారం, నదుల్లో గంగ, ఆయుధాల్లో ధనుస్సు, చెట్లలో అశ్వత్థం, ఔషధుల్లో యవలు, వ్రతాల్లో అహింస, యోగాల్లో ఆత్మయోగం, పలుకుల్లో సత్యం, ఋతువుల్లో వసంతం తానేనంటాడు. మాసాల్లో మార్గశిరం, నక్షత్రాల్లో అభిజిత్తు, వానరుల్లో ఆంజనేయుడు, రత్నాల్లో పద్మరాగం, దానాల్లో అన్నదానం, తిథుల్లో ఏకాదశి, 'నరుల్లో భాగవతుణ్ని' తననుగా తెలుసుకొమ్మంటాడు.

మహోత్కృష్టమైంది మానవ జన్మ. దాన్ని ధర్మాచరణతో పరిపుష్టం చేసుకోవాలి. 'మానవుడు ఇలా జీవించాలి!' అన్న గొప్ప సందేశాన్నిస్తాయి పురాణేతిహాసాలు.

ఒక దేశానికి నియమబద్ధ పాలన, రాజ్యాంగ విధివిధానాలు ఎలా ఉంటాయో–దేహానికీ అంతే! బుద్ధి సారథిగా పనిచేస్తుంటుంది. భాగవత ధర్మాలు మనిషిని మహాత్ముడిగా ఎలా చేస్తాయో రామకృష్ణులవారి బోధామృతం చెబుతుంది. ఓ పండితుడు రాజు వద్దకు వెళ్లి– 'నేను బాగా చదువుకొన్న పండితుణ్ని.. మీకు భాగవతం బోధిద్దామని వచ్చాను' అన్నాడు.

భాగవతాన్ని అర్థం చేసుకున్న వ్యక్తి ఆత్మజ్ఞానం కోసం అభిలషిస్తాడే కానీ–ధన గౌరవాలను కోరడు. వివేకవంతుడైన రాజుకు ఆ విషయం బాగా తెలుసు. 'నాకు బోధించే గురువుగా తరువాత ఉందురుగానీ–ఆ గ్రంథాన్ని చక్కగా పఠించి రండి' అని పంపించేశాడు.

'భాగవతాన్ని ఆసాంతం ఎన్నోసార్లు క్షుణ్ణంగా అధ్యయనం చేసిన నన్ను తిప్పి పంపుతున్నాడంటే ఈ రాజెంతటి మూర్ఖుడో కదా' అనుకున్నాడా పండితుడు. తనకు తాను రాజీపడి మరొక్కమారు చదివి, రాజు వద్దకు వెళ్లాడు. రాజు పూర్వపు మాటలే చెప్పి పంపాడు. ఈసారి అతి శ్రద్ధగా, దీక్షగా చదివాడు. రాజు ఇలా తిప్పటంలో ఏదో అర్థముందని గ్రహించాడు.

భాగవతంలోని గూఢార్థాలు, జీవన పరమార్థాలు బోధపడసాగాయి. ధనం, గౌరవం, కీర్తి నీటిబుడగల్లాంటివని తోచింది. సంశయాలన్నీ తొలగిపోసాగాయి. మహా నిష్కాగరిష్ఠుడైపోయాడు. ఆ రాజు వద్దకు వెళ్లాలనే తలంపే మరిచిపోయాడు. భక్తి, జ్ఞానాలతో ఆయన ముఖం దేదీప్యమానంగా వెలిగిపోసాగింది. ఇది తెలుసుకున్న రాజు ఆయన వద్దకు వెళ్లి సాష్టాంగ ప్రణామం చేసి 'స్వామీ..మీరు భాగవతోత్తములు! ఈ దినుణ్ని శిష్యుడిగా స్వీకరించండి' అన్నాడు భక్తితో.

భాగవత ధర్మాల అనుష్ఠానం మనసును పద్మాలు వికసించే సరోవరంలా చేస్తుంది. రాయంచలు విహరించే మానస సరోవరంగా మారుస్తుంది. జ్ఞానగంగలా అమూర్తిమత్వం భాసిల్లి, వికాసాన్ని పుడమికి ప్రసాదిస్తుంది!

*– ఎన్.పి.ఆర్.*

Printed & Published by: Anita Ramachandran, Commissioner, on behalf of TSIPARD, Printed at Caxton Offset Pvt. Ltd., 11-5-416/3, Red Hills, Hyderabad-4. Telangana, Published at TSIPARD, Rajendranagar, Hyderabad-500 030 **Editor : Anita Ramachandran**



SthanikaCol_July15.indd 32 01/08/15 6:08 PM